


తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్నాటక




•సంపుటి : 4 •సంచిక : 192 హైదరాబాద్ సంపాదకులు బి.అనిల్ కుమార్ శుక్రవారం 09 ఆగస్టు 2024 •పేజీలు : 11 •వెల : 6/-

## జపాన్ ని వణికించిన భారీ భూకంపం..

# మళ్లీ సునామీ రాబోతోందా?

సునామీ... ఈ పేరు వింటేనే సముద్రతీర ప్రాంత వాసుల వెన్నులో వణుకు పుడుతుంది! సముద్రం నుంచి రాకాసి అలలు అంతెత్తున లేచి తీర ప్రాంతాలను ముంచెత్తుతాయి. ఈ సమయంలో గతానుభవాలను ఇప్పటికీ చాలా మంది మరిచిపోని పరిస్థితి. ఈ సమయంలో తాజాగా జపాన్ లో గురువారం భారీ భూకంపం సంభవించింది. దీంతో మరోసారి సునామీ హెచ్చరికలు జారీ అయ్యాయి.

అవును... జపాన్ లో గురువారం భారీ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలు పై 7.1 తీవ్రతతో భూకంపం నమోదైంది. నైరుతి దీవులైన షికోకో, క్యూషు లను ఇది వణికించిందని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో పెద్ద పెద్ద భవనాలు కంపించాయని అంటున్నారు. దీంతో.. ప్రజలు ఒక్కసారిగా భయాందోళన చెంది ఇళ్లు, ఆఫీసుల నుంచి బయటకు పరుగులు తీశారు!



తాజా భూకంపంతో జపాన్ లోని మియాజాకీ ప్రాంతంలో ఈ భూకంపం సంభవించగా... జపాన్ తీర ప్రాంతాలైన మియాజాకి, కొచ్చి, ఇహైం, కగోషిమా, ఈటా ప్రాంతాల్లో సునామీ హెచ్చరికలు జారీ చేశారు. నిచినాన్ నగరంలోని సముద్ర తీరానికి సుమారు 20 కిలోమీటర్ల దూరంలో 30 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం ఉంది. ఈ నేపథ్యంలోనే తీవ్రత ఎక్కువగా ఉండటంతో సునామీ హెచ్చరికలు జారీ చేశారు.

ఈ సమయంలో సముద్రపు అలలు కొన్ని మీటర్ల ఎత్తులో ఎగసిపడతాయని చెప్పిన అధికారులు... సముద్రం వైపు ఎవరూ వెళ్లొద్దని హెచ్చరించారు. సముద్రతీరానికి సమీపంలో ఉండే ప్రజలు వెంటనే అక్కడ నుంచి దూరంగా వెళ్లాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు ప్రజలను జపాన్ ప్రభుత్వం అప్రమత్తం చేసింది.

కాగా ఇటీవల జపాన్ లోని ఇషికావాలో కూడా బలమైన భూకంపం సంభవించింది. నోటో ద్వీకకల్పంలో 5.9 తీవ్రతతో భూమి కంపించగా.. కొన్ని నిమిషాల వ్యవధిలోనే పలు ప్రాంతాల్లో 4.8 తీవ్రతతో ప్రకంపనలు వచ్చాయి. అయితే ఆ సమయంలో సునామీ ప్రమాదం ఏమీ లేదని చెప్పిన జపాన్ అధికారులు... తాజా భూకంపంతో మాత్రం సునామీ హెచ్చరికలు జారీ చేశారు.

## విద్యుత్ సమస్యల పరిష్కారానికి 1912 హెల్ప్ లైన్ నంబర్ : భట్టి విక్రమార్క



**అక్షరవిజేత హైదరాబాద్ :** హైదరాబాద్ మహా నగరంలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి 1912 హెల్ప్ లైన్ నంబర్‌తో పాటు పటిష్ట వ్యవస్థను ఏర్పాటు చేశామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జీహెచ్ఎంసీ పరిధిలోని విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బందితో భట్టి విక్రమార్క సమీక్ష నిర్వహించారు. సమావేశం ముగిసిన అనంతరం భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. ఫార్మా, బయోటెక్, ఇతర సర్వీస్ రంగాల్లో హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టడానికి మల్టీ నేషనల్ కంపెనీలు ఆసక్తిగా ఉన్నాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. హైదరాబాద్ నగరంలో వినియోగదారులందరికీ నాణ్యతతో కూడిన విద్యుత్‌ను సరఫరా చేయాలని ఆదేశించినట్లు చెప్పారు. వర్షాకాలం నేపథ్యంలో విద్యుత్ సరఫరాకు ఎక్కడా అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారుల సేవల కోసం ఏర్పాటు చేసిన 1912 హెల్ప్ లైన్‌కు విస్తృత ప్రచారం కల్పించనున్నట్లు తెలిపారు. 108 తరహాలో విద్యుత్ సంస్థ హెల్ప్ లైన్ సేవలను విస్తృతం చేస్తామన్నారు. గాలి పీల్చుకోవడం ఒక నిమిషం ఆగిపోతే ఎంత ప్రమాదమో విద్యుత్తు స్తంభిస్తే అంతే ప్రమాదంగా ప్రజలు భావిస్తున్నారని.. మారిన కాలానికి అనుగుణంగా విద్యుత్ సిబ్బంది సేవలు పెరగాలని డిప్యూటీ సీఎం సూచించారు.విద్యుత్ శాఖ సేవా దృక్పథంతో పనిచేస్తుంది.. సమాజానికి వెలుగులు ఇచ్చే శాఖలో పని చేస్తున్నామనే భావన ఉద్యోగుల్లో ఉండాలి. ఆ భావన కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను ఆదేశించినట్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. మాకు బేషజాలు లేవు.. ఎంత చిన్నవారు సమస్యలు చెప్పిన వినడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. పదోన్నతులు బదిలీలకు సంబంధించిన కార్యాచరణ వెంటనే చేపట్టాలని ఉన్నతాధికారులను ఆదేశించామని భట్టి విక్రమార్క తెలిపారు.

## రేపు సీపీగెట్ - 2024 ఫలితాలు విడుదల..




**అక్షరవిజేత హైదరాబాద్ :** రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల పరిధిలోని పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన కామన్ పోస్ట్ గ్రాడ్యుయేట్ ఎంట్రెన్స్ టెస్ట్ (సీపీగెట్) 2024 ఫలితాలు శు క్రవారం విడుదల కానున్నాయి. ఈ ఫలితాలను ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి, ఓయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పీ లక్ష్మీనారాయణ కలిసి శుక్రవారం మధ్యాహ్నం 3.30 గంటలకు ఫలితాలను విడుదల చేయనున్నారు. సీపీగెట్ ఫలితాలను ఉస్మానియా యూనివర్సిటీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచనున్నారు.

2024-25 విద్యా సంవత్సరానికి గానూ ఉస్మానియా, కాకతీయ, తెలంగాణ, పాలమూరు, మహాత్మాగాంధీ, శాతవాహన, తెలంగాణ మహిళా యూనివర్సిటీతో పాటు జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలాజికల్ యూనివర్సిటీల్లో పీజీ కోర్సులు ఎంఏ, ఎమ్మెస్సీ, ఎంకామ్, ఎంఎల్ఐసీ, ఎంఈడీ, ఎంపీఈడీతో పాటు పలు కోర్సుల్లో ప్రవేశాలు కల్పించనున్నారు. ఈ ప్రవేశాలకు సంబంధించిన రాతపరీక్షలను కంప్యూటర్ బేస్డ్ విధానంలో జులై 6 నుంచి 16వ తేదీ వరకు నిర్వహించారు. రోజుకు మూడు షిఫ్టుల్లో మొత్తం 41 పీజీ కోర్సులు, నాలుగు ఐదేండ్ల ఇంటిగ్రేటెడ్ కోర్సులకు రాతపరీక్షలు నిర్వహించారు. ఈ 45 కోర్సులకు 73,342 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా, 64,765 మంది పరీక్షలకు హాజరయ్యారు.

## ఎస్‌బీఐ ఛైర్మన్‌గా తెలంగాణ బిడ్డ ఎంపిక కావడం హర్షణీయం : వినోద్ కుమార్



**అక్షరవిజేత హైదరాబాద్ :** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 27వ చైర్మన్‌గా తెలంగాణ రాష్ట్రంలోని గద్వాల జిల్లా పెద్దపోతులపాడు గ్రామానికి చెందిన చల్ల శ్రీనివాసులు శెట్టి నియామకం కావడం పట్ల మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ.. చల్ల శ్రీనివాసులు శెట్టి ఒక మారుమూల గ్రామంలో జన్మించి, ప్రభుత్వ పాఠశాలలో తెలుగు మీడియం విద్యనభ్యసించి, ఇప్పుడు ఎస్‌బీఐ చైర్మన్‌గా నియామకం అయ్యే స్థాయికి ఎదగడం గొప్ప పరిణామమని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఎస్‌బీఐ చైర్మన్‌గా ఇన్నేళ్ల కాలంలో తెలుగు వాళ్ళు ఎవరు నియామకం కాలేదని, ఇప్పుడు శ్రీనివాసులు శెట్టి నియామకం కావడం తెలంగాణ ప్రాంతానికి గొప్ప విశేషమని వినోద్ కుమార్ అన్నారు. తెలంగాణ ప్రాంతం నుంచి ఎస్‌బీఐ బ్యాంకు చైర్మన్‌గా నియామకం అయిన శ్రీనివాసులు శెట్టిని తెలంగాణ ప్రభుత్వం తరపున రాష్ట్ర ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క సన్మానించాలని వినోద్ కుమార్ కోరారు.

## మేడిగడ్డకు తగ్గిన వరద.. అవుట్‌ఫ్లో, ఇన్‌ఫ్లో 3,30,830 క్యూసెక్కులు

**అక్షరవిజేత మహదేవపూర్/ కాళేశ్వరం/ కన్నాయిగూడెం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండల పరిధిలోని అంబట్‌పల్లి గ్రామంలో ఉన్న మేడిగడ్డ బరాజ్‌కు వరద తగ్గుతోంది. గురువారం 3,30,830 క్యూసె క్కుల ప్రవాహం రాగా, మొత్తం 85 గేట్లు ఎత్తి అంతే మొత్తంలో నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రవాహం రివర్ బెడ్ నుంచి సముద్ర మట్టానికి 92.60 మీటర్ల ఎత్తులో ఉంది. అదేవిధంగా అన్నారం బరాజ్‌కు మానేరు, కాల్వల ద్వారా 4500 క్యూసెక్కుల నీరు వస్తుండగా, మొత్తం 66 గేట్లు ఎత్తి దిగువకు వదులుతు న్నారు. ములుగు జిల్లా కన్నాయిగూడెంలోని సమ్మక్క బరాజ్ వద్ద గోదావరి ప్రవాహం పెరుగుతోంది.

# ఆర్టీసీ బస్సులో వృద్ధురాలు మృతి

-ఆస్పత్రికి వచ్చే క్రమంలో బస్సులోనే కన్నుమూత...

-కొడుకులు పట్టించుకుంటే మా తల్లి బ్రతికేది.. వృద్ధురాలు కూతురు...





**అక్షర విజేత : తొర్రూరు, మహబూబాబాద్ ప్రతినిధి :** ఆర్టీసీ బస్సులో వృద్ధురాలు కన్నుమూసిన సంఘటన మహబూబాద్ జిల్లా తొర్రూర్ పట్టణ కేంద్రంలో చోటుచేసుకుంది. వృద్ధురాలు కూతురు తెలిపిన వివరాల ప్రకారం... మావిండ్ల గౌరమ్మ (70) అనే వృద్ధురాలు ఆరోగ్య సమస్య నిమిత్తం తొర్రూరు ఆసుపత్రిలో చికిత్స తీసుకొనుటకు పెరికేడు గ్రామం నుండి రాయపర్తికి ఆటోలో వచ్చ అక్కడి నుండి తొర్రూరుకు ఆర్టీసీ బస్సు ఎక్కి తొర్రూరుకు వచ్చే క్రమంలో బస్సులోనే కన్ను మూసింది. అది గమనించిన తోటి ప్రయాణికులు 108 అంబులెన్స్ కు సమాచారం ఇవ్వగా అంబులెన్స్ తొర్రూరు బస్టాండ్ కు చేరుకొని వృద్ధురాలని పట్టణంలోని సాయి మల్టీ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందిందని డాక్టర్లు నిర్ధారించారు. అదేవిధంగా వృద్ధురాలకు ముగ్గురు కుమారులు ఒక కూతురు ఉన్నారు.

# పత్తి పంటపై అవగాహన సదస్సు

### -వ్యవసాయ అధికారి రాంప్రసాద్



**అక్షరవిజేత,టేక్మాల్ :** టేక్మాల్ మండలం బర్దిపూర్ గ్రామం లో మండల వ్యవసాయ అధికారి రాంప్రసాద్ పత్తి పంటను సందర్శించి రైతులకు పత్తి యాజమాన్య పద్ధతుల పై అవగాహనా కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ పత్తి పంట పై పురుగు ఉధృతిని బట్టి పేను బంక ఆశించి ఉంటే థైయోమి థా క్స మ్ 0.2గ్రాములు లీటర్ నీటికి, తెల్ల దోమ ఆశించి ఉంటే డై ఫెన్ థా యు రాన్ 1.25గ్రాములు లేదా స్పైరొమేసిఫెన్ 1 మి. లీ లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. అదేవిదంగా నీటి ముంపుకు గురి అయినా పంటకు త్వరగా కోలుకోవడానికి 19-19-19 లేదా 13-0-45 వారం రోజుల వ్యవధి లో రెండు సార్లు పిచికారి చేయాలని సూచించారు. నేల ద్వారా వ్యాపించే తెగులు అరికట్టడానికి 3 గ్రాముల కాపర్ ఆక్సి క్లోరైడ్ ని లీటర్ నీటికి కలిపి మొక్క మొదలు తడిచే విదంగా పిచికారి చేసుకోవాలన్నారు.ఇందులో రైతులు పాల్గొన్నారు..

# ఐదు నుంచి ఆరు నెలల్లో 500 పడకల ఆసుపత్రి నిర్మాణం ప్రారంభిస్తాం

-నాలుగు నెలల్లో మెడికల్ కాలేజ్ ప్రారంభిస్తా పెండింగ్ పనులు పూర్తి చేయాలి

-కనిపించే దేవుళ్ళు ఎవరని ప్రశ్నించిన మంత్రి

: డాక్టర్ అని సమాధానం చెప్పిన మెడికల్ స్టూడెంట్

-ప్రభుత్వ దావకానను నమ్మి ప్రజలు వస్తారు వారిని ఆదరించండి: వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ



**అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ ముందుగా ఆసుపత్రిలోని ఔట్ పేషెంట్ వాడును మంత్రి పరిశీలించారు. అనంతరం ఆసుపత్రిలో



సానిటేషన్ కార్యక్రమాలు చేపట్టాలని పరిశుభ్రత పాటించాలని ఆసుపత్రి సూపర్డెంట్ కు సూచించారు. ఈ సందర్భంగా మెడిసిన్ స్టాక్ రూమ్, డయాలసిస్ సెంటర్ ని తెలంగాణ డయాగ్నొస్టిక్ సెంటర్ ని,(టీ హబ్) ను, మాత శిశు ఆరోగ్య కేంద్రాన్ని మంత్రి పరిశీలించారు. అనంతరం మెడికల్ కాలేజీలో కలియతిరిగి మూడు నుంచి నాలుగు నెలలో పూర్తిగా మెడికల్ కాలేజ్ బిల్డింగును అప్పజెప్పాలని కాంట్రాక్టర్ను ఆదేశించారు. కాలేజీ బిల్డింగు ఆలస్యం అవ్వడానికి కారణం ఏమిటో పూర్తి వివరాలతో రావాలని కాంట్రాక్టర్కు తెలిపారు. అనంతరం మెడికల్ కాలేజ్ విద్యార్థులతో సమావేశమైన మంత్రి మాట్లాడుతూ సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి రోజుకు 1000 నుంచి 1500 మంది అవుట్ పేషెంట్లు వస్తారని, వారికి తగిన సదుపాయాలు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్నాయని ఆయన తెలిపారు. ప్రైవేట్ దావకానలోఆపరేషన్ చేస్తే 15000 వరకు అవుతాయని, అయితే ప్రజలకు మాత్రం డబ్బులు అయిపోయిన తర్వాత ఓహో ప్రైవేట్ ఆస్పత్రి వైద్యం బాగా ఉందని అనుభూతినిస్తాదని ప్రజలు అనుకుంటారని తెలిపారు. కానీ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చేసరికి డాక్టర్స్ పైన అక్కడున్న స్టాప్ పైన ఈ ఆసుపత్రి నాది దీనిమీద అజమైసి చెల్లాయించాలని మనస్తత్వం ఈరోజు ప్రజలకు ఉన్నదని ఆయన అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉండే అన్ని సౌకర్యాలను ప్రజలు ఉపయోగించుకొని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు ఈ సందర్భంగా మంత్రి సూచించారు. ప్రభుత్వ దావకాలాంటే మనదే కానీ దవకాలను, దవఖానలో ఉన్న సిబ్బందిని, అందరిని మనవాళ్లు అని చూసి మనకోసమే వారు ఉన్నారని నమ్మకంతోని వాళ్లతో కలిసి ఉండాలని వారితోనే సరైన వైద్యం తీసుకోవాలని, ప్రజలకు అన్ని విధాల సౌకర్యాలు ప్రభుత్వ ఆసుపత్రిలోనే ఉంటాయి కనుక ఇది మనది ఆసుపత్రి అనే భావన రావాలని మంత్రి తెలిపారు. ఇకపోతే ప్రభుత్వ మెడికల్ కాలేజీని మూడు నెలల్లో ప్రారంభానికి పూర్తి చేయాలని, అలాగే సంగారెడ్డిలో 500 పడకల ప్రభుత్వాసుపత్రిని నిర్మాణం చేస్తామని దానినీ ఐదు నెలలో భూమి పూజ చేస్తామని జగ్గారెడ్డికి హామీ ఇచ్చారు. అనంతరం మెడికల్ కాలేజ్ విద్యార్థులకు ఏమైనా సమస్యలు ఉన్నాయని అడగగా విద్యార్థులు హాస్టల్ను మాకు వినియోగించడానికి వసతి కావాలని అడిగారు. ఆడిటోరియం కూడా మాకు అందుబాటులోకి తీసుకురావాలని విద్యార్థులు మంత్రిని కోరారు. వారికి మంత్రి సమాధానం ఇస్తూ పూర్తిగా మెడికల్ కాలేజ్ భవనాన్ని మీకు రెండు మూడు నెలల్లో అందుబాటులోకి తీసుకువస్తామని మెడికల్ విద్యార్థులకు మంత్రి దామోదర్ రాజనర్సింహ సమాధానం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నిర్మల జగ్గారెడ్డి, కలెక్టర్ క్రాంతి వల్లూరి, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్, జిల్లా ఆస్పత్రి సూపర్డెంట్ తదితరులు పాల్గొన్నారు.



# రాజన్నను దర్శించుకున్న స్వచదనం... పచ్చదనం జిల్లా ప్రత్యేక అధికారి

-డైరెక్టర్, ఇంటర్మీడియట్ బోర్డు -శృతి ఓఝా

-ఆలయంలో ప్రత్యేక పూజలు





**అక్షర విజేత వేములవాడ :** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని స్వచదనం.. పచ్చదనం జిల్లా ప్రత్యేక అధికారి, డైరెక్టర్ ఇంటర్మీడియట్ బోర్డు శృతి ఓఝా, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా బుధవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వచదనం.. పచ్చదనం జిల్లా ప్రత్యేక అధికారికి ఆలయ అర్చకులు స్వాగతం పలికారు.అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కల్యాణ మండపంలో ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఇక్కడ ఆలయ ఈ.ఓ వినోద్ రెడ్డి, ఈఈ రాజేష్, ఆలయ పర్యవేక్షకులు హరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# కళ్యాణ లక్ష్మి ,షాది ముబారక్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే విజయుడు



**అక్షర విజేత వడ్డేపల్లి :** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం వడ్డేపల్లి మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 60 మంది లబ్ధిదారులకు 6,006,960/- రూపాయల కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను మండల కేంద్రంలో ఎమ్మెల్యే విజయుడు,మున్సిపల్ చైర్మన్ కరుణాసూరి అందజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతి నిధులు, బిఆర్ఎస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టు యోధుడు కామ్రేడ్ బుద్ధదేవ్ బట్టాచర్య

### - సిపిఎం తరపున ఘన నివాళులర్పించారు.



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి. :** పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి 80 సంవత్సరాలు ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం మరణించారు మరణ వార్త విన్న వెంటనే వనపర్తి పార్టీ జిల్లా కమిటీ తరపున పార్టీ కార్యలయం లో బుద్ధదేవ్ చిత్రపటానికి పార్టీ జిల్లా కార్యదర్శి ఎం డి జబ్బార్, పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ నాగేశ్వర్ పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పిస్తూ విప్లవ జోహార్లు అర్పించారు పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి 2000 సంవత్సరం నుండి 2011 వరకు ముఖ్యమంత్రిగా పని చేశారు. విద్యార్థి దశ నుండి సిపిఎం రాజకీయ వైపు తను మరణం వరకు సిపిఎం పార్టీలో కొనసాగారు ఆయన మృతి సిపిఎం పార్టీకి. బెంగాల్ ప్రజలకు తీవ్ర నష్టం.ఆయన ఆశయాలు కొనియాడారు. సంతాప కార్యక్రమంలో పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు ఎం ఆంజనేయులు, .లక్ష్మి, సభ్యులు బ్రహ్మచారి పురుషోత్తం అద్వకేట్స్. గంధం నాగరాజు,గట్టయ్య,సాయిలీల,ఉమా, కవిత,మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి మనవత్వం చాటుకున్న పడమటిగూడెం గ్రామస్తులు



**అక్షర విజేత :నర్సింహులపేట :** మండలంలోని పడమటిగూడెం గ్రామానికి చెందిన భాద వెంకన్న భాద లచ్చమ్మ ఇరువురు భార్య భర్తలు గత ఆరు మాసాల క్రితం కిడ్నీ సంబంధిత వ్యాధి తో భాద పడుతున్నారు వారివద్ద ఉన్నకొద్దీ పాటి డబ్బులతో డయాలసిస్ చేయించుకుంటున్నారు ఉన్న డబ్బులు ఖర్చుకాగా ప్రస్తుతం మందులు కోనుకునే స్థోమత లేక ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న గ్రామ యువకులు గ్రామస్తులకు తెలియజేయగా ప్రతి ఒక్కరు తమకుతోసినవిధంగా ఆర్థికసహాయంచేసి మొత్తంగా 35,000రూపాయలు వారి కుటుంబానికి అందజేసి మానవత్వం చాటుకున్నారు

# చందన మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను ప్రారంభించిన డాక్టర్ గూడూరి శ్రీనివాస్



**అక్షర విజేత, గోపాలపురం** : గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం దేవరపల్లిలో నూతనంగా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సేవలు అందుబాటులోకి వచ్చాయి. దేవరపల్లిమెయిన్ రోడ్డు లో డాక్టరు చందన యాజమాన్యం ఆధ్వర్యంలో గురువారం హాస్పటల్. ప్రారంభోత్సవానికి
ముఖ్య అతిథిగా హాజరైన ప్రఖ్యాత వైద్య నిపుణులు డాక్టర్ గూడూరి శ్రీనివాస్, ఆయన సతీమణి గూడూరి రాధిక దేవరపల్లి లో చందన మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. అనంతరం హాస్పటల్ లో వివిధ విభాగాలను డాక్టరు గూడూరి శ్రీనివాస్ ప్రారంభించగా ఐసియు విభాగాన్ని గూడూరి రాధిక ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యాజమాన్యం, డాక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.

# అకాడమీ లకు ట్యూషన్ పాయింట్లకు అనుమతులు లేవు

**అక్షర విజేత ఖమ్మం టౌన్ :-** ఖమ్మం జిల్లాలోని మెడికల్ అకాడమీ లకు, ట్యూషన్ పాయింట్లకు తెలంగాణ రాష్ట్ర బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ వారి అనుమతులు లేవని ఇంటర్మీడియట్ ప్రవేశాలకు ఇటువంటి అనుమతులు ఇవ్వలేదని ఖమ్మం జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి కే రవిబాబు గురువారం తెలిపారు.

విద్యార్థుల తల్లిదండ్రులు అనుమతులు లేని కళాశాలలో అడ్మిషన్లు పొందవద్దని ప్రభుత్వం నుంచి అనుమతి పొందిన ఇంటర్ కళాశాలలో చేరాలని తెలిపారు. దీనిపై ఫిర్యాదు చేస్తే యాజమాన్యంపై శాఖ



పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# స్వచ్ఛదనము పచ్చదనము కార్యక్రమం విజయ వంతం

-పురపాలక చైర్ పర్సన్ దుర్గప్ప గారి అశోక్ గౌడ్





**అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** గురువారం నాడు పురపాలక చైర్ పర్సన్ దుర్గప్ప గారి అశోక్ గౌడ్ ఆద్వర్యంలో స్వచ్ఛదనము పచ్చదనము కార్యక్రమం విజయ వంతంగా నిర్వహించారు. స్థానిక ఆర్డిఓ కార్యాలయం వెనక గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు విద్యార్థిని, విద్యార్థులకు సీజనల్ వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. ముందస్తు చర్యలు మరియు నిర్మూలన, వీధి కుక్కల నుండి రక్షణ పలు అంశాలపై వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, స్థానిక పశు వైద్య అధికారిచే అవగాహన కార్యక్రమము నిర్వహించడం జరిగింది. అనంతరము పాఠశాల పరిసర ప్రాంతాలలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి పురపాలిక కమిషనర్ జైత్ రామ్ నాయక్ , వార్డు కౌన్సిలర్లు ఎర్రగొల్ల లత, పంబల రామచందర్ , వైద్య ఆరోగ్య శాఖ బాధ్యులు డాక్టర్ రఘువరన్, సలుబాయి CHO , కె.రాములు DPMO దిగంబర్ HCO , స్థానిక పశు వైద్యాధికారి డాక్టర్ జనార్దన్ రెడ్డి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు విఠల్, పాఠశాల ఉపాధ్యాయులు వీరేశం, సుచరిత, సునీత, హేమలత మరియు శ్రీకాంత్ గౌడ్, మున్సిపల్ మేనేజర్ వి.మధుసూదన్ మున్సిపల్, మెప్మా సిబ్బంది, స్వయం సహాయక సంఘాల బాధ్యులు విద్యార్థుల తల్లిదండ్రులు ఇట్టి కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# నాగులచవితి సందర్భంగా నాగదేవతలకు ప్రత్యేక పూజలు

**అక్షరవిజేత, శ్రీశైలం :** శ్రీశైల మహాక్షేత్రం శ్రావణ శుద్ధ చవితి అయిన గురువారం పలువురు భక్తులు ఆలయ ప్రాంగణంలోని నాగులకట్ట వద్ద నాగదేవతలను పూజించారు.వేకువజాము నుండి భక్తులు నాగులకట్ట వద్దకు చేరుకొని పత్తితో చేసిన వస్త్రం యజ్ఞోపవీతం పలురకాల పుష్పాలు మొదలైన వాటితో నాగమూర్తులను అలంకరించి పాలతో అభిషేకించారు. నువ్వుల పిండి చలిమిడి వడపప్పులను నివేదించారు.



# ఆర్ఎంపి పి.ఎం.పి వైద్యులకు ప్రభుత్వం శిక్షణ ఇచ్చి గుర్తింపు పత్రాలు ఇవ్వాలి

- సిపిఐ మరిపెడ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ

**అక్షర విజేత మరిపెడ:-** గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకి ప్రాథమిక చికిత్స అందిస్తూ ఎన్నో సంవత్సరాలుగా వెట్టిచాకిరి చేస్తున్న ఆర్ఎంపీ డాక్టర్లకు పీఎంపీ డాక్టర్లకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల వాగ్దానం లో ఇచ్చిన మాట ప్రకారం గ్రామీణ ప్రాంత వైద్యులు ప్రభుత్వం శిక్షణ ఇచ్చి వారికి గుర్తింపు పత్రాలు జారీ చేసి గ్రామీణ ప్రాంతంలో ప్రాథమిక అత్యవసర సేవలందిస్తున్న ఆర్ఎంపి పి.ఎం.పి డాక్టర్లకు గౌరవ వేతనం కూడా ఇచ్చి వారిని ఆదుకోవాలని అదేవిధంగా మండల కేంద్రంలో ఒకరిద్దరి ఆర్ఎంపి పి.ఎం.పి డాక్టర్ల వల్ల ఆర్ఎంపి పిఎంపి వ్యవస్థలకు మొత్తానికి చెడ్డ పేరు తెచ్చే విధంగా ఆర్ఎంపి పి.ఎం.పి డాక్టర్లు వ్యవహరించకూడదని వారి పరిధిలో ఉన్న వైద్యాన్ని మాత్రమే చేయాలని వాళ్లు పరిధికి మించి వైద్య చికిత్స చేయకుండా ఆ వైద్యానికి సంబంధించిన వైద్యం కోసం ప్రభుత్వ వైద్య కేంద్రానికి లేదా జిల్లా వైద్య కేంద్రాలకు హాస్పటల్ సిఫార చేయాలని ఆర్ఎంపి పి ఎంపీ డాక్టర్లకు సమాజానికి ప్రజలకి మంచి పేరుతో ప్రాథమిక చికిత్స అందించాలి ఆర్ఎంపి డాక్టర్ లు మీద ఉన్న విశ్వాసాన్ని నమ్మకాన్ని పెంపొందించాలని



ఆర్ఎంపీ డాక్టర్ల డిమాండ్లకు హక్కులకై సిపిఐ పార్టీ పక్షాన పోరాటం చేయడానికి నిరంతరం సహకరిస్తామని చెప్పారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి పట్టణ కార్యదర్శి రషీద్ యాకన్న దయాకర్ సత్యం తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి : సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్



**అక్షర విజేత ఖమ్మం టౌన్ :-** గత ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం నాడు కలెక్టరేట్ ముందు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి గోకేనేపల్లి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ . కాంగ్రెస్ ప్రభుత్వం అదికారంలోకి రావడానికి ప్రజలకు అనేక హామీలను ఇచ్చిందని పేదలకు ఇండ్ల స్థలాలు ఇంటి నిర్మాణాలకు 10 లక్షల రూపాయలు ఆసరా పెన్షన్లు రేషన్ కార్డులు తదితర హామీలను అమలు చేయాలని, డిమాండ్ చేశారు అదికారంలోకి వచ్చి 7 నెలలు కావస్తున్నా హామీల అమలులో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుంది. గత ప్రభుత్వం మాటల ప్రభుత్వమని కాంగ్రెస్ అధికార&లోకి వస్తే ప్రజల సమస్యలు పరిష్కరిస్తామని ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు చేసిన ఫలితంగా ప్రజలు విశ్వసించి కాంగ్రెస్ను అధికారంలోకి తీసుకొచ్చారని అధికారంలోకి వచ్చిన తర్వాత హామీల అమలకు తగిన కార్యచరణ ప్రకటించలేదని అన్నారు ముఖ్యంగా ఇచ్చిన అన్నీ హామేలతోపాటు గ్యారంటీలను అమలుచేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.

ఋణ మాఫీని ఎలాంటి ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలని, తప్పులు పడిన వేలాది మంది రైతుల పేర్లను సరిచేసి వారికి బేషరతుగా రుణమాఫీ చేయాలన్నారు.

పోడుసాగు దారులందరికి పట్టాలను, సాగు హక్కులను కల్పిస్తామని అన్నారు తప్ప కార్యచరణ లేదన్నారు ధరణి సమస్యలను ఎప్పటిలోగా పరిశీలిస్తారు నిర్దిష్టమైన హామీ ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్ చేశారు వ్యవసాయ కార్మికులకు ప్రకటించిన 12 వేల రూపాయలు జీవన బృతిని వెంటనే అమలు చేయాలి డిమాండ్ చేశారు లేకుంటే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు అనంతరం ప్రజా సమస్యల తో కూడిన వినతి పత్రాన్ని జాయింట్ కలెక్టర మధుసూదన్ నాయక్ అందజేశారు అనంతరం



కలెక్టరేట్ నుంచి ర్యాలీ వెంకటపాలెం సెంటర్ వరకు చేరుకొని అక్కడ ముగించారు.ంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల వెంకటేశ్వర్లు సివైపుల్లయ్య జి రామయ్య కే అర్జున్ రావు ఆవుల అశోక్
బందెల వెంకన్న కమ్మ కోమటి నాగేశ్వరరావు ,కొల్లేటి నాగేశ్వరరావు మలీదు నాగేశ్వరరావు కే వెంకన్న సిహెచ్ శిరోమణి మంగతాయి లలిత లాల్మియా కే శ్రీను శోభ లాజర్ ఆజాద్ శరత్ రాందాస్ రాకేష్ ప్రేమ్ సింగ్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద శంకరంపేట లో సురేష్ షట్కర్ జన్మదిన వేడుకలు

**అక్షర విజేత,పెద్ద శంకరంపేట్:** మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జహీరాబాద్ పార్లమెంటు సభ్యుడు సురేష్ షట్కర్ గారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తల మధ్య ప్రియతమ నాయకునికి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.
ఈ కార్యక్రమంలో. పెద్ద శంకరంపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు. రాయిని సుధన్. మండల మహిళా అధ్యక్షురాలు. హౌసుల భవాని. పట్టణ అధ్యక్షుడు. గంగారెడ్డి, రాష్ట్ర ఓ.బి.సి .సెల్ ప్రధాన కార్యదర్శి జి. జనార్ధన్. మాజీ జెడ్పిటిసి పార్టీ సీనియర్ నాయకుడు. సురేందర్ రెడ్డి. పార్టీ సీనియర్ నాయకుడు ఆర్.ఎన్. సంతోష్ కుమార్, పేట యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు భాను గౌడ్. వేణుగోపాల్ గౌడ్. సుభాష్ గౌడ్.సాయి రెడ్డి. కుంట్ల శ్రీను.శ్రీశైలం. పెరుమాళ్ గౌడ్. జైపాల్ గౌడ్. మల్లేశం.అంజిరెడ్డి. కాశయ్య. విట్టల్ రెడ్డి. వసేం . మరియు పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# గ్రామపంచాయతీ కార్మికుల ఒక్కరోజు ధర్నా



**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:** పెద్ద శంకరంపేట్ కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్మికులు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఒక్కరోజు ధర్నా కార్యక్రమం చేశారు ధర్నాకు కార్యక్రమానికి ముందస్త గా ఎంపీడీవో గారికి వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా కార్మిక నాయకుడు రాములు మాట్లాడుతూ గ్రామ పంచాయితీ సిబ్బంది పెండింగ్ బిల్లులు తక్షణమే చెల్లించాలని పంచాయితీ సిబ్బందిని పర్మనెంట్ చేసి కనీస వేతనం ఇవ్వాలని వేతనాలకు ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని పిఆరసి పరిధిలో కి గ్రామ పంచాయితీ సిబ్బందిని తీసుకురావాలని జీవో 51 ని సవరించాలని మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని పాత క్యాటగిరిని యధా విధంగా కొనసాగించాలని విధి నిర్వహణలో ప్రమాదం లో మరణించిన కార్మికులకు కుటుంబ సభ్యులకు ఒకరికి రూపాయలు 10 లక్షలు నష్టపరిహారం ప్రభుత్వం ఇవ్వాలని కార్మికులు కోరారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా జహీరాబాద్ ఎంపీ సురేష్ షేట్కార్ జన్మదిన వేడుకలు



అక్షరవిజేత,కంగ్టి : మండల కేంద్రమైన కంగ్టిలోని సుభాష్ చంద్రబోస్ చౌక్ వద్ద కంగ్టి మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో పెద్దలు , మృదుస్వభావి , మన ప్రియతమా నేత జహీరాబాద్ ఎంపీ సురేష్ షేట్కార్ గారి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ మారుతి రెడ్డి , కంగ్టి గ్రామ అధ్యక్షుడు చంద్ర రెడ్డి , మాజీ చైర్మన్ మనోజ్ పాటిల్ , మహిపతి , ప్రకాష్ రాథోడ్ , షెట్కార్ షేంకు , శివాజీ మాజీ సర్పంచ్ , బసి రెడ్డి , కుపెదర్ రెడ్డి , సంతోష , మొగులప్ప , చెన్న బసప్ప , సంతోష్ పాట్నా , భూమా రెడ్డి , అలుగుల సాయిలు శ్రీనివాస్ , హాజీ , వినయ్ , నర్సింలు , విఠల్ , బర్ధపూర్ ,తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు పండ్ల పంపిణీ చేసిన పట్టణ మహిళా అధ్యక్షురాలు హౌసుల బావని





అక్షర విజేత,పెద్ద శంకరంపేట్: పెద్ద శంకరంపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో జహీరాబాద్ పార్లమెంటు సభ్యుడు సురేష్ షట్కర్ జన్మదిన వేడుకల సందర్భంగా వేట మండల ప్రభుత్వ ఆసుపత్రిలో నీరు పేదలకు గర్భిణి స్త్రీలకు జైరాబాద్ పార్లమెంట్ సభ్యుల జన్మదిన వేడుకలు సందర్భంగా పట్టణ మండలం మహిళా అధ్యక్షురాలు అవుసుల భవాని పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు .

ఈ కార్యక్రమంలో. పెద్ద శంకరంపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు. రాయిని సుధన్. మండల మహిళా అధ్యక్షురాలు. హౌసుల భవాని. పట్టణ అధ్యక్షుడు. గంగారెడ్డి, రాష్ట్ర ఓ.బి.సి .సెల్ ప్రధాన కార్యదర్శి జి. జనార్ధన్. మాజీ జెడ్పిటిసి పార్టీ సీనియర్ నాయకుడు. సురేందర్ రెడ్డి. పార్టీ సీనియర్ నాయకుడు ఆర్.ఎన్. సంతోష్ కుమార్, వేణుగోపాల్ గౌడ్. సుభాష్ గౌడ్.సాయి రెడ్డి. కుంట్ల శ్రీను.శ్రీశైలం. పెరుమాళ్ గౌడ్. మల్లేశం.అంజిరెడ్డి. కాశయ్య. విట్టల్ రెడ్డి. వసేం . మరియు పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అంజూరు చక్రధర్ చే విద్యాసామగ్రి వితరణ



అక్షరవిజేత,శ్రీకాళహస్తి : ఆగస్టు 9 అనగా రేపు జనసేనపార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి, అంజూరు చక్రధర్ , జన్మదినోత్సవం పురస్కరించుకొని,ఈ రోజు శ్రీకాళహస్తి, ఏర్పేడు మండలం, ముసిలిపెడు పంచాయతీలోని, బత్తినయ్యకాలనీ లోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో గిరిజన విద్యార్థిని, విద్యార్థులకు ఆయన ఆధ్వర్యంలో విద్యాసామగ్రి అందించడం జరిగింది.

ఈ సందర్భంగా అంజూరు చక్రధర్ గారు మాట్లాడుతూ, నా జన్మదినోత్సవం పురస్కరించుకొని, నేను గత కొన్ని సంవత్సరాలుగా వివిధ సేవా కార్యక్రమాలు చేస్తూ వస్తున్నాను... అందులో భాగంగా ఈరోజు ఈ కార్యక్రమం చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మురళి రెడ్డి, బత్తయ్య,వెంకట రత్నం, కూటమి నాయకులు వాహిద సయెబ్,నాగమణి,శరత్ కుమార్ తదిరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంపీ సురేష్ శెట్కార్ జన్మదిన వేడుకలు



అక్షర విజేత జుక్కల్ నియోజకవర్గ ప్రతినిధి : కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యువ నాయకులు శెట్కార్ సాహిల్ సెట్ ఆధ్వర్యంలో జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ శెట్కార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. బిచ్కుంద మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంపీ సురేష్ శెట్కార్ ఆధ్వర్యంలో జహీరాబాద్ పార్లమెంట్ పార్లమెంట్ అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఆయన ప్రజా నాయకుడని ప్రజల సమస్యలను ఎల్లప్పుడూ పరిష్కరిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు గంగాధర్, పిసిసి డెలికేట్ విట్టల్ రెడ్డి, సంతోష్ పటేల్,మైనార్టీ సీనియర్ నాయకులు పాషా సెట్, సీనియర్ నాయకులు నాగ్నాథ్, మాజీ సొసైటీ వైస్ చైర్మన్ సంజు పటేల్, కిసాన్ సెల్ అధ్యక్షులు సాయిని అశోక్,రాజు పటేల్, మాజీ సర్పంచ్ గంగాధర్ పటేల్, మాజీ సర్పంచ్ శంకర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నాగుల చవితి వేడుకలు



అక్షర విజేత బనగానపల్లె, : పవిత్ర శ్రావణమాసంలో రోజుకో విశిష్టత ఉంది. అందులో భాగంగానే గురువారం నాగులచవితి సందర్భంగా ఆలయాలన్ని భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారుజాము నుండే మహిళలు ఆయా ఆలయాల్లోని నాగుల విగ్రహాలకు, నాగుల పుట్టల వద్ద పాలు పోసేందుకు బారులు తీరారు. శ్రావణమాసంలో వచ్చే నాగుల చవితి, పంచమిలను భక్తులు భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. నాగులచవితి రోజు ఉపవాసం ఉండి నాగులకు ఇష్టమైన పెలాలు, పాలు, నైవేద్యం, పండ్లు వంటివి సమర్పించి మొక్కులు తీర్చుకుంటారు. మరుసటి రోజు పంచమి రోజు నాగులకు పాలు పోసి తమను చల్లగా చూడమని నాగులను భక్తులు కోరుకుంటారు. నాగుల పంచమి రోజు కొత్తగా పెళ్లి అయిన దంపతులతో నాగులకు పాలు పోసి పూజిస్తారు. దీంతో నాగదేవత ఆశిస్సులు వారికి కలుతాయని నమ్మకం. బనగానపల్లె తదితర ఆలయాల్లో ఉన్న నాగదేవత విగ్రహాలకు, నాగుల పుట్టలకు భక్తులు పాలు పోసి పండుగను ఘనంగా జరుపుకున్నారు. సంతానం లేని వారు భక్తిశ్రద్ధలతో నాగులను పూజించడంతో నాగదేవత అనుగ్రహం లభించి సంతానం కలుగుతారని భక్తుల ప్రగాఢ విశ్వాసం. దేవాలయాల్లో మహిళల సందడి నెలకొంది. శివాలయాల్లో నాగులకు అభిషేకం చేసేందుకు జంటలు పొటెత్తారు. మొత్తానికి భక్తిశ్రద్ధలతో నాగులచవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## తోటి విద్యార్థులను ఇబ్బందులకు గురి చేయెద్దు

**-ర్యాగింగ్ చేయడం నేరం, ర్యాగింగ్ లాంటి అసాంఘిక చర్యకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవు.**

**-ప్రొహిబిషన్ ఆఫ్ ర్యాగింగ్ చట్టం యాక్ట్ 1997 నుండి అమల్లోకి వచ్చింది.**



అక్షర విజేత సిద్దిపేట : ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ తోటి విద్యార్థిని విద్యార్థులను మరియు జూనియర్లను ర్యాగింగ్ చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ర్యాగింగ్ అనేది ఒక విష సంస్కృతి అని దాని జోలికి ఎవ్వరూ వెళ్ళవద్దని ఇది అత్యంత అమానుష చర్యని, తోటి విద్యార్థులతో అసభ్యంగా ప్రవర్తించడం, వారిని ఇబ్బందులకు గురి చేయడం మంచి విద్యార్థి లక్ష్యం కాదు అని తెలిపినారు. ర్యాగింగ్ చేయడం నేరమని, విద్యార్థులు సీనియర్స్, జూనియర్స్ అనేది లేకుండా స్నేహపూర్వకంగా కలిసి మెలిసి విద్యనభ్యసించాలని సూచించారు. ర్యాగింగ్ లాంటి కేసుల్లో ఇరుకుంటే వారి బంగారు భవిష్యత్తు కోల్పోతారు, వ్యసనాలకు బానిసై విద్యార్థులు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని కోరారు. విద్యార్థులు మొదట తాము చదువుకోవడానికి కళాశాలలకు వస్తున్నామని మరియు తల్లిదండ్రులు చదివించడానికి పడుతున్న కష్టాన్ని కూడా గుర్తుంచుకోవాలన్నారు. సరదాలకు వెళ్ళి కష్టాలను కొని తెచ్చుకోవద్దని, తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. సీనియర్లు ఆదేశించినప్పటికీ, ఫ్రెషర్లు తమ ఇష్టానికి వ్యతిరేకంగా ఏదైనా చేయడం మానుకోవాలి, విద్య సంస్థల యజమానులకు పిర్యాదు చేయాలని అన్నారు.ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ చేస్తూ దోషులుగా నిలవద్దని కోరారు. ర్యాగింగ్ కు పాల్పడే వారి వివరాలను డయల్ 100 కు తెలియజేసి పోలీసు సహాయం పొందవచ్చు సూచించారు. విద్యా సంవత్సరం ప్రారంభమైందని అన్ని విద్యాసంస్థల్లో యాంటీ ర్యాగింగ్ అవగాహన సదస్సులు నిర్వహించాలని, యాంటీ ర్యాగింగ్ కమిటీలు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులను, సిబ్బందిని ఆదేశించడం జరిగినదని తెలిపినారు. యాజమాన్యాలు విద్యార్థుల అలవాట్లను, నడవడికను గమనించాలని తెలిపినారు. ర్యాగింగ్ చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవు, పిల్లలు తల్లిదండ్రులు మంచి పేరుప్రతిష్టలను తేవాలి అని కోరారు.

ర్యాగింగ్ చట్టప్రకారం ఒకసారి కేసు నమోదైతే 6 నెలల నుండి 3 సంవత్సరాల వరకు జైలు శిక్ష ఉంటుంది. ర్యాగింగ్ చట్టప్రకారం రెండు విధాలుగా అమలు చేయవచ్చని మొదట కాలేజీ యాజమాన్యం కాలేజీ నుండి సస్పెండ్ మరియు రిమూవ్ చేసే అధికారం ప్రిన్సిపల్ గారికి ఉంటుందని తెలిపారు. రెండవది ర్యాగింగ్ చేసిన వ్యక్తుల పై కేసు నమోదు చేసి జైలుకు పంపించడం జరుగుతుందని తెలిపారు. ర్యాగింగ్ అనగా వ్యక్తులను, వ్యక్తిని అవమానపరచుట, భయపెట్ట, భయం కలిగేటట్లు చేయుట వారి పట్ల అమర్యాదగా ప్రవర్తించిన. కొట్టడం తదితర అంశాలు ర్యాగింగ్ చట్టంలోకి వస్తాయని తెలిపారు. తెలిసీ తెలియని వయస్సులో సిగరెట్, గుట్కా, గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని తెలిపారు. మీరు ఎంచుకున్న గోల్ ను దృష్టిలో ఉంచుకొని చదువుతూ ముందుకు వెళ్లాలని ఎన్ని కష్టాలు ఎన్ని అవాంతరాలు ఎదురైనా ఇష్టపడి చదువుతూ మీరు ఏర్పరుచుకున్న గోల్ సాధించాలని, జీవితంలో ఉన్నతంగా ఎదగడానికి మహానుభావులైన గొప్ప గొప్ప వ్యక్తుల బయోగ్రఫీ పుస్తకాలు చదవాలని వాటి ద్వారా సమాజం గురించి జీవితం గురించి మనం ఏర్పరుచుకున్న గోల్ గురించి ఒక అవగాహన వస్తుందని సూచించారు.

## జర్నలిస్టులు సమస్యలపై తహసిల్దార్ కు వినతి పత్రం అందజేత



అక్షరవిజేత బయ్యారం : ఏజెన్సీ ప్రాంతంలో వర్కింగ్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నంలో భాగంగా టీయూడబ్ల్యూజే ఐజేయూ జిల్లా అధ్యక్షులు చిత్తనూరి శ్రీనివాస్ ఆదేశాల మేరకు గురువారం టీయూడబ్ల్యూజే ఐజేయూ మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు ఉమ్మగాని మధు,ప్రధాన కార్యదర్శి శ్రీధర్,సహాయ కార్యదర్శి రావూరి ప్రశాంత్ సారధ్యంలో మండల టీయూడబ్ల్యూజే ఐజేయూ మద్దతుతో బయ్యారం గాంధీ సెంటర్ నుండి ఎమ్మార్వో కార్యాలయం వరకూ ర్యాలీగా బయల్దేరి తహశీల్దార్ కు బయ్యారం వర్కింగ్ జర్నలిస్టులు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే ఐజేయూ మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు ఉమ్మగాని మధు మాట్లాడుతూ...మండలంలో ఎన్నో ఏళ్ల తరబడి జర్నలిస్టులుగా బాధ్యతలు నిర్వహిస్తున్నప్పటికీ గత ప్రభుత్వాలు విలేకరులను విస్మరించారని,ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం బయ్యారం మండలంలో పనిచేసే ప్రతీ విలేకరికి అక్రిడిటేషన్ కార్డు తో సంబంధం లేకుండా ప్రతీ ఒక్క వర్కింగ్ జర్నలిస్ట్ కూ ఇంటి స్థలం,ఉచిత ఇళ్ళు,కార్పొరేట్ ఆసుపత్రులలో ఉచిత వైద్యం కై హెల్త్ కార్డులు,ప్రయివేటు విద్య సంస్థలలో జర్నలిస్ట్ ల పిల్లలకు ఫీజులో రాయితీ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి రావూరి ప్రశాంత్ మాట్లాడుతూ...జిల్లాలో పనిచేసే ప్రతీ విలేకరుల సేవలను తెలంగాణా ఉద్యమంలో వినియోగించుకొని స్వరాష్ట్రం ఏర్పడి దశాబ్ద కాలం గడిచినా విలేకరుల సమస్యలపై దృష్టి సారించడంలో విఫలమయ్యారని,ప్రస్తుత తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసంబ్లీ ఎన్నికల మేనిఫెస్టో లో విలేకరులకు న్యాయం చేస్తామని,ఇంటి స్థలాలు కేటాయిస్తామని హామీ ఇచ్చారని, కాబట్టి జిల్లాలోని విలేకరులందరికీ వెంటనే ఇళ్ల స్థలాలు కేటాయించి ఉచిత వైద్య సదుపాయం కలిపించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గాడిపల్లి శ్రీహరి,ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కోశాధికారి గండి సీతారాం,బయ్యారం మండల వర్కింగ్ జర్నలిస్టులు వేమిశెట్టి గిరిబాబు,కత్తి రమేష్,కొదుమూరి విజయ్,రామకృష్ణ,షేక్ జిలానీ,సింగారపు రమేష్,భూక్యా నరేందర్,కపిల్, తునికిపాటి క్రాంతి,షేక్ నాగుల్ మీరా మండల అధ్యక్షులు నీలం శ్రీనివాస్,ఎడ్ల రాజశేఖర్,దువ్వ సతీష్,గద్దపాటి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# బాబోయ్ ఈ కంపును భరించలేము

-కనకదుర్గ దాబా దగ్గర భరించలేని కంపు

-ప్రజలు రోగాల బారిన పడే అవకాశం

-ప్రజలు తినే ఆహారం మీద ఈగలు, దోమలు ఆలే పరిస్థితి

-తాగిన మైకంలో ప్రజలు కంపులో పడే అవకాశం

-రహదారిపై వెళ్లే వాహనదారులకు భరించలేని కంపు

-తమకేమీ పట్టదన్నట్లు వ్యవహరిస్తున్న కనకదుర్గ దాబా నిర్వాహకులు

-చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ అధికారులు





తాగిన మైకంలో ప్రజలు కంపులో పడే అవకాశం

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని కొత్తగడి సమీపంలో ఉన్న కనకదుర్గ దాబా సమీపంలో కంపు భరించరానిదిగా నెలకొంది. ఈ కంపు ను చూసి కనకదుర్గ దాబాకు వెళ్లే మద్యం సేవించేవారు, ఆహారం తినేవారు అబ్బో ఈ కంపును భరించలేకపోతున్నామని తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.

### ప్రజలు రోగాల బారిన పడే అవకాశం

కనకదుర్గ దాబాకు వెళ్లి ఆల్కహాల్ సేవించి, ఆహారం తినేవారు కనకదుర్గ దాబా దగ్గర ఉన్న కంపు వలన రోగాల బారిన పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. వ్యర్థ పదార్థాల మీద వాలిన ఈగలు, దోమలు తినే ఆహారం మీద వాలడంతో రోగాలు వచ్చే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ప్రస్తుతం ముందే వర్షాకాలం కావడం వల్ల ఈగలు, దోమలు ఎక్కువగా ఉండటం వల్ల డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు సోకే అవకాశాలు మెండుగా ఉన్నాయి.

కనకదుర్గ దాబాకు వచ్చిన ప్రజలు మద్యం సేవించి మూత్ర విసర్జనకు వెళ్లి కంపులో పడే అవకాశాలు మెండుగా ఉన్నాయి. అటువైపు వెళ్లే వాహనదారులు కూడా ఈ కంపులో పడే అవకాశాలు ఉన్నాయి. కనకదుర్గ దాబా నుండి వచ్చే నీరు ఎక్కడికి పోకుండా ఒక్క దగ్గర ఆగడం వలన గుంతగా ఏర్పడి భరించలేని కంపు ఏర్పడింది.

### తమకేమీ పట్టదు అన్నట్లు వ్యవహరిస్తున్న కనకదుర్గ దాబా నిర్వాహకులు

వికారాబాద్ మునిసిపల్ పరిధిలో ఉన్న కనకదుర్గ దాబా సమీపంలో ఏర్పడిన గుంతలో కంపు భరించలేనిదిగా ఉంటే కనకదుర్గ దాబా నిర్వాహకులు తమకేమీ పట్టదు అన్నట్లు వ్యవహరించడం గమనార్హం. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడటం ఏంటని కనకదుర్గ దాబాకు వెళ్లేవారు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. కంపు వలన ప్రజలు రోగాల బారిన పడుతుంటే ప్రజాప్రతినిధులు గాని, జిల్లాస్థాయి అధికారులు కానీ, మున్సిపల్ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం విశేషం. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, జిల్లాస్థాయి అధికారులు, మున్సిపల్ అధికారులు చొరవ తీసుకొని కనకదుర్గ దాబా సమీపంలో ఏర్పడిన గుంతలో ఉన్న కంపు ను తొలగించాలని ప్రజలు అంటున్నారు.

# విచారణ పేరు తో దళిత మహిళపై పోలీసులు నిరంకుశ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం



**అక్షర విజేత సిద్దిపేట :** బహుజన్ సమాజ్ పార్టీ సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో అంబేద్కర్ సర్కిల్ దగ్గర శాంతియుత నిరసన చేసి అనంతరం సిద్దిపేట కలెక్టరేట్లో ఏవో కి మెమోరండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు లింగంపల్లి యాదగిరి జక్కుల వెంకన్న జిల్లా అధ్యక్షులు కతికల ఓం ప్రకాష్ మాట్లాడుతూ పలు డిమాండ్లు నెరవేర్చాలని వారు లేనిపక్షంలో దీనిని తీవ్ర రూపం దాల్చితామని వారు హెచ్చరించారు.

డిమాండ్స్:షాద్ నగర్ పోలీస్ స్టేషన్ లో దొంగతనం పేరుతో దళిత మహిళపై అమానుషంగా దాడి చేసిన డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ రామిరెడ్డిని సర్వీస్ నుండి తొలగించాలి.అదే విధంగా ఈ ఘటన కు కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం నైతిక భాధ్యత వహించాలి.కేవలం సస్పెండ్ చేసి, అటాచ్ చేస్తే భాధిత మహిళకు న్యాయం చేసినట్టు కాదు. భాధితురాలు ఎస్సీ కాబట్టి అతని పై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలి. మహిళా యొక్క ఆత్మగౌరవం కి భంగం కలిగించి అవమాన పరిచి చిత్రహింస లు పెట్టాడు కాబట్టి ఆయన పై అట్టెంప్ట్ మర్డర్ కేసు మరియు మహిళా రక్షణ కోసం ఏర్పాటు చేసిన చట్టాల ప్రకారం కేసు నమోదు చేయాలి.బాధిత దళిత మహిళ కు ప్రభుత్వం వెంటనే 25 లక్షల నష్ట పరిహారం చెల్లించాలి.ఓ పోలీస్ అధికారి భాధిత మహిళను హింసిస్తే మరో పోలీస్ అధికారి ఎంక్వరీ చేయడం వలన పరదర్శకత లోపిస్తుంది కాబట్టి నిస్పాక్షపాతంగా విచారణ జరుగలంటే హై కోర్ట్ సిట్టింగ్ న్యాయమూర్తి చే విచారణ జరుపలి. ఈ సందర్భంగా వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఈర్ల మల్లేశం ముదిరాజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి



ఇనగందుల శంకర్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కొండనోళ్ళ నరేష్, సిద్దిపేట అసెంబ్లీ అధ్యక్షుడు పుల్లూరు ఉమేశ్, హుస్నాబాద్ అసెంబ్లీ అధ్యక్షుడు వేల్పుల రాజు, గజ్వేల్ కోశాధికారి కనక ప్రసాద్, గజ్జాల తిరుపతి, బీవీఎఫ్ నాగరాజు, రాజు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# స్వచ్ఛదనం పచ్చదనంలో భాగంగా ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటిన సిబ్బంది

**అక్షర విజేత సిద్దిపేట :** స్వచ్ఛదనం పచ్చదనంలో కార్యక్రమంలో భాగంగా సిద్దిపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటిన ఏఎస్ఐ ఉమేష్, మరియు సిబ్బంది పర్యావరణ పరిరక్షణలో భాగంగా సమతుల్యమైన వాతావరణం గురించి పోలీస్ స్టేషన్ ఆవరణ ఒక ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉండడానికి మొక్కలు నాటడం జరిగిందని తెలిపారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించుకుంటామని తెలిపారు.





# పదోన్నతులు మరింత బాధ్యతను పెంచుతాయి

-పదోన్నతులు జీవన శైలిని మార్చే విధంగా ఉత్సాహాన్ని కలిగిస్తాయి.

-నిజాయితీగా ప్రజలకు సేవలు అందించాలి.



**అక్షర విజేత సిద్దిపేట:** పదోన్నతులు పొందిన ఇద్దరు ఏఎస్ఐలు మర్యాదపూర్వకంగా పోలీస్ కమిషనర్ ని కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు, ప్రమోషన్ పొందిన ఏఎస్ఐలను అభినందించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ శాఖలో పదోన్నతులు మరింత బాధ్యతను పెంచుతాయని అన్నారు, పదోన్నతులు పొందిన పోలీస్ సిబ్బంది రెట్టింపు ఉత్సాహంతో ప్రజలకు సేవలు అందించాలని కోరారు. పోలీసు శాఖలో క్రమశిక్షణతో బాధ్యతగా విధుల పట్ల నిబద్ధతతో వ్యవహరించే ప్రతి ఒక్కరికీ తగిన గుర్తింపు, గౌరవ మర్యాదలు లభిస్తాయని తెలియజేశారు, హెడ్ కానిస్టేబుల్ నుండి ఏఎస్ఐ గా ప్రమోషన్ రావడంతో సిబ్బంది ఆనందం వ్యక్తం చేసి ఉన్నత అధికారులకు ధన్యవాదలు తెలిపినారు.

# పి ఎం జి యువసేన సభ్యులు ఆర్ వెంకటేశ్వర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన!

## మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా!!



**అక్షర విజేత, శివంపేట. :** శివంపేట మండల పబ్బమహేష్ గుప్తయువసేన సభ్యులు, మాజీ గ్రామ పంచాయతీ పాలకవర్గం ఉపసర్పంచ్ రాజి పేట పద్మ వెంకటేశ్వర్ జన్మదినం సందర్భంగా శివంపేట మండల ఆపద్బాంధవుడు, సంఘ సేవకులు మాజీజెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా రాజిపేట వెంకటేశ్వర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరంమాజీ జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త మాట్లాడుతూ ఆ భగవంతుని దయవల్ల నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని మాజీ జెడ్పిటిసి పబ్బ మహేషగుప్తా అన్నారు. ఈ కార్యక్రమంలో పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు, శివంపేట గ్రామపంచాయతీ మాజీ పాలకవర్గం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కాగజ్ నగర్ లో పంచాయతీ కార్మికుల ధర్నా



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** కాగజ్ నగర్ గ్రామ పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేసి కనీస వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్, వర్కర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో కాగజ్ నగర్ ఎంపీడీవో ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, విధి నిర్వహణలో మరణించిన సిబ్బంది కుటుంబానికి రూ.10 లక్షల పరిహారం ఇవ్వాలని కోరారు.

# వేదా పాఠశాలలో ప్రపంచ అబాకస్ దినోత్సవం



**అక్షర విజేత చిలకలూరిపేట :** చిలకలూరిపేట స్థానిక వేద స్కూల్లో ప్రపంచ అబాకస్ దినోత్సవాన్ని ఈరోజు అనగా 8 -8 -2024 వ తేది అనగా గురువారము అత్యంత శోభాయ మానంగా, ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమంలో విద్యార్థులు వారి వారి ప్రతిభను అనుసరించి అబాకస్ ప్రాబ్లమ్స్ చక్కగా నేర్చుకొని వాటిని వినియోగించుకున్నారు .ఈ సందర్భంగా అబాకస్ అధ్యాపకులు విద్యార్థులకు సులభరీతిలో గణిత శాస్త్రాన్ని ఏ విధంగా మనం చేయవచ్చు ఉదాహరణతో తెలియజేశారు . అబాకస్ లో నిష్ణాతులైన ఉపాధ్యాయులచే ప్రత్యేకమైన క్లాసులు నిర్వహించి మ్యాథమెటిక్స్ ట్రిక్స్ నేర్పడం జరిగింది .ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల డైరెక్టర్ శ్రీ గిరి పెర్సీ స్వరూప విద్యార్థులలో అభినందించారు .అలాగే పాఠశాల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ సత్య దీప్తి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ గణితశాస్త్రము లో సులభముగా జవాబును రాబట్టుట అనేది అబాకస్ లో ఉన్నటువంటి రహస్యం వీటిని క్రమ పద్ధతిలో నేర్చుకున్నట్లయితే గణిత శాస్త్రంలో గొప్పగా రాణించవచ్చు అని తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ టియా పాఠశాల ఆపరేషన్ డైరెక్టర్ జోసఫ్ కోఆర్డినేటర్ జోసెఫ్ మరియు టీనా అబాకస్ అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# సీఈఐఆర్ టెక్నాలజీ తో 04 సెల్ ఫోన్లు స్వాధీనం



**అక్షర విజేత సిద్దిపేట** : సిద్దిపేట వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో మార్కెట్లో తదితర ప్రాంతాల్లో పోయిన 04 సెల్ ఫోన్ లను సీఈఐఆర్ టెక్నాలజీ ద్వారా గుర్తించి స్వాధీనం చేసుకుని సంబంధిత బాధితులకు అప్పగించిన వన్ టౌన్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ బాబు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ లక్ష్మీ బాబు మాట్లాడుతూ సెల్ ఫోన్ ఎక్కడైనా పడిపోయిన, ఎవ్వరైనా దొంగలించకపోయినా వెంటనే సీఈఐఆర్ డాటా నమోదు చేయాలి, ఫోన్ రికవరీ చేసే అవకాశం ఎక్కువగా ఉంటుంది ఈ అవకాశం సెల్ఫోన్ పోగొట్టుకున్న ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు. సెల్ఫోన్ అప్పగించిన తర్వాత బాధితులు పోయిందనుకున్న ఫోన్ దొరికినందుకు ఆనందం వ్యక్తం చేసి పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమం



**అక్షర విజేత :జడ్చర్ల :** మిడ్జిల్ మండల కేంద్రము లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్ధులకు పచ్చ దనం, స్వచ్ఛ ధనం కార్యక్రమం నిర్వహించి విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. గ్రామాల్లో నీటి నిల్వలు అధికంగా ఉన్న చోటు గుర్తించి ఆయిల్ బాల్స్ వేయండం ఎస్సీ హాస్టల్వస్సుల హాస్టల్ కేజీబీవి పాఠశాల తనికి చెసి విద్యర్టులతో కలసి బోజనము చేయడం జరిగింది . కార్యక్రమంలో వైద్య అధికారి శివకాంత్ ఎంపిడిఓ గీతాంజలి జగదీశ్ ప్రసాద్ సునందా సంపత్ కుమార్ దేవయ్య జంగయ్య గీతా రాజేష్ తిరుపతి ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్త వహించాలి

## హెల్త్ సూపర్వైజర్ రాణి



**అక్షర విజేత, కొండమల్లేపల్లి.** : కొండమల్లేపల్లి మండల పరిధిలోని రాముని గుండ్ల తండాలో హెల్త్ సూపర్ వైజర్ రాణి ఆధ్వర్యంలో తండా వాసులకు పరిసరాల పరిశుభ్రత గురించి మరియు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. మురికి నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని లేకపోతే నీరు నిల్వ ఉండి దోమల వ్యాప్తి ఎక్కువ అయ్యి డెంగ్యూ మలేరియా లాంటి రోగాలతో ఇబ్బందులు పడే అవకాశం ఉందని తెలిపారు.. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ రాణి,ఎంఎల్ఎచ్ పి డా. శివకుమార్ ఏఎన్ ఎం సునీత,పద్మ ఆశా వర్కర్ రౌజి, తండా వాసులు పాల్గొనటం జరిగింది.

# ఎంపీపీ స్పెషల్ స్కూల్లో మేనేజ్మెంట్ ఎన్నిక



**అక్షర విజేత, గోపాలపురం :** గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం దేవరపల్లి ఎం.పి. పి. ఎస్, స్పెషల్, పాఠశాల నందు స్కూలు మేనేజ్మెంట్ ఎన్నిక ప్రశాం తంగా జరిగినది. ఈ ఎన్నికలలో చైర్మన్ గ బొడ్డు నాగార్జున, వైస్ చైర్మన్ గా చిడిపి శ్వేత ను ఎన్నుకొనుట జరిగినది. ఎస్.ఎం. సి.కన్వీనర్ గా పాఠశాల ప్రధానోపాధ్యా యులు ఆర్. రామకృష్ణ వ్యవహరించారు, .ఉపాధ్యాయులు పి.శ్రీనివాస్, ఎం. నిరంజన్ కుమార్. కె. వెంకటరావు లు ఎన్నిక ప్రశాంతంగా నిర్వహించుటకు సహకరించారు. ఎన్నికైన స్కూల్ మేనేజ్మెంట్ చైర్మన్, చైర్మన్లను పలువురు అభినందించారు.

# ఆరోగ్యం, పరిశుభ్రం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

## -సిడిఏంఏ అడిషనల్ డైరెక్టర్ శ్యామ్సన్





**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** విద్యార్థుల ఆరోగ్యం పరిశుభ్రత పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సిడిఏంఏ అడిషనల్ డైరెక్టర్ శ్యామ్సన్ అన్నారు. స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గురువారం సిడిఏంఏ అడిషనల్ డైరెక్టర్ శ్యామ్సన్ తో కలిసి వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగులపల్లి మంజుల రమేష్ వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని 15వ వార్డు సంఘం లక్ష్మీబాయి పాఠశాలలో నిర్వహించిన స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని... విద్యార్థుల ఆరోగ్యం పరిసరాల పరిశుభ్రత పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. అలాగే కుక్కల బెడదపై ప్రత్యేక దృష్టి పెట్టాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్, స్థానిక నాయకులు వెంకట్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది, ప్రిన్సిపల్ వేణుగోపాల్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బుద్ధదేవ్ భట్టాచార్య మృతి పట్ల సీపీఐ(ఎం) సంతాపం

- బుద్ధదేవ్ భట్టాచార్య మృతి భారత కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు
- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బీరం మల్లేశం
- సిపిఎం సంగారెడ్డి జిల్లా కమిటీ అధ్వర్యంలో బుద్ధదేవ్ భట్టాచార్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన నాయకులు, కార్యకర్తలు



**అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** సీపీఐ(ఎం) పొలిట్బ్యూరో మాజీ సభ్యుడు, పశ్చిమబెంగాల్ మాజీ ముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచార్య (80) మృతి పట్ల సీపీఐ(ఎం) సంగారెడ్డి జిల్లా కమిటీ సంతాపం ప్రకటించింది. గురువారం సంగారెడ్డి కేవల్ కిషన్ భవన్లో ఆయన చిత్రపటానికి పార్టీ జిల్లా కమిటీ అధ్వర్యంలో పూల మాలలు వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా బీరం మల్లేశం మాట్లాడుతూ బుద్ధదేవ్ భట్టాచార్య మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరనిలోటని అన్నారు. ఆయన యువకుడిగా ఉన్నప్పటి నుంచి కమ్యూనిస్టు ఉద్యమంలో కీలకపాత్ర పోషించారని తెలిపారు. సుదీర్ఘకాలంపాటు మంత్రిగా పనిచేశారని గుర్తు చేశారు. 2000 నుంచి 2011 వరకు ముఖ్యమంత్రిగా పశ్చిమబెంగాల్ రాష్ట్రానికి సేవలందించారని వివరించారు. ఆ రాష్ట్ర అభివృద్ధి కోసం విశేష కృషి చేశారని అన్నారు. యువతకు ఉపాధి అవకాశాలను కల్పించాడానికి, పరిశ్రమలను నెలకొల్పడానికి క్రియాశీలకపాత్ర పోషించారని తెలిపారు. ఆయన మరణానికి శ్రద్ధాంజలి ఘటిస్తున్నామని చెప్పారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కె. రాజయ్య, సాయిలు, జిల్లా కమిటీ సభ్యులు నర్సింలు, రేవంత్ కుమార్, అఫీస్ కార్యదర్శి పి. కృష్ణ, నాయకులు కృష్ణ, ప్రవీణ్, బాలరాజు, సాయిలు పాల్గొని బుద్ధదేవ్ భట్టాచార్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

# రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు డి.ఎ ప్రకటించాలి పి.ఆర్.సి అమలు చేయాలి

## -టీఎస్ యుటిఎఫ్ నాయకులు



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యుటిఎఫ్) వికారాబాద్ మండల సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా గురువారం మండల పరిధిలోని వివిధ పాఠశాలలు ఎంపీపీస్ సర్పంపల్లి, ద్యాచారం, ఐనపూర్, గొట్టిముక్ల, మద్గుల్ చిట్యంపల్లి,వెంకటాపూర్ తండా, జడ్పీహెచ్ఎస్ శివారెడ్డి పేట్, కొత్రేపల్లి, జెడ్పి హెచ్ ఎస్ సిద్దులూర్ పాఠశాలలను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ వికారాబా జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ. రాములు టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు బాబురావు లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇవ్వాల్సిన డియర్ నెస్ అలవెన్స్ (డి. ఎ) 5 పెండింగ్లో ఉన్నాయనీ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు వెంటనే డి.ఏ ప్రకటించాలని, అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర రెండవ పిఆర్సి కమిటీ నివేదికపై ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో చర్చలు జరపి 30 శాతం ఫిట్మెంట్ తో అమలు చేయాలని, చాలా రోజులుగా పెండింగ్ లో ఉన్న జిపిఎఫ్, టిఎస్జిఎల్ఐ, ఇతర బిల్స్ వెంటనే మంజూరు చేయాలని లిఫ్ట్ ఓవర్ వేకెన్సీ జి హెచ్ ఎం పోస్టింగ్స్ ఇవ్వాలి, బదిలీలలో సాంకేతిక సమస్యల వల్ల ఇబ్బంది జరిగిన ఉపాధ్యాయులకు న్యాయం చెయ్యాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ వికారాబాద్ మండల అధ్యక్షులు వినోద్ కుమార్ జిల్లా కమిటీ సభ్యులు తిరుపతి వికారాబాద్ మండల కమిటీ సభ్యులు రాజేష్ , తదితరులు పాల్గొన్నారు.

# రాడార్ స్టేషన్ నిర్వహణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి

## - జిల్లా అడిషనల్ కలెక్టర్ కు వినతి పత్రం పలువురు నేతలు



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** రాడార్ స్టేషన్ నిర్వహణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని వికారాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పి ఓ డబ్ల్యు జిల్లా కన్వీనర్ వై గీత, ఏ ఐ కె ఎమ్ ఎస్ జిల్లా కార్యదర్శి మల్లేష్ మాట్లాడుతూ, వికారాబాద్ జిల్లా పూడూరు మండలం దామగుండం అడవిలో 2900 ఎకరాల భూమిని రాడార్ స్టేషన్ వి ఎల్ ఎఫ్ నిర్మాణానికి కేటాయించడం జరిగిందని, ఈ అడవిలో 12 లక్షల చెట్లను తొలగించడానికి జరుగుతున్న ప్రయత్నాలు వెంటనే రద్దు చేయాలని అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో భాగంగా చెట్లను నాటాలని పిలుపునివ్వడం సంతోషకరం కానీ ప్రాజెక్టుల పేరుతో అనేక ఔషధ గుణాలు కలిగిన 12 లక్షల చెట్లను తొలగించడం కోసం తీసుకున్న నిర్ణయం చాలా బాధాకరం అని తమ ఆవేదనను వ్యక్తం చేశారు. అదేవిధంగా వీఎల్ఎఫ్ వల్ల 60 నుండి 70 కిలోమీటర్ల దూరంలో రేడియేషన్ ప్రభావం ఉండటం చేత వికారాబాద్ జిల్లా భవిష్యత్తు ప్రమాదంలో పడనుందని అన్నారు. ఈ ప్రాంతంలో నేవీ రాడార్ స్టేషన్ కోసం ప్రభుత్వం ఇప్పటివరకు ఇచ్చినటువంటి అనుమతులను అన్నిటిని రద్దు చేసి దామగుండం అడవిని కాపాడగలరని తెలియజేశారు ఈ కార్యక్రమంలో దామగుండం అడవి నివాసి సత్యానంద స్వామి, ఏ ఐ కె ఎమ్ ఎస్ నాయకులు రాములు, పి డి ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్, పి ఓ డబ్ల్యు నాయకులు ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

# మల్టీపర్పస్ వద్దు రెగ్యులర్ ముద్దు

**-సఫాయి బందులో పాల్గొన్న కార్మికులు**

**-ప్రభుత్వమే జి పి కార్మికులకునేరుగా వేతనాలివ్వాలి**

**-అమ్ముల బాల్ నర్సయ్య**



**అక్షర విజేత కొండపాక :** గ్రామ పంచాయతీలలో వివిధ విభాగాలలో రాష్ట్రవ్యాప్తంగా కార్మికులకు పెట్టిన మల్టీ పర్పస్ అనే విధానం వద్దని,కేవలం రెగ్యులర్ ముద్దని సీఐటీయు జిల్లా కమిటీ సభ్యులు అమ్ముల బాల్ నర్సయ్య అన్నారు.గురువారం రోజున ఒక్క రోజు సపాయి బంద్ సందర్భంగ తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ & ఎంప్లాయీస్ యూనియన్ పిలుపు మేరకు సీఐటీయు ఆధ్వర్యంలో మండల పరిధిలోని కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న అమ్ముల బాలనర్సయ్య మాట్లాడుతూ గతంలో కార్మికులు ఎవరి పనులు వారికే ఉండేదని బి.ఆర్.ఎస్.అధికారంలోకి వచ్చాక అట్టి విధానాన్ని తొలగించి మల్టీ పర్పస్ అనేది తీసుకొచ్చిందని దీంతో శానిటేషన్ కార్మికులతో బలవంతంగా గ్రామ పంచాయతీ ట్రాక్టర్ లు నడిపించగా బోల్తాలు పడి కార్మికులు మరణించారని అట్టి కార్మికుల కుటుంబాలకు ఎటువంటి పరిహారం కానీ న్యాయం జరగలేదని.నాటి పాలకులు చేయలేదని కాంగ్రెస్ అధికారంలోకి వస్తే న్యాయం చేస్తామని చెప్పి నేటికీ న్యాయం చేయలేదని అన్నారు.ప్రభుత్వమే నేరుగా వేతనాలు కార్మికుల అకౌంట్లలో వేయాలని డిమాండ్ చేశారు. మరణించిన ప్రతి కుటుంబానికి రూ 10 లక్షల నష్టపరిహారాన్ని ప్రభుత్వం ఇవ్వాలన్నారు.కారో బార్ లను,బిల్ కలక్టర్ లను జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా ప్రమోషన్ లు ఇవ్వాలని,వారసత్వ ఉద్యోగ అవకాశాలు కల్పించాలని,పి.ఎఫ్.,ఈఎస్ఐ,సౌకర్యాలు కల్పించాలని,రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, 2011 జనాభా ప్రకారం కాకుండా ప్రస్తుత జనాభా అవసరాల ప్రతిపాదికన ప్రస్తుతం పని చేస్తున్న వారందరికీ వేతనాలు ఇవ్వాలని అన్నారు.ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు.వైరల్ జ్వరాలతో ఇంటికే పరిమితమైన కార్మికులకు ఖర్చులు ప్రభుత్వమే భరించాలని కోరారు.పని చేస్తున్న వారందరినీ తీర్మనాలతో సంబంధం లేకుండా పర్మినెంట్ చేయాలని,అనారోగ్య బాధితులకు తక్షణ సాయం కింద పది వేల రూపాయలు ఇవ్వాలని,పౌష్టికాహారం అందించాలని కార్మికులకు ఇవ్వవలసినటువంటి పనిముట్లు గాని శుభ్రత పరిశుభ్రత విషయంలో వేయవలసిన సభ్యులు నూనెలు సరుకులు బ్లౌజులు ఇతర వస్తువులు కూడా ఇచ్చే పరిస్థితిలో ఈ ప్రభుత్వం లేదని వెంటనే అవన్నీ అమలు చేయాలని డిమాండ్ చేశారు కోరుతూ నేడు సఫాయి బంద్ జరిగిందని తెలిపారు ఇంతటితో ఈ పోరాటం ఆగదని సమస్యలు పరిష్కారం అయ్యేవరకు నిరసన కార్యక్రమాలు చేపట్టవలసిన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు బర్మ కొమురయ్య,మండల అధ్యక్ష,కార్యదర్శులు పల్లే శ్రీనివాసు,జాలిగామ ప్రభాకర్, కుకునూరు పల్లి మండల అధ్యక్ష కార్యదర్శులు భోగి సాయికుమార్ ఫోటోల నరహరి గడ్డల మల్లవ్వ దున్నమనేమ్మ గొడుగు నారాయణ నవీన్ కిష్టయ్య ముత్తయ్య వెంకటమ్మ లక్ష్మి రవి కొండపాక కుకునూరుపల్లి మండలాల కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేటలో స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమం

**-మురుగునీటి నాళాలలో ఆయిల్ బాల్స్ వేసిన బల్దియా అధ్యక్షురాలు.**

**-చెట్లను పెంచు..ఆక్సిజన్ పంచు.**

**-సేవ్ ట్రీస్...సేవ్ లైఫ్.**






**అక్షర విజేత సిద్దిపేట :** స్వచ్ఛదనం- పచ్చదనం నాల్గవరోజు కార్యక్రమంలో భాగంగా గురువారం రోజు సిద్దిపేట పట్టణ 6వ,9వ,26వ,27వ వార్డులలో చేపట్టినటువంటి కార్యక్రమంలో మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ ప్రేరణ, మున్సిపల్ వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు,స్థానిక వార్డు కౌన్సిలర్లు వడ్లకొండ సాయికుమార్,కెమ్మసారం ప్రవీణ్, సద్దినాగరాజు రెడ్డి,పసకుల సతీష్ తో కలిసి పాల్గొన్న సిద్దిపేట మున్సిపల్ చైర్పర్సన్ కడవేరుగు మంజుల రాజనర్సు. వార్డులలో పర్యటిస్తూ ఇంటికి కలియతిరుగుతూ చెత్తను మూడు రకాలుగా తడి, పొడి, హానికరమైన చెత్తగా వేరుచేసి కేవలం మున్సిపల్ వాహనాలకు మాత్రమే అందించాలని సూచించారు.పట్టణ ప్రజలు ఎల్లప్పుడూ తమ చుట్టూ ఉండే పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు.వార్డులో ఓపెన్ ప్లాట్ లలో,విద్యుత్ తీగల క్రింద పెరిగినటువంటి చెట్లను వెంటనే ట్రిమ్మింగ్ చేపించాలని అధికారులకు సూచించారు.వార్డులో దోమల పిచికారి చేపించారు.

వార్డులలో కలియతురుగుతూ నీరు ఎక్కువ రోజులు నిల్వ ఉన్నటువంటి గోళాలలో ఉన్నటువంటి నీటిని తొలగించారు. 26వ వార్డులో మురుగు ప్రవహించే నాళా ఇబ్బందిగా ఉందని స్థానిక వార్డు కౌన్సిలర్ చైర్పర్సన్ దృష్టికి తీసుకరగా వెంటనే సంబంధిత మున్సిపల్ ఏ.ఈ ని,సానిటరీ ఇన్స్పెక్టర్ ని చర్యలు చేపట్టాలని సూచించారు. 26 వ వార్డులో ఉన్నటువంటి శివరదా వాటర్ ప్లాంట్ ను పరిశీలిస్తూ రోజుకు ఎన్ని లీటర్లు అమ్ముతున్నారని, ఎన్ని రోజులకు ఒకసారి వాటర్ ట్యాంక్ ను శుభ్రం చేస్తున్నారని, బయటకు వచ్చినటువంటి నీటిని రోడ్డు మీదకి రానివద్దని చెప్పారు. నీటిని ఎప్పటికప్పుడు పరిశీలించాలని యజమానికి సూచించారు.

27వ వార్డులో కలియతురుగుతూ ఇంటింటికి దోమల పిచికారి చేపించారు.ఎక్కువ రోజులు నీరు నిల్వ చేస్తే లార్వా వృద్ధి చెంది ప్రజలు మలేరియా-డెంగ్యూ వంటి వ్యాధుల బారిన పడతారని సూచించారు. అనారోగ్యాలకు దూరంగా ఉండే విదంగా ప్రజలకు పలు సూచనలు తెలియజేసారు. ప్రజలు సిజనల్ వ్యాధుల బారిన పడకుండా ప్రతిరోజు తప్పకుండా గోరువెచ్చని నీటిని త్రాగలని సూచించారు. వార్డులో కలియతిరుగుతున్న క్రమంలో ఐలయ్య, శ్రీనివాస్ గార్ల బర్ల కొట్టాన్ని పరిశీలించారు. బర్లకొట్టం అపరిశుభ్రంగా ఉండడంతో వారిని పిలిచి సున్నితంగా మందలించారు. సముదా యాల మధ్యలో బర్లకొట్టం ఉందని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండే విదంగా చూసుకోవాలని సూచించారు.చుట్టూ ప్రక్కల ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకోవాలని సూచించారు.వెంటనే మొరం లేదా మట్టిని పోసి చదును చేపించుకోవలని సూచించారు.ఏబీసి సెంటర్ ను సందర్శించిన మున్సిపల్ చైర్పర్సన్ పట్టణ 6వ వార్డులోని ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ను మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ ప్రేరణ,మున్సిపల్ వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు,స్థానిక వార్డు కౌన్సిలర్ వడ్లకొండ సాయికుమార్ తో కలిసి సందర్శించిన బల్దియా అధ్యక్షురాలు కడవేరుగు మంజుల రాజనర్సు . ఈ సందర్భంగా ఏబీసి సెంటర్లో కలియతిరుగుతూ కుక్కలకు నిర్వహించే ఆపరేషన్ థియేటర్, వాటి సంరక్షణ గదులను క్షుణ్ణంగా పరిశీలించారు.ఏబీసి సెంటర్లో ఇప్పటివరకు ఎన్ని కుక్కలకు ఆపరేషన్లు,వాటి నిర్వహణ,సంరక్షణ గూర్చి సంబందిత అధికారిని అడిగి తెలుసుకున్నారు.ఏబిసి సెంటర్ లో సూచిక బోర్డు లు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రక్కనే ఉన్నటువంటి వెటర్నరి విద్యార్థులతో కాసేపు మాట్లాడిన మున్సిపల్ చైర్పర్సన్.తొమ్మదవ వార్డులో ఆయిల్ బాల్స్ వేసిన మున్సిపల్ చైర్పర్సన్.

స్వచ్ఛదనం- పచ్చదనం నాల్గవరోజు కార్యక్రమంలో భాగంగా పట్టణ తొమ్మదవ వార్డులో స్థానిక వార్డు కౌన్సిలర్ పసకుల సతీష్ తో కలిసి వార్డులో కలియతిరుగుతూ మురుగునీరు ప్రవహించే నాళాలలో దోమలను అరికట్టే విదంగా ఆయిల్ బాల్స్ లను వేశారు. వార్డులో రోడ్లకు ఇరువైపులా పెరిగినటువంటి పిచ్చిగడ్డిని తొలగించాలని సంబంధిత సానిటరీ అధికారులకు,సిబ్బందికి సూచించారు.

వార్డు పర్యటనలో భాగంగా ఇందిరానగర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కుక్కల బెడద కార్యక్రమం పట్ల అవగాహన కల్పించారు. విద్యార్థులు ప్లాస్టిక్ ను వినియోగించడం పట్ల వచ్చే అనారోగ్యాలు, స్టీల్ బ్యాంక్ ఉపయోగం, చెట్లను పెంచడం ద్వారా వచ్చే లాభాలను వివరించారు. పిల్లలు తమ పుట్టినరోజు,తమ తమ తల్లిదండ్రుల పెళ్లిరోజులకు తప్పనిసరిగా మొక్కలు నాటలని మున్సిపల్ చైర్పర్సన్ మంజుల రాజనర్సు విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా చెట్లను పెంచు..ఆక్సిజన్ పంచులి ,సేవ్ ట్రిస్...సేవ్ లైఫ్ విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ కడవేరుగు రాజనర్సు,కౌన్సిలర్ విటోభ,బంధారం రాజు, బిఆర్ఎస్ నాయకులు కిట్టు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దు**

**-అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మవద్దు**

**- విద్యార్థి దశలో క్రమశిక్షణ చాలా ముఖ్యం**

**- ఇష్టపడి చదివి మీరు ఎంచుకున్న గోల్ రీచ్ కావాలి**

**- చేర్యాల సీఐ ఎల్. శ్రీను**






**అక్షర విజేత, కొమురవెల్లి:** కొమురవెల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీ టీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీ టీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి, ర్యాగింగ్, ఇవిటీజింగ్, పోక్సో, షీ టీమ్స్, యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు, నూతన చట్టాల గురించి, అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్, మాటలు నమ్మవద్దు, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుంది, మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం మహిళల భద్రత మా ముఖ్య బాద్యత. చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దు అన్నారు, ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని తెలిపారు. డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువు కోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని, సామాజిక రుగ్మతల గురించి సెల్ఫోన్ కు ఎంత దూరం ఉంటే అంత మంచిది సెల్ ఫోన్ వల్ల ఎంత మంచి ఉందో అంత చెడు ఉంది దానికి అలవాటు పడి బానిసలు కావద్దు విద్యార్థి దశ చాలా కీలక కష్టపడే తత్వం కష్టపడి చదువుకోవడం చాలా ముఖ్యమని మహిళలను ఎవరైనా వేధింపులకు గురి చేస్తే అవహేళనగా మాట్లాడిన వెంటనే డయల్ 100 లేదా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ షీటీమ్ నెంబర్ 8712667434 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. నూతన చట్టాల గురించి నూతన చట్టాలలో మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమురవెల్లి ఏఎస్ఐ రమణమూర్తి, ఇన్చార్జ్ హెడ్మాస్టర్ కే తిరుపతిరెడ్డి, హుస్నాబాద్ షీటీమ్ బృందం సదయ్య, హెడ్ కానిస్టేబుల్, మహిళా కానిస్టేబుళ్లు స్వప్న, ప్రశాంతి, కానిస్టేబుళ్లు కృష్ణ, శివకుమార్ పాల్గొన్నారు.

# కొమురవెల్లి ఎమ్మార్వో చేతివాటం

**-ఇంటి స్థలాలకు కేటాయించిన భూమిని ఇతరులకు పట్టా చేసిన వైనం**



**అక్షర విజేత, కొమురవెల్లి:** సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలం పోసాన్పల్లి గ్రామం గంగపుత్ర కుల సభ్యుల యొక్క ఆస్తి 192 సర్వే నంబర్లోని భూమిని ప్రభుత్వానికి ఇంటి స్థలాల కొరకు ఇచ్చిన సర్వే నెంబరు 192/ఎ/1 నుండి కొంత స్థలాన్ని ధరణి కరప్షన్ ద్వారా కొంతమంది రైతులకు పట్టా చేయించడం జరిగింది. పేదల ఇడ్ల స్థలాలను అక్రమంగా ఇతరులకు హక్కు కల్పించడం జరిగింది. కావున ఎమ్మార్వో పై వెంటనే చర్య తీసుకొని న్యాయం చేయాలని కోరుచున్నాము. ఇట్టి భూమి నీ జూలై 4 2024 రోజున ఎమ్మార్వో కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది కానీ మేము ఇచ్చిన గత వినతి పత్రం భూమి ఎవరికి పట్టా చేయవద్దని తెలిపారు. కానీ జూలై 6 2024 రోజున వీరి కనకయ్య నుండి కందూరి ఐలయ్యకు 10 గుంటలు భూమిని, జూలై 16 2024వ రోజున ఈర బిక్షపతి నుండి కందూరి ఐలయ్యకు 20 గుంటల భూమిని, జూలై 6 2024 నాడు ఈరీ బీరయ్య నుండి కందురి ఐలయ్యకు 10 గుంటలు భూమిని మొత్తం ఒక ఎకరం భూమిని మార్పిడి చేసినారు. గతంలో మేము అనేక సార్లు వినతి పత్రం ఎమ్మార్వో కు ఇచ్చినాము అయినను ఇట్టి భూమిని మార్పిడి చేసినారు. ప్రభుత్వము ఇంటి స్థలాలకు ఇచ్చిన భూమిని సంరక్షించాలని గ్రామస్తులు కోరారు.

# ఘనంగా అక్షయ స్కూల్లో వరల్డ్ అబాకస్ డే వేడుకలు



**అక్షర విజేత,చొప్పదండి:** చొప్పదండిమండలంలోని ఆర్న కొండ అక్షయ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో గురువారం వరల్డ్ అబాకస్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అక్షయ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ తమ్మడి కనుకరాజు మాట్లాడుతూ విద్యార్థులతో ఏకాగ్రత, ఆలోచన పరిధిని పెరగడానికి అబాకస్ ఎంతగానో దోహదపడుతుందన్నారు. అబాకస్ నేర్చుకోవడం ద్వారా గణిత శాస్త్రంలో మరింత రాణించ వచ్చునని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో అక్షయ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీమతి, ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా నివాళులు అర్పించిన గ్రామ ప్రజలు



**అక్షర విజేత కృష్ణ :** కృష్ణ మండల పరిధిలో కున్సి గ్రామంలో ఇటీవలే మరణించిన జైన మత గురువు శ్రీ విజయ్ రాజ్ తిలక్ 102 పర్వదినాన్ని గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు గ్రామంలో జైన మత దేవాలయాన్ని నిర్మించి ఎంతో ఆధ్యాత్మికతతో నడిచిన ఆయన భౌతికంగా దూరం అయ్యారని శిష్యుడు బాల్ రాజ్ తిలక్ గారు ఆవేదను వ్యక్తం చేశారు, విజయ్ రాజ్ తిలక్ గారు నడిచిన బాటలో అందరూ నడిచి ఆయన ఆశలను కొనసాగించాలని కోరారు ఇట్టి కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువకులు,మహిళలకు,పాల్గొని విజయ్ రాజ్ తిలక్ గారికి నివాళ్ళు అర్పించారు.

# బుద్ధారం గండినీ టూరిజం హబ్ గా మార్చుకుందాం

**-ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషనల్ హబ్ ఏర్పాటుకు పూర్తయిన సర్వేలు. -ఎమ్మెల్యే మేఘా రెడ్డి.**



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** రానున్న కాలంలో వనపర్తి నియోజకవర్గంలోని గోపాల్పేట మండలం బుద్ధారం గండి ప్రాంతాన్ని టూరిజం హబ్ గా మార్చుకుందామని... ఇప్పటికే బుద్ధారం గండిలో ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషనల్ హబ్ ఏర్పాటు కోసం భూ సర్వే పూర్తయిందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు గురువారం గండి ఆంజనేయ స్వామి ఆలయ కమిటీ ప్రమాణస్వీకార కార్యక్రమానికి హాజరైన ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపిన అనంతరం కమిటీ సభ్యులకు శాలువాలు పూలమాలలతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ గండి ఆంజనేయస్వామి ఆలయం రానున్న కాలంలో టూరిజం హబ్ గా మారబోతుందని అందుకు పర్యాటక శాఖ నుంచి ఇప్పటికే రెండు కోట్ల రూపాయలకు ప్రతిపాదనలు త్వరలోనే హరిత హోటల్ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం ఉంటుందని ఆయన పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యే గారిని వేదమంత్రాలతో ఆశీర్వదించారు కార్యక్రమంలో గోపాల్పేట రేవెల్లి మండలలా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మంద సత్య శీల రెడ్డి, రేవల్లి మండల అధ్యక్షులు పర్వతాలు, తిరుమల్ యాదవ్, మెడికల్ రాజు, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్ గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నర్సాపూర్ సాయి బాబా గుడిలో అన్నదాన కార్యక్రమం



**అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** గురువారం నాడు నర్సాపూర్ సాయి బాబా గుడిలో అన్నదాన కార్యక్రమం జరిగింది. దాతలు నగేష్, లక్ష్మి, కవిత తదితర భక్తుల 6,500 రూపాయల విరాళం ఇచ్చి అన్నదానం చేయడం జరిగింది. ఇంతకు ముందు ఎన్నోసార్లు కూడా అన్నదాన కార్యక్రమం చేశారు. ప్రతి గురువారం నాడు ఏదో ఒక ధాత అన్నదానం కార్యక్రమం చేద్దాం అనుకునే వాళ్ళు వచ్చి వాళ్ళ సొంత డబ్బుల ఖర్చు పెట్టిన సరే లేదా గుడి ఆలయ కమిటీకి 6500 చెల్లిస్తే వాళ్ల పేరు మీద అన్నదాన కార్యక్రమం చేస్తామని గుడి నిర్వాహకులు తెలిపారు.



# బంగారు గొలుసును చోరీ చేసిన చైన్ స్నాచర్



**అక్షర విజేత, మోర్తాడ్ :** మోర్తాడ్ మండలం వడ్యాట్ గ్రామంలోనీ మండల పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు తొగిటి శ్రావణి పాఠశాలలో విధులు ముగించుకొని బుధవారం రోజు సాయంత్రం నాలుగు గంటలకు వడ్యాట్ నుండి మోర్తాడ్ గ్రామంలోకి రాగానే ఒక గుర్తు తెలియని వ్యక్తి బైక్ పై ముఖానికి మాస్క్ దరించి ఆమె మెడలో ఉన్న తులం బంగారు గొలుసు లాక్కొని పారిపోయాడని బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంబించమని మోర్తాడ్ ఎస్ఐ అనిల్ కుమార్ తెలిపినారు.

# అరగంట పరిసరాల పరిశుభ్రతకు కేటాయించండి

**-జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి. :** ప్రతి శుక్రవారం ఒక అరగంట పరిసరాల పరిశుభ్రతకు కేటాయించి ఆరోగ్యంగా జీవించండి అని జిల్లాలో దోమల నివారణ కొరకు ప్రతి శుక్రవారం డ్రై డే కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అందులో భాగంగా ప్రతి ఇంట్లో తమ పరిసరాల్లో నిలువ నీరు లేకుండా చూసుకుంటే ఆరోగ్యంగా జీవించవచ్చని జిల్లా కలెక్టర్ సూచించారు. స్వచ్ఛదనం పచ్చదనం లో భాగంగా గురువారం ఆరోగ్య సంరక్షణ దినోత్సవం గా పాటిస్తూ స్థానిక మహిళా సమాఖ్య భవనంలో మహిళా సమాఖ్య సభ్యులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ సోమవారం నుండి ప్రారంభమైన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం రేపు డ్రై డే వరకు నడుస్తుందన్నారు. నిలువ నీటిలో డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా కారకులైన దోమలు గుడ్లు పెట్టీ వ్యాప్తి చెందుతాయని వాటిని నివారించడానికి పరిసరాల్లో నిలువ నీరు లేకుండా చూసుకోవడం ఒక్కటే మార్గమని తెలిపారు. అందువల్ల ప్రతి శుక్రవారం ప్రతి ఒక్కరూ డ్రై డే లో భాగస్వాములై నిలువ నీటిని శుభ్రం చేసుకునే విధంగ మహిళా సంఘాల సభ్యులు చొరవ తీసుకోవాలని కోరారు.

అదేవిధంగా ప్రతి ఇంట్లో కనీసం ఒక మొక్క నాటి వాటిని సంరక్షించే విధంగా అవగాహన కల్పించాలి. తమ ఇళ్ళలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను వాడకుండా అవగాహన కల్పించాలని, కూరగాయలకు ఎంటి నుంచి సంచి తీసుకువెళ్లడం, ప్లాస్టిక్ బాటిల్, గ్లాసులు వాడకపోవడం పై అవగాహన కల్పించాలన్నారు. శ్రమదానం ద్వారా తమ కాలని, వార్డుల్లో ఉండే ప్రభుత్వ భవనాల పరిసరాల్లో చెత్త, పిచ్చి మొక్కలను తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

జిల్లాలో మహిళా సంఘాలకు విశేష ప్రాముఖ్యత ఉందనీ దాదాపు లక్షల మంది మహిళలు మహిళా సంఘాల్లో ఉంటారు. అందువల్ల మహిళా సమాఖ్య సభ్యులు ప్రతి మహిళ సంఘం సభ్యులకు అవగాహన కల్పించాలని సూచించారు.కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత గంగ్వార్ మాట్లాడుతూ దోమల వల్ల ప్రాణాంతక డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా వంటి ప్రాణాంతక అంటు వ్యాధులు ప్రబలుతాయని అన్నారు. ప్రభుత్వం ద్వారా నిర్వహిస్తున్న డ్రై డే కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పి సి. ఈ. ఓ యాదయ్య, పి.డి. డి.ఆర్డీఓ ఉమాదేవి, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి జయచంద్ర మోహన్, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్యమ్మ, డా. సాయినాథ్ రెడ్డి, మండలం నుండి ముగ్గురు చొప్పున మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వీధి కుక్కల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి

**-జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి. :** వనపర్తి పట్టణంలోని నాగవరం శివారు ఉరగుట్ట వద్ద కొత్తగా నిర్మితమైన జంతు జనన నియంత్రణ కేంద్రాన్ని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ తో కలిసి పరిశీలించారు. జిల్లాలో వీధి కుక్కల సంతతిని తగ్గించడానికి రోజుకు కనీసం 10 కుక్కలకు జనన నియంత్రణ శస్త్ర చికిత్సలు నిర్వహించాలని సూచించారు. జిల్లాలోని నలుమూలల నుండి వీధి కుక్కలను తీసుకు వచ్చి సురక్షితమైన పద్ధతిలో శస్త్ర చికిత్సలు నిర్వహించేందుకు ఎనిమల్ వెల్ఫేర్ కేర్ సెంటర్ ఏజెన్సీతో ఒప్పందం చేసుకోవడం జరిగింది. శస్త్ర చికిత్సలు నిర్వహించేందుకు అవసరమైన సదుపాయాలు, సిబ్బందిని సమకూర్చుకోవాలని మున్సిపల్ కమిషనర్, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారిని సూచించారు.

శస్త్ర చికిత్స అనంతరం వారం రోజులు అక్కడే వాటి ఆరోగ్య సంరక్షణ చేసేవిధంగా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు.శస్త్ర చికిత్సలు ఈ రోజు నుండి ప్రారంభించాలసి సూచించారు.డంపింగ్ యార్డులో నిర్మించిన సెగ్రిగేషన్ షెడ్ ను వినియోగంలోకి తీసుకురావాలి సెగ్రిగేషన్ షెడ్ ను తక్షణమే వినియోగంలోకి తీసుకురావాలని, తడి చెత్త, పొడి చెత్త ను వేరు చేసి ప్లాస్టిక్ ను అమ్మేయడంతో పాటు తడి చెత్త నుండి సేంద్రియ ఎరువులు తయారు చేయాలని సూచించారు. మున్సిపాలిటీ నుండి రోజుకు ఉత్పత్తి అయ్యే చెత్త ఎంత, ఎన్ని క్వింటాళ్ల చెత్తను సేకరిస్తున్నారు అనే పూర్తి వివరాలు ఇవ్వాల్సిందిగా ఆదేశించారు.అదేవిధంగా బయో మైనింగ్ ను త్వరగా ప్రారంభించాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, జెడ్పి సీఈవో యాదయ్య, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి వెంకటేశ్వర్లు, శానిటరీ ఇన్స్పెక్టర్ ఉమామహేశ్వర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# ఎవరైనా ర్యాగింగ్కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటాం

**- తోటి విద్యార్థులను ఇబ్బందులకు గురి చేయొద్దు.**

**- ర్యాగింగ్ చేయడం నేరం.**

**- ర్యాగింగ్ లాంటి అసాంఘిక చర్యకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవు**

**- డివి శ్రీనివాసరావు ఐపిఎస్, ఎస్పి కొమురం భీం అసిఫాబాద్ జిల్లా.**



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:** విద్యార్థులు ర్యాగింగ్ చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని వారి పైన చట్ట ప్రకారం కేస్ బుక్ చేయడం జరుగుతుందని అందువల్ల వారు భవిష్యత్తులో ఎలాంటి ప్రభుత్వ ఉద్యోగాన్ని పొందడానికి కూడా అనర్హులు అయ్యే అవకాశం ఉందని జిల్లా ఎస్పి డివి శ్రీనివాసరావు ఐపిఎస్ గారు ప్రకటనలో తెలిపినారు ఇది అత్యంత అమానుష చర్యని తోటి విద్యార్థులతో అసభ్యంగా ప్రవర్తించడం వారిని ఇబ్బందులకు గురి చేయడం మంచి విద్యార్థి లక్ష్యం కాదు అని తెలిపినారు ర్యాగింగ్ చేయడం నేరమని ఎవరైనా ర్యాగింగ్కు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందనీ హెచ్చరించారు విద్యార్థులు సీనియర్స్ జూనియర్స్ అనేది తేడా లేకుండా స్నేహపూర్వకంగా కలిసి మెలిసి విద్యనభ్యసించాలని ఎస్పి కోరారు ర్యాగింగ్ లాంటి కేసుల్లో ఇరుకుంటే వారి బంగారు భవిష్యత్తు కోల్పోతారు వ్యసనాలకు బానిసై విద్యార్థులు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని కోరారు విద్యార్థులు మొదట తాము చదువుకోవడానికి కళాశాలలకు వస్తున్నామని విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు సరదాలకు వెళ్ళి కష్టాలను కొని తెచ్చుకోవద్దని తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు సీనియర్ విద్యార్థులు ఆదేశించినప్పటికీ జూనియర్ విద్యార్థులు తమ ఇష్టానికి వ్యతిరేకంగా ఏదైనా చేయడం మానుకోవాలి విద్య సంస్థల యజమానులకు పిర్యాదు చేయాలని అన్నారు ర్యాగింగ్ ఈవ్ టీజింగ్ చేస్తూ దోషులుగా నిలవద్దని కోరారు ర్యాగింగ్ కు పాల్పడే వారి వివరాలను డయల్ 100 కు తెలియజేసి పోలీసు సహాయం పొందవచ్చు అన్నారు విద్యా సంవత్సరం ప్రారం భమైందని అన్ని విద్యాసంస్థల్లో యాంటీ ర్యాగింగ్ అవగాహన సదస్సులు నిర్వహించాలని యాంటీ ర్యాగింగ్ కమిటీలు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులను సిబ్బందిని ఆదేశించడం జరిగినదని తెలిపినారు యాజమాన్యాలు విద్యార్థుల అలవాట్లను, నడవడికను గమనించాలని తెలిపినారు ర్యాగింగ్ చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవు పిల్లలు తల్లిదండ్రులు మంచి పేరుప్రతిష్టలను తేవాలి అని కోరారు.

# పాతూరు గ్రామాన్ని సందర్శించిన మార్కుక్ ఎస్ఐ దామోదర్

### -ప్రజల రక్షణ మరియు సెన్సాఫ్ సెక్యూరిటీ గురించి సీసీ కెమెరాలు చాలా ముఖ్యం



**అక్షర విజేత గజ్వేల్ :(మర్కుక్ ) :** సీసీ కెమెరాల ఏర్పాటుకు పోలీస్ శాఖకుప్రజలు సహకరించాలి. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలిగంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దు అని ఎస్ఐ దామోదర్ అన్నారు.ఈ సందర్భంగా ఎస్ఐ దామోదర్ మాట్లాడుతూపోలీస్ కమిషనర్ ఆదేశానుసారం గ్రామాలను సందర్శించడం జరుగుతుందన్నారు.గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి ఆరా తీయడం జరుగుతుందన్నారు. ప్రజల రక్షణ సెన్సాఫ్ సెక్యూరిటీ గురించి సీసీ కెమెరాలు చాలా ముఖ్యమని 24 గంటలు పనిచేస్తాయని సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామ ప్రజలు పెద్దలు వ్యాపారస్తులు ప్రజాప్రతినిధులు సహకరించాలని సూచించారు. గ్రామ ప్రధాన కూడలిలో మరియు ఎగ్జిట్ ఎంట్రీ పాయింట్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం చాలా ముఖ్యమని తెలిపారు. గతంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ప్రకృతి వైపరీత్యాల వల్ల పనిచేయడం లేదని తెలిపారు. గ్రామంలో ఉన్న యువకులు ఏం చేస్తున్నారు అనేది తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలన్నారు.

యువకులు గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల బారిన పడకుండా చూసుకోవలసిన బాధ్యత తల్లిదండ్రులకు ఉంటుందని తెలిపారు. యువకులు ఏదైనా మత్తు పదార్థాలు సేవిస్తున్నారని తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని వారిని పిలిచి కౌన్సెలింగ్ నిర్వహిస్తామని తెలిపారు. ప్రభుత్వం నిషేధించిన గుడుంబా నాటు సారాయి తయారు చేయవద్దని సూచించారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని బ్యాంకు అధికారులమురుణమాఫీ అయిందని కేవైసీ అప్డేట్ చేయాలని కారణాలతో సైబర్ నేరగాళ్లు ఫోన్ చేస్తారు, ఎవ్వరు కూడా బ్యాంకు వివరాలు మీ పర్సనల్ డాటా ను షేర్ చేయవద్దని సూచించారు. రుణమాఫీ విషయంలో ఏదైనా సమస్య ఉంటే నేరుగా బ్యాంకు వెళ్లి బ్యాంకు అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు. ఆన్లైన్ మోసాల బారిన ఎవరు కూడా పడవద్దని తెలిపారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే 1930 సైబర్ సెల్ జాతీయ హెల్ప్ లైన్ నెంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు. గ్రామంలో ఎవరు కూడా బెల్ట్ షాప్ నడపవద్దని సూచించారు. గ్రామంలో ఎవరైనా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహించినట్లయితే మరియు ఎవరన్నా అనుమానాస్పదంగా కనిపించిన వెంటనే డయల్ 100 కు కాల్ చేయాలని సూచించారు.ప్రజల సమస్యలు తీర్చడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవల అందిస్తామని తెలిపారు. ప్రజల ధన మాన ప్రాణ రక్షణకు డిపార్ట్మెంట్ ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.

# కేవీబీపురం కేజీబీవీలో రాజకీయ రగడ

### - సభ్యులు ఎన్నుకున్న అభ్యర్థిని కాదని టీడీపీ వారికి ఛైర్మెన్ పదవి

### - ఎస్ ఓ రాజకీయాలు చేస్తున్నారని మండిపడుతున్న తల్లీ తండ్రులు

### - భద్రతా ఆదేశాలకు తూట్లు



**అక్షర విజేత కేవీబీపురం:** కేవీబీపురం కేజీబీవీలో జరిగి న ఎస్ఎంసి కమిటీ ఎన్నికల్లో రాజకీయ రగడ రాజుకుంది.క మిటీ సభ్యులు ఎన్నుకున్న చై ర్మెన్ ని కాదని టీడీపీ నేతలు చెప్పిన వారికీ పాఠశాల ఎస్ ఓ ఛైర్మెన్ పదవి కట్టబెట్టారని కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లీ తండ్రులు ఆరోపనలు గు ప్పించారు.ఎస్ఓరాజకీయాలు చేస్తున్నారని అదే రీతిలో మం డిపడ్డారు.ఈ క్రమంలో కేజీబీ వీ వద్ద గురువారం తీవ్ర ఉద్రిక్త త చోటు చేసుకుంది.

వివరాల్లోకి వెళితే... గురువారం నాడు పాఠశాలలో జరిగిన ఎస్ఎంసి కమిటీ చైర్మ న్ పదవికి జరిగిన ఎన్నికల్లో పాఠశాల ఎస్ఓ సుకన్య డోల్ల తనం కనభరిచారు.పద్ధతి ప్ర కారం జరిగిన ఎన్నికల్లో కమి టీ సభ్యులు అందరూ ఎస్ ఎ న్ కండ్రిగకు చెందిన మహిళ ను ఛైర్మెన్ గా ఎన్నుకున్నారు. అయితే సభ్యులు ఎన్నుకున్న వారిని కాదని, టీడీపీ నేతలు చెప్పిన వారికి ఎస్ఓ చైర్మన్ ప దవి కట్టబెట్టారని సభ్యులు ఆ రోపిస్తున్నారు.భోజనం సమ యానికి ఎన్నికలు ముగియ డంతో భోజన విరామం తరు వాత చైర్మన్ ప్రమాణ స్వీకా రం ఉంటుందని కమిటీ సభ్యులతొ పాటు,ఎన్నుకోబడిన మ హిళను కూడా బయటికి పం పారు.తిరిగి 2.30 కు కార్యక్ర మం ప్రారంభించి మళ్ళీచైర్మన్ ను ఎన్నుకోవాలని ఎస్ఓ సూ చించారు. దీంతో అందరూ కం గుతిన్నారు.అదేంటని ప్రసించ గా పొంతన లేని సమాధానం చెప్పడంతో సభ్యులు ఆగ్రహా నికి గురై,కార్యక్రమాన్ని బహి ష్కరించారు.కోరం లేకపోయి నా సభ్యులకు సంభందం లేక పోయినా అయినా వారికి తో చిన వారిని కేజీబీవీ చైర్మన్ గా ఎన్నుకున్నట్లు ఆమోద ముద్ర వేశారు. రెండో సారి ఎన్నిక కా బడిన వారిని స్థానిక టీడీపీ నే తలు దగ్గరుండి ప్రమాణ స్వీ కారం చేయించడం విమర్శల కుఆజ్యంపొసేలాచేసింది.ధీంతో ఎస్ఓ సుఖన్య తన బాధ్య తలను టీడీపీ నేతల వద్ద తా కట్టు పెట్టి పాఠశాల విషయాల ను రాజకీయం చేస్తున్నారని తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతు న్నాయి.

#### బయట పడ్డ భద్రతా లోపం

కేవీబీపురం కేజీబీలో ప్రస్తుత పరిస్థితులు ప్రభుత్వ ఆదేశాల కే కాకుండా,భద్రతా ప్రమాణా లకు కూడా వ్యతిరేకంగా ఉ న్నాయ్.బాలికలు చదుతున్న కేజీబీవీ ప్రాంగణంలో విద్యార్థు ల బంధువులు మగవారు అ యితే ఉపాధ్యాయుల అను మతితో పాఠశాల ఆవరణం లోకి వెళ్ళాల్సి ఉంది.ఇందుకు గాను కేజీబీవీలల్లో బద్రతను బలపరుస్తూ కేంద్ర,రాష్ట్ర ప్రభు త్వాలు జీఓ నుకూడాఇచ్చిం ది.అన్నీ కేజీబీవీల్లో ఈ పద్ధతి ని తప్పక పాటిస్తారు.కానీ కే వీబీపురం కేజీబీవీలో భద్రతా లోపం కొట్టొచ్చినట్టు కనబడు తుంది.బద్రతా ఆదేశాలను అ ధికారులు తుంగలో తొక్కి పా ఠశాల ఆవరణంలో యువకు లను యాద్దెచ్చగా తిరగనిస్తు న్నారు.భాధితుల నుండి వీడి యో రికార్డ్ చేస్తున్న మీడియా కెమెరాలకు కేజీబీవీ లోపలి నుండి ఒక యువకుడు బయ టకు రావడం,అతని వెనుక మరో నాలుగురు వ్యక్తులు బ యటికి వస్తున్న దృశ్యాలు రి కార్డ్ అయ్యాయి.దీంతోఅక్కడే ఉన్న విద్యార్థినుల తల్లీతండ్రులుతీవ్రఆగ్రహానికిగురైయ్యారు.దీనిపై ఎస్ఓ ను వివరణ కోర గా ఎవరూ ఏంటనేది విచారి స్తామని తెలిపారు.మరి కొంద రు కమిటీ సమావేశానికి వచ్చి న వారని వివరణ ఇచ్చారు.

#### పర్యవేక్షనా లోపమే అతి పెద్ద లోపం

కేవీబీపురం కేజీబీవీపై జిల్లా అధికారుల పర్యవేక్షణ కరు వైంది.ఈ లోపం కారణంగానే పాఠశాలలో ఆహార,పరిశుభ్ర త,భద్రతా లోపం కొట్టొచ్చిన ట్టు కనబడుతుంది. ఇప్పటి కైనా సంభందిత అధికారులు కేజీబీవీ పై ప్రత్యేక నిగా పెట్టి భద్రతా చర్యలు తీసుకోవాల ని విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** సీఎం రిలీఫ్ ఫండ్ రూ. 52 లక్షల 32 వేల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు పంపిణీ చేశారు. కాగజ్ నగర్ పట్టణంలోని సర్ సిల్క్ ఎమ్మెల్యే నివాసంలో గురువారం 178 మంది రోగులకు సంబంధించిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. ఎక్కడా అవినీతికి ఆస్కారం లేకుండా పారదర్శకంగా చెక్కుల పంపిణీ జరుగుతుందని, ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు.

# ప్రతి వ్యాపారస్తులు శిక్షణ ధృవపత్రాలు తప్పనిసరిగా పొంది ఉండాలి




**అక్షర విజేత, మోర్తాడ్ :** వ్యాపారస్తులు శిక్షణ ధృవపత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండాలని శిక్షకులు సంజయ్ మధుకర్ కాలే, యశోద దేవి లు అన్నారు. గురువారం రోజు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్ లో ఎఫ్.ఎస్.ఎస్.ఏ.ఐ అథారిటీ శిక్షకులు బేసిక్ రిటైల్ కోర్స్ పై, సంజయ్ మధుకర్ కాలే, క్యాటరింగ్ పై యశోద దేవి శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిటైల్ వ్యాపారస్తులు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, సామాన్లు ఎలా భద్రపరుచుకోవాలి, ప్రతి వస్తువుపై ఎక్స్పైర్ డేట్ చూసుకోవాలని, అమ్మకం దారులు ప్రతి ఒక్కరు ఫాస్టక్ శిక్షణ పొంది ఉండాలని, నాణ్యత కలిగిన ఆహారం పదార్థాలను అందించాలని ఫాస్టక్ శిక్షణ సందర్భంగా 300 వ్యాపారస్తులకు శిక్షణ ఇచ్చారు. ప్రతి మండలంలో ఒక ఎగ్జిక్యూటివ్ కు వ్యాపారస్తులు సహకరించాలని సింధుజోస్ తెలిపారు. ఆహార ఉత్పత్తుల తయారీదారులు, అమ్మకం చేసేవారు ప్రతి ఒక్కరూ ఫాస్టక్ శిక్షణ సర్టిఫికెట్ పొంది, ఫుడ్ సేఫ్టీ స్టాండర్డ్ యాక్ట్ 2006 ఎస్ఈసి (3) యాక్టు ప్రకారం ఫాస్టక్ సర్టిఫికెట్ పొంది ఉండాలన్నారు. అదేవిధంగా తెలంగాణ కోఆర్డినేటర్ మాలతి, తెలంగాణ టీం కోఆర్డినేటర్ మామిడాల మనోహర్, తెలంగాణ టీం హెడ్ పాపాగోని వినోద్ కుమార్ గౌడ్ లు మాట్లాడుతూ, అన్ని మండలాల ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్ లు పాల్గొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ప్రతిభ చాటిన వారికి సన్మానాలు, సత్కారాలు, బహుమానాలు అందించినట్లు తెలిపారు.

# కుక్కల బెడద నివారణపై చర్యలు చేపట్టిన అధికారులు



**అక్షరవిజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గం ముప్కాల్ మండలంలోని కొత్తపల్లి, వేంపల్లి, నాగంపేట్, నల్లూరు, వెంచీరాల, రేంజర్ల, గ్రామాలతో పాటు ముప్కాల్ మండల కేంద్రంలో సైతం స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమాన్ని గురువారం ఆయా గ్రామాలలో మండల కేంద్రంలో గల ప్రభుత్వ కార్యాలయాల్లో మొక్కలను నాటడమే కాకుండా, పిచ్చి మొక్కలను తొలగించి, పరిశుభ్రత కార్యక్రమాల ను నిర్వహించడం జరిగిందని మండల ఎంపీడీవో ముజాఫూర్ ఉద్దీన్, ఎం.పీ.ఓ. గౌస్ మొహిద్దిన్ లు గురువారం తెలిపారు. అంతేకాకుండా ఆయా గ్రామాలలో జ్వరాల బారిన గురైన సర్వే సైతం పరిశీలించడం జరిగిందన్నారు. గ్రామాలలో కుక్కల బెడద నివారణ పై చర్యలు చేపట్టి, సంరక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, పారిశుద్ధ కార్మికులు, ఉపాధి హామీ కూలీలు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆశ వర్కర్ల పనితీరుపై పరిశీలించిన ఎంపీడీవో, కార్యదర్శి



**అక్షర విజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన మోర్తాడ్ ప్రజల ఆరోగ్యంపై సర్వే నిర్వహిస్తున్న అంగన్వాడి కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్ల పనితీరును మోర్తాడ్ ఎంపీడీవో తిరుమల, మోర్తాడ్ గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ పరిశీలించారు. జ్వరాల బారిన గురైన వారి సంఖ్య సర్వే సక్రమంగా చేయాలని, జ్వరాల బారిన గురైన వారిని వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించి చికిత్స చేయించాలని, మోర్తాడ్ ఎంపీడీవో తిరుమల సూచించారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను అందజేసిన అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు



**అక్షర విజేత గద్వాల్ బ్యూరో :** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం రాజోలి మండల కేంద్రంలోని రాజోలి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 98 మంది లబ్ధిదారులకు గురువారం9,811,368/- రూపాయల కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అల్లంపూర్ ఎమ్మెల్యే విజేయుడు అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు, నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# బాలికల ఉన్నత పాఠశాలకు సౌండ్ సిస్టం అందజేసిన వ్యాపారవేత్త



**అక్షర విజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన మోర్తాడ్ లోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలకు 30 వేల రూపాయల సౌండ్ సిస్టం ను వేల్పుల విజయ్ అనే వ్యాపారవేత్త గురువారం రోజున అందజేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ తెలిపారు. ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న మనోజ్ రెడ్డి మిత్రులైన హైదరాబాద్ వాస్తవ్యులు, వ్యాపారవేత్త వేల్పుల విజయ్ హౌజా సౌండ్ సిస్టంను పాఠశాలకు అందజేయడం పట్ల, వేల్పుల విజయ్కు, ఆయన మిత్రుడు మనోజ్ రెడ్డికి, ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ తో పాటు, ఉపాధ్యాయుల బృందం అశోక్, వినోద్, దీపిక, ఎం.రవీందర్, పి.మాలతి, కే.అనిత, వి.పద్మ, మౌనేశ్వరి, రాము, ఫిజికల్ డైరెక్టర్ శ్యామ్, విద్యార్థినిలు కృతజ్ఞతలు తెలియజేశారు.

# గద్వాల మండలం నూతన ఎం ఆర్ ఓ ని కలిసిన పి డి ఎస్ యు గంజిపేట రాజు మిత్ర బృందం



**అక్షర విజేత గద్వాల్ టౌన్ :** గద్వాల పట్టణ కేంద్రంలోని ఎం ఆర్ ఓ కార్యాలయం యందు గద్వాల మండలనికి కొత్తగా నియమించబడి,పదవి భాధ్యతలు స్వీకరించినందుకు ఎం ఆర్ ఓ కే.కరుణాకర్ ని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలుపుతూ పులమొక్కను ఇచ్చి అభినందించిన పి డి ఎస్ యు గంజిపేట రాజు బృందం ఈ సందర్భంగా గంజిపేట రాజు మాట్లాడుతూ.జోగులాంబ గద్వాల జిల్లా.గద్వాల మండలంలోని పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు అకడమిక్ ప్రారంభం అయినందునా కళాశాలలో, పాఠశాలల్లో,హాస్టల్స్ లో, గురుకులలలో,యూనివర్సిటీ లలో చేరుటకు వివిధ సర్టిఫికెట్స్ తో పాటు,కుల ధ్రువీకరణ, ఆదాయ ధ్రువీకరణ, ఓబీసీ తదితర ధ్రువీకరణ పత్రాలు అందజేసి సీట్ కన్ఫామేషన్ చేసుకోవాల్సి ఉంటుంది.అందుకు గాను గద్వాల మండలంలోని పేద విద్యార్థులు తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్న వారి దరఖాస్తులు పెండింగ్ లొన ఉండకుండగా తోరగా పరిష్కరించాలని కోరారుమరియు పేద ప్రజలు ఏ సమస్య పైన వచ్చిన తోరగా పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ శివ కుమార్ మరియు,చంద్ పాషా,అకేపోగు రాజు,మురళీ,రంజిత్, కళ్యాణ్,ప్రభాకర్,మనోహర్, తదితరులు.

# నిజమైన లబ్దిదారులకే టిడ్కో ఇళ్ల హక్కుపత్రాలు జారీ

## మంత్రి నారాయణ, ఎమ్మెల్యే ప్రత్తిపాటి

### -చిలకలూరిపేటలో అన్న క్యాంటీన్, టిడ్కో ఇళ్లు పరిశీలించిన నారాయణ, ప్రత్తిపాటి



**అక్షర విజేత చిలకలూరిపేట :** టిడ్కో ఇళ్ల విషయంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని, సకల వసతులతో టిడ్కో ఇళ్లు పూర్తి చేస్తామని, వాటిల్లో నిజమైన లబ్ధిదారులకు మాత్రమే హక్కు పత్రాలు జారీ చేస్తామని తెలిపారు రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి నారాయణ, మాజీమంత్రి, చిలకలూరిపేట తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు గేటెడ్ కమ్యునిటీల స్థాయిలో టిడ్కో ఇళ్ల ప్రాంగణాలు అభివృద్ధి చేస్తున్నామని, మార్చి చివరి నాటికి అన్ని హంగులతో వాటిని లబ్ధిదారులకు అందిస్తామని వారిద్దరు వెల్లడించారు. గురువారం చిలకలూరిపేటలో అన్న క్యాంటీన్ భవనం, టిడ్కో గృహ సముదాయాన్ని మంత్రి నారాయణ, స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పరిశీలించారు. తొలుత చిలకలూరిపేట ఎన్ఆర్టీ సెంటర్లోని అన్న క్యాంటీన్ భవనాన్ని పరిశీలించారు. పనుల పురోగతి, వసతులపై అధికారులతో మాట్లాడారు. అనంతరం టిడ్కో గృహ సముదాయంలో ఇళ్లను పరిశీలించారు. అందులో నివసిస్తున్న లబ్ధిదారులతో మాట్లాడారు. చిలకలూరిపేట నుంచి టిడ్కో గృహ సముదాయం, కమ్మవారిపాలెం మీదుగా నరసరావుపేట వెళ్లేందుకు ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్సును నారాయణ, ప్రత్తిపాటి పుల్లారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి నారాయణ ఆగస్టు 15న ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా 100 అన్న క్యాంటీన్లను పునఃప్రారంభిస్తున్నట్లు తెలిపారు. మిగిలిన 103 క్యాంటీన్లను ఈ నెలాఖరులోగా అందుబాటులోకి తెస్తామన్నారు. అందులో భాగంగా చిలక లూరిపేటలోని 3 అన్న క్యాంటీన్ భవనాల్లో చక్కగా పనులన్నీ పూర్తి చేశారని.. అధికారులను అభినందించారు. అలానే చిలకలూరిపేటలో పేదలు ఉన్నారని ఆనాడు మంత్రిగా ఉన్న ప్రత్తిపాటి పుల్లారావు కోరడంతో 5 వేల టిడ్కో ఇళ్లు మంజూరు చేశామని, షీర్‌వాల్ టెక్నాలజీతో నిర్మాణం చేపట్టామని తెలిపారు. సాధారణం కంటే చదరపు అడుగుకు 100-200 రూపాయల ఎక్కువ ఖర్చు అయినా ఎక్కువకాలం దృఢంగా ఉండాలనే ఆ టెక్నాలజీని ఎంచుకున్నామని.. దానికి కూడా పేర్లు పెట్టిన అదే వైకాపా నేతలు గడిచిన అయిదేళ్లలో పేదలకు ఇళ్ల నిర్మాణం విషయంలో ఏం చేశారో దేశం మొత్తం చూసిందని ఎద్దేవా చేశారు మంత్రి నారాయణ. పైగా నాటి తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే తలపెట్టిన ఇళ్ల నిర్మాణం మొత్తాన్ని నిర్వీర్యం చేశారని ధ్వజమెత్తారు. వైసీపీ ప్రభుత్వంలో కొన్నిచోట్ల 4 గోడలు కట్టి స్లాబులు వేశారని, మనిషి పడుకోవడానికి కూడా సరిపోవని వైసీపీ ఎమ్మెల్యేనే కామెంట్ చేశారన్నారు. ఇప్పుడు తిరిగి తెలుగుదేశం ప్రభుత్వం రావడంతో పేదలకు ఆత్మగౌరవంతో ఉండేలా సకల వసతులతో టిడ్కో ఇళ్లు పూర్తిచేసి అందించే అవకాశం లభించిందన్నారు. చిలకలూరిపేట టిడ్కో గృహ సముదాయానికి పాఠశాల, ఆస్పత్రి, కమ్యూనిటీ హాల్ కావాలని ప్రత్తిపాటి కోరారని, ఈ మూడింటిని మంజూరు చేశానన్నారు. మార్చి నెలాఖరులోగా వాటన్నింటినీ పూర్తి చేస్తామని చెప్పారు. ఈరోజు నుంచే రోడ్లను శుభ్రం చేయడం, నీటిని సరఫరా చేయడం, వీధి దీపాలను నిర్వహించడం చేయాలని మున్సిపల్ కమిషనర్‌కు ఆదేశించామన్నారు. దీన్ని మంచి గేటెడ్ కమ్యూనిటీగా తీర్చిదిద్ది అన్ని సౌకర్యాలు, వసతులు కల్పిస్తామన్నారు. వాస్తవానికి తాము 300 చదరపు అడుగులకు ప్రణాళిక తయారు చేశామని, అయితే కొంతమంది 300 అడుగుల్లో బెడ్‌రూమ్ చిన్నది వస్తుందని తమ దృష్టికి తీసుకొచ్చారని, కొంచెం బెడ్‌రూమ్ పెద్దది కట్టండి.. మేము డబ్బులు కట్టుకుంటామని కోరారని, వారి కోరిక మేరకు 360 చదరపు అడుగులు పెట్టామన్నారు.



డబుల్ బెడ్‌రూమ్ ఇవ్వమని.. అందుకే అయ్యే డబ్బులను తాము కట్టుకుంటామని కొంతమంది కోరారని.. ఆ విధంగానే కట్టామన్నారు. 300 చ.అడుగల వారికి ఉచితంగా ఇస్తామని, 360, 430 చదరపు అడుగుల బెడ్‌రూమ్‌లను వారి కోరిక మేరకే కట్టామని, అందుకయ్యే డబ్బులను కట్టుకోక తప్పదన్నారు. అనంతరం మాట్లాడిన మాజీమంత్రి ప్రత్తిపాటి టిడ్కో ఇళ్ల గృహసముదాయంలో నివసిస్తున్న వారికి ఇవాళ ఒక పండగ దినమని, మంత్రి నారాయణ వరాలు కురిపించారన్నారు. ఆస్పత్రి, పాఠశాల, కమ్యూనిటీ హాల్.. మంజూరు చేయడంపై ధన్యవాదాలు తెలిపారు. ఆనాడు మంత్రి నారాయణ చేతుల మీదుగానే ఎలక్ట్రానిక్ డ్రా తీసి 4,512 టిడ్కో ఇళ్లను కేటాయించామన్నారు. మరో 1008 ఇళ్లు 58 శాతం పూర్తయ్యాయని, మొత్తం 5,520 ఇళ్లలో నిరుపేదలు ఉండేందుకు వీలుగా ఆనాడు నారాయణ చేతుల మీదుగా దీన్ని ప్రారంభించామన్నారు. అతి తక్కువ సమయంలో నిర్మాణం చేశామని, ఈరోజుకీ కూడా భవనాల్లో ఎక్కడా కూడా చిన్న క్రాక్ కూడా కనిపించడం లేదన్నారు. గత పాలకులు రంగులు వేసుకున్నారు. రంగులు పిచ్చి తప్ప పేదవాడి ఇంటి కల నెరవేరుద్దామనే ఆలోచన గత పాలకులకు లేదన్నారు. ఇక్కడ నివసించే వారు గర్వపడే విధంగా కొత్త నగరాన్ని అభివృద్ధి చేయబోతున్నామని వివరించారు. నిజమైన లబ్దిదారులకే ఇళ్లను కేటాయిస్తామన్నారు. ఇంటిలో ఎవరుంటే వారికే హక్కు ఇస్తామని, అమ్మినవారికే హక్కు లేదని, అద్దెకు ఇచ్చిన వారికి కూడా హక్కు లేదని, ఎవరైతే చేరిపోతారో వారికి హక్కు ఇవ్వబోతున్నామని, 300 చదరపు అడుగుల ఇళ్లను ఉచితంగా ఇస్తామన్నారు

# దేవరపల్లి ఎస్సైగా వి .సుబ్రహ్మణ్యం



**అక్షర విజేత, గోపాలపురం, :** దేవరపల్లి మండలం దేవరపల్లి పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐ గా వి .సుబ్రహ్మణ్యం గురువారం బాధ్యతలు స్వీకరించారు.ఇప్పటి వరకు తాడేపల్లిగూడెం లో ట్రాఫిక్ విభాగంలో చేసి అక్కడ విశిష్ట సేవలు అందించి . ఇటీవల బదిలీల నేపథ్యంలో దేవరపల్లి పోలీస్ స్టేషన్ కి ఎస్సైగా వచ్చారు . ఇప్పటివరకు దేవరపల్లి ఎస్సైగా విధులు నిర్వహించిన శ్రీహరి బదిలీపై కొవ్వూరు రూరల్ పోలీస్ స్టేషన్ కు బదిలీ అయ్యారు . ఈ సందర్భంగా మండలంలో పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

# అవగాహనతోనే సీజనల్ వ్యాధులు దూరం

### -నర్మెట్ట హైస్కూల్లో సిజినల్ వ్యాధుల పై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న డాక్టర్ శివ కిషోర్ రెడ్డి




ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ లింగము గౌడ్ మరియు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు

**అక్షర విజేత నంగునూరు :-** అవగాహనతోనే సీజనల్ వ్యాధులను దూరం చేయొచ్చని పల్లె దవాఖాన డాక్టర్ శివ కిషోర్ రెడ్డి అన్నారు గురువారం నంగునూరు మండలం రాజగోపాలపేట పరిదిలోని నర్మెట్ట ఆయుష్మన్ ఆరోగ్యమందిర్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్చదనం పచ్చదనం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు దోమల వల్ల వచ్చే వ్యాధుల పై పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు దోమల వల్ల డెంగ్యూ మలేరియా చికెన్ గున్యలాంటి వ్యాధి సోకె ప్రమాదం ఉందన్నారు. జ్వరాలతో బాధపడుతున్న వారికి రక్త పూతలు తీసి పరీక్షలు నిమిత్తం ల్యాబ్ పంపించడం జరిగిందన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ఆర్జీల స్వీకరణ చక్కటి వేదిక

### -ప్రజలతో మమేకమైతేనే ప్రజా సమస్యలు తెలుస్తాయి
### -జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి
### -ఎమ్మెల్యే కొణతం రామకృష్ణతో కలసి అర్జీలు స్వీకరించిన బాలాజి




**అక్షర విజేత చిలకలూరిపేట :** చిలకలూరిపేటజి పనిచేయాలన్న సంకల్పం, ప్రజలకు మంచి చేయాలన్న లక్ష్యం ఉంటే అనేక సమస్యలకు పరిష్కారం లభిస్తుందని జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కోకన్వీనర్ పెంటేల బాలాజి అన్నారు. గురువారం మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో జనసేన పార్టీ అనకాపల్లి ఎమ్మెల్యే కొణతం రామకృష్ణతో కలసి బాలాజి అర్జీల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలాజి మాట్లాడుతూ పార్టీ ఎంపీలు, ఎమ్మల్యేలు ప్రతి నెలా కనీసం రెండు రోజులపాటు పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రజలకు అందుబాటు ఉంటూ అర్జీలు స్వీకరించటం వల్ల ప్రజల సమస్యలు సత్వర పరిష్కారానికి నోచుకుంటున్నాయని వెల్లడించారు. ఇందుకు రాష్ట్ర ప్రజలు అనుభవిస్తున్న అనేక సమస్యలు నాయకుల దృష్టికి వస్తున్నాయని, తదనుగుణంగా పాలన సంస్కర్ణలకు శ్రీకారం చుట్టే అవకాశం ఉందన్నారు. ప్రజలతో మమేకం..సమస్యల పరిష్కారానికి ఒక మార్గం...

గతంలో వైసీపీ ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతనిధులు ప్రజలకు దూరంగా మసలే వారని, వారిని కలవడానికి సైతం ప్రజలు ఇబ్బందులకు గురి అయ్యేవారని వెల్లడించారు.అనేక సమస్యలకు పరిష్కారం దొరకక మధ్య వర్తులను ఆశ్రయించే వారని గుర్తు చేశారు. ప్రజలు ఎన్నుకున్న నాయకులు ప్రజలతో మమేకమై ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాల్సి ఉండగా ఇందుకు విభిన్నంగా వైసీపీ ప్రజా ప్రతినిధులు వ్యవహరించారని, అందుకే వారు ప్రజాదరణ కోల్పొయారని చెప్పారు. పార్టీ అధినేత జగన్ సైతం ప్రజలకు దూరంగా పరదాల వెనుక దాక్కుంటూ ప్రజాదరణకు దూరమయ్యారని వెల్లడించారు.ఇందుకు భిన్నంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజాప్రతినిధులు ప్రజల్లో ఉంటున్నారని ప్రజల సమస్యలపై ప్రత్యేక దృష్టి కేంద్రిక రిస్తున్నారని వెల్లడించారు. జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కూడా జనసేన కు ఎమ్మెల్యేలు, ఎంపీలు ప్రజల నుంచి అర్జీలు, పార్టీ శ్రేణుల నుంచి అభ్యర్థనలు, సూచనలు స్వీకరించాలని ఆదేశాలిచ్చారని గుర్తు చేశారు. పార్టీ ఎంపీలు, ఎమ్మల్యేలు ప్రతి నెలా కనీసం రెండు రోజులపాటు పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉండేలా ప్రణాళిక చేసుకోవాలని సూచించారని తెలిపారు. కనబడకుండా పోయిన ఆడబిడ్డను గంటల వ్యవధిలోనే ఇంటికి చేర్చాన విషయాన్ని ప్రస్తావిస్తూ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు వచ్చిన అర్జీపై స్పందించిన తీరుకు ఈ సంఘటన నిదర్శమన్నారు. ప్రజలు చెప్పే సమస్యలు, వారు ఎదుర్కొనే ఇబ్బందులు తెలుసుకుని పరిష్కరించటానికి ఇదో చక్కటి అవకాశమన్నారు.

## ధర్మసమాజ్ పార్టీ కరీంనగర్

# జిల్లా కన్వీనర్ గా తాళ్ల నరేష్



అక్షర విజేత: చిగురుమామిడి: ధర్మసమాజ్ పార్టీ కరీంనగర్ జిల్లా కన్వీనర్ గా చిగురుమామిడి మండలంలోని బొమ్మనపల్లి గ్రామానికి చెందిన తాళ్ల నరేష్ ను నియమించినట్లు ఉమ్మడి కరీంనగర్ జిల్లా రీజినల్ ఇంచార్జ్ చిలువేరు శ్రీకాంత్ తెలిపారు. గురువారం జిల్లా కార్యాలయంలో జిల్లా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా తాళ్ల నరేష్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, కాన్షిరామ్ పోరాటాన్ని కొనసాగించే ఏకైక పార్టీ ధర్మ సమాజ్ పార్టీ మాత్రమేనని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో తొంబై శాతం ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజల రాజ్యాధికారమే లక్ష్యంగా ధర్మ సమాజ్ పార్టీ పనిచేస్తుందని తెలిపారు.తన పైన నమ్మకం ఉంచి జిల్లా బాధ్యతలు అప్పగించినందుకు రాష్ట్ర అధ్యక్షులు విశారదాన్ మహారాజ్,రీజినల్ ఇంచార్జ్ చిలువేరు శ్రీకాంత్,జిల్లా కమిటీకి ధన్యవాదాలు తెలిపారు.జిల్లాలో పార్టీ బలపేతం కోసం పనిచేస్తానని తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు విద్యా కమిటీ ఎన్నికలు



అక్షర విజేత బనగానపల్లి, : నంద్యాల జిల్లా బనగానపల్లె మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు విద్యా కమిటీ ఎన్నికలను నిర్వహించడం జరిగింది. ఎక్కడ ఎటువంటి అల్లర్లు జరగకుండా ప్రశాంతంగా ఎన్నికలు ముగిశాయి. అలాగే మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఈ విద్య కమిటీ ఎన్నికలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అందులో భాగంగా బనగానపల్లె మండలంలోని యాగంటి పల్లె గ్రామంలో ఉన్న ప్రాథమిక ఉన్నత పాఠశాలకు గ్రామ పెద్దలు మరియు కమిటీ మెంబర్ల ఆమోదంతో చైర్మన్ గా విశ్వనాథరెడ్డిని ఎన్నుకోవడం జరిగింది. అలాగే ప్రాథమికోన్నత పాఠశాల నందు చైర్మన్గా బండి సుధాకర్ రెడ్డి, వైస్ చైర్మన్ గా మారం ప్రశాంతిని ఎన్నుకోవడం జరిగింది. వీరందరిచే పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా ఎన్నికైన చైర్మన్లు మాట్లాడుతూ.. మా మీద నమ్మకంతో ఈరోజు మాకు ఈ పదవి ఇచ్చినందుకు రాష్ట్ర రోడ్డు భవనాల శాఖమంత్రి బీసీ జనార్దన్ రెడ్డికి అలాగే గ్రామంలోని పెద్దలకు నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో పాఠశాలల అభివృద్ధికి అన్ని రకాలుగా సహకరిస్తూ, నిరక్షరాసులుగా ఉన్న ప్రతి విద్యార్థిని విద్యార్థులను పాఠశాలలో చేర్పించి వారికి విద్య అందించేలా కృషి చేస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచి బండి మౌళేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## టీపీసీసీ చేనేత సెల్ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన చిన్ని నాగరాజు ని సన్మానించిన జోగులాంబ గద్వాల జిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ సరిత తిరుపతయ్య , మున్సిపల్ చైర్మన్ బి ఎస్ కేశవ



అక్షర విజేత గద్వాల్ టౌన్ : ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నన్ను జిల్లా చేనేత సెల్ అధ్యక్షునిగా ఎన్నిక చేసినందుకు సరిత అమ్మకి బి యస్ కేశవన్న కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ చేనేత సమస్యలపై పార్టీ పరంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు నా వంతు సహకారం అందిస్తానని తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో వివిధ అవార్డుల కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల నాయకులు పాల్గొన్నారు

# పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత డిపిఓ దేవకీదేవి



అక్షర విజేత నంగునూరు:- నంగునూరు మండలం జేపీ తండా గ్రామాంలో స్వచ్ఛతనం- పచ్చదనం కార్యక్రమంలో భాగంగా సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం స్పెషల్ ఆఫీసర్ డిపిఓ దేవకి దేవి ప్రాథమిక పాఠశాల తనిఖీవి ద్యార్థులతో నాణ్య మైన విద్య భోజనం అందుతున్నాయని తెలుసుకోవడం జరిగింది గ్రామంలో గతంలో జరిగిన అభివృద్ధి పనులుగ్రామం చాలా బాగుందని డిపిఓ తెలిపారుహరితహారంలో నాటిన చెట్లు రోడ్డు ఇరువైపులా బాగున్నాయని తెలిపారు గ్రామ అభివృద్ధికి తన వంతు సాయం ఎల్లప్పుడూ ఉంటాయని డిపిఓ గారు తెలిపారుఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పంచాయతీ సెక్రెటరీ ప్రధానోపాధ్యాయులు వార్డ్ మెంబర్లు రైతులు యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ చేనేత రాష్ట్ర అవార్డు గ్రహీత భావండ్ల వెంకటేష్ ని సన్మానించిన



అక్షర విజేత గద్వాల టౌన్ : మాజీ జెడ్పీ చైర్ పర్సన్ గద్వాల నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సరిత తిరుపతయ్య గద్వాల మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ప్రకటించిన చేనేత రాష్ట్ర అవార్డు గద్వాల పట్టణం వేదనగర్ కి చెందిన నేతన్న బావండ్ల వెంకటేష్ కి దక్కడం సంతోషకరమని అన్నారు ఈ సందర్భంగా అవార్డు గ్రహీత బావండ్ల వెంకటేష్ ని ఘనంగా సత్కరించడం జరిగింది, అనంతరం అవార్డు గ్రహీత బావర్ల వెంకటేష్ ఈ అవార్డుకు సహకరించిన సరితమ్మ కి కేశవ్ అన్న కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ గతంలో ఎన్నో ఏళ్ల నుండి మధ్యథలర్ల వ్యవస్థ వల్ల చేనేత వృత్తిపై ఆధారపడినటువంటి కార్మికులకు ఇప్పటివరకు అవార్డు రాలేదు ఈసారి వృత్తిపై ఆధారపడినటువంటి నన్ను ఎన్నికచేయడం నాకెంతో గర్వకారణంగా ఉందని తెలియజేశారు, వారితో పాటు గద్వాల పట్టణ కౌన్సీలర్లు, మండల నాయకులు తదితరుల ఉన్నారు.

# రైతు రుణమాఫీ దేశానికే తెలంగాణ రోడ్ మోడల్..

### - ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి: రైతు రుణమాఫీ దేశానికే మన తెలంగాణ రాష్ట్రం ఒక రూల్ మోడల్ అని, రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.గురువారం భూపాలపల్లి నియోజకవర్గం మొగుళ్ళపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించారు. ముందుగా మండలంలోని ఆకినపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన పల్లె దవాఖానను ప్రారంభించారు. అనంతరం పెద్దకోమటిపల్లి



గ్రామంలో నూతనంగా నిర్మించిన పల్లె దవాఖాలను కూడా ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ములకలపల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు టై, బెల్ట్ లను అందజేశారు. అనంతరం మొగుళ్ళపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సిఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా చెక్కులను అందజేశారు. అనంతరం మొగుళ్లపల్లి మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన పిఎసిఎస్ గోదామును మరియు కార్యాలయాన్ని రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంకు(టెస్కాబ్) చైర్మన్ మార్నేని రవీందర్ రావు, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, ఇతర ముఖ్య నాయకులతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు టెంకాయ కొట్టి, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఇస్సిపేట గ్రామంలో పిఎసిఎస్ గోదామును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భారతదేశంలోనే తెలంగాణ రాష్ట్రంలో ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ దేశంలోనే నెంబర్ వన్ గా తెలంగాణ నిలిచిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ కార్యక్రమాన్ని అమలు చేసిందని అన్నారు. ధనిక రాష్ట్రాన్ని టిఆర్ఎస్ ప్రభుత్వం అప్పులు ఊబిలోకి నెట్టిందని అన్నారు. గత ప్రభుత్వంలో కెసిఆర్ రూ.7 లక్షల కోట్ల అప్పులు చేశాడని ఆరోపించారు. కష్టకాలంలో ఉండి కూడా సీఎం రేవంత్ రెడ్డి పైసా పైసా పోగేసి రైతు రుణమాఫీ చేయడానికి అహర్నిశలు కష్టపడి పని చేశారని అన్నారు.

స్వచ్ఛదనం - పచ్చదనం లో ప్రజలందరూ భాగస్వాములు కావాలి..

- రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో ఐదు రోజులపాటు ప్రజలు, అధికారులు పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మండల కేంద్రంలో నిర్వహించిన స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంకు ఛైర్మెన్ రవీందర్ రావు తో కలిసి ఎమ్మెల్యే పాల్గొని అక్కడ కొద్దిసేపు చీపురు చేతపట్టి రోడ్డుపై ఉన్న చెత్తను శుభ్రం చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. స్వచ్ఛమైన పర్యావరణాన్ని యథావిధిగా ముందు తరాలకు అందించాలని అన్నారు. పచ్చదనం పరిశుభ్రత తో గ్రామాలు విరాజిల్లినప్పుడే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని, ఆరోగ్యవంతమైన గ్రామాలను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఈ అన్ని కార్యక్రమాలలో మొగుళ్ళపల్లి మండల ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వీరనారి సావిత్రిబాయి పూలే మహిళా సంఘం జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం

### -తప్పు చేసినవారికి శిక్ష పడాలి అర్హులైన వారికి ఉపాధి అవకాశాలు కల్పించాలి.



అక్షర విజేత ఖమ్మంటౌన్ :- వీరనారి సావిత్రిబాయి పూలే మహిళా సంఘం ఆధ్వర్యంలో జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు . ఆ సంఘం జిల్లా అధ్యక్షురాలు పి.ఆర్.దేవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర నాయకురాలు సిహెచ్.కుమారి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ . మహిళలపై దాడులు ఎక్కువగా జరుగుతున్నాయి . ఇటీవలే హైదరాబాదులో షాద్నగర్ లో జరిగిన ఘటనపై స్పందించారు . దొంగతనం అనే నెపంతో విచారించకుండా భర్తని వదిలేసి భార్యని తన కొడుకుని రాత్రి 9 గంటల సమయంలో పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లి మహిళా అని చూడకుండా ఐదుగురు పోలీసులు ఆమెపై దాడులకు పాల్పడ్డారు . ఆమె ఎంతో ఏడ్చుకుంటూ వాళ్ల దగ్గర ఎంత ప్రాధేయపడిన వినకుండా ఆమెను కొట్టి సిఐ.రాంరెడ్డి బూటు కాలుతో ఆమె గుండెలపై తన్నా డమే కాకుండా ఆమె బట్టలు విప్పి ఆమెకు నిక్కర్ వేశారు . తన భర్త తన కొడుకు ముందు ఆమెని ఎంతో అవమానంతో దూషించి హింసించారు . ఆమె కాలు విరిగింది . నన్ను కొట్టకండి అని రామిరెడ్డిని. ఆమె గౌరవ మర్యాదపూర్వకంగా వేడుకుంది . అయినా కానీ ఐదుగురు పోలీసులు తన కొడుకుని కూడా దారుణంగా కొట్టారు . ఆ మహిళా నా కొడుకుని కొట్టకండి అని ఎంతో బ్రతిమలాడుకుంది . కానీ వాళ్ళు విడిచిపెట్టలేదు . పోలీసు వ్యవస్థ ఫ్రెండ్లీ పోలీస్ గా కాకుండా ఒక దోపిడీ వ్యవస్థగా మారిందని ఆరోపించారు . తక్షణమే ప్రభుత్వం వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని సిఐ.రామ్ రెడ్డి నీ వెంటనే ఉద్యోగంలో నుంచి తొలగించి మిగిలిన నలుగురు పోలీసుల్ని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు . బిఎస్ఎన్ఎల్ రాష్ట్ర నాయకులు సంఘం గౌరవ అధ్యక్షులు మంచు కిరణ్ . కుమార్ మాట్లాడుతూ....ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి . ఆ భారం మహిళలపైనే పడుతుంది . రాష్ట్రవ్యాప్తంగా చూస్తే ఒంటరి మహిళలు ఎక్కువగా ఉన్నారు . కుటుంబ భారం మొత్తం కూడా తల్లి పై నే పడుతుంది . కనుక మహిళలకు డ్వాక్రా రుణాలను మాఫీ చేసి ఉపాధి పరంగా మళ్ళీ లోన్స్ ప్రభుత్వం వారు ఇవ్వాలి . మహిళలకు పావలా వడ్డీతో రుణాలు ఇవ్వాలి . రేషన్ కార్డులు , ఇళ్ల స్థలాలు , ఇళ్ల స్థలాలు ఉన్నవారికి హౌసింగ్ పెంచిన చేయూత మరియు పింఛన్లు కూడా వెంటనే ఇవ్వాలి . తప్పు చేసినవారికి శిక్ష పడాలి అర్హులైన వారికి ఉపాధి అవకాశాలు కూడా కల్పించాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో సంఘం అడ్వకేట్ నరేంద్ర మరియు వీరనారి సావిత్రిబాయి పూలే మహిళా సంఘం జిల్లా నాయకులు సి.హెచ్.సత్యవతి , భూక్యా.మణి , టి.రమ్య , ఇ.నాగలక్ష్మి , కే.అనంతలక్ష్మి , కే.లక్ష్మి , జి.ఈశ్వరి , భవాని , లలిత , ఉమా , రిపోర్టర్ శ్రీదేవి , మట్టి ప్రసాదు తదితరులు పాల్గొన్నారు .

# ఉన్నమాట అంటే ఉలుకిపాటు ఎందుకు?

## -సర్పంచ్ ల ఫోరం మొగుళ్ళపల్లి మండల మాజీ అధ్యక్షుడు చదువు అన్నారెడ్డి



**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** కాంగ్రెస్ హయాంలో గ్రామ పంచాయతీలు పూర్తిగా తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతున్నాయని, పెండింగ్ బిల్లులు చెల్లించకపోవడంతో పారిశుద్ధ్య నిర్వహణ సైతం కష్టంగా మారిందని చెబుతుంటే రాష్ట్ర ప్రభుత్వం ఉలిక్కి పడుతున్నదని, సర్పంచులు అబద్ధం చెపుతున్నారని మంత్రులు అంటున్నారని సర్పంచుల ఫోరం మొగుళ్ళపల్లిమండల మాజీ అధ్యక్షుడు చదువు అన్నా రెడ్డి అన్నారు.

-ఏది అబద్ధం ?

ప్రభుత్వం 9వ నెలలోకి అడుగుపెడుతున్నపటికీ గ్రామ పంచాయతీలకు 9 పైసలు కూడా చెల్లించలేదు అనేది అబద్దమా? కేంద్రం నుండి ఉపాధి హామీ, హెల్త్ మిషన్ వంటి పథకాల కింద వచ్చిన 2100 కోట్ల నిధులను గ్రామాలకు ఇవ్వకుండా దారి మళ్ళించింది అబద్దమా?, 15వ ఆర్థిక సంఘం నుంచి వచ్చిన 500 కోట్ల నిధులను గ్రామ పంచాయతీలకు ఇవ్వకుండా ఆపింది అబద్దమా?, మాజీ సర్పంచ్ ల పెండింగ్ బిల్లుల కోసం ఛలో సచివాలయం పిలుపు నిస్తే వారిని పోలీస్ స్టేషన్ల లో నిర్బంధించింది అబద్దమా?, గ్రామ పంచాయతీలలో పారిశుద్ధ్యం అటకెక్కడం అబద్దమా?, గ్రామాల్లో పారిశుద్ధ్య లోపంతో డెంగీ, మలేరియా వంటి సీజనల్ రోగాలు ప్రబలడం అబద్ధమా?, రెండు నెలలుగా పారిశుద్ధ్య కార్మికుల జీతాలు చెల్లించకపోవడం అబద్ధమా?, 8 నెలలుగా జడ్పిటిసిలు, ఎంపిటిసిలకు గౌరవ వేతనం ఇవ్వకపోవడం అబద్ధమా?, అని చదువు అన్నారండి ప్రశ్నించారు. బీఆర్ఎస్ హయాంలో గ్రామ పంచాయతీలకు నెల నెల 275 కోట్లు, సంవత్సరానికి 3,300 కోట్ల నిధుల విడుదల చేసింది నిజం కాదా? అని అన్నారు. ఈ ప్రభుత్వం వాస్తవాలను అంగీకరించకుండా, సమస్యలు పరిష్కరించకుండా ప్రతిపక్షాల గొంతు నొక్కాలనుకోవడం సరికాదన్నారు. ఈ ఎనిమిది నెలల కాంగ్రెస్ పాలనలో గ్రామాలు పూర్తిగా నిర్లక్ష్యానికి గురయ్యాయన్నది పచ్చి నిజమని, ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని గ్రామ పంచాయతీలకు వెంటనే నిధులు విడుదల చేయాలని చదువు అన్నారెడ్డి కోరారు.

# సీజనల్ వ్యాధులపై అవగాహన సదస్సు



**అక్షర విజేత, నిజామాబాద్ సిటి :** సీజనల్ వ్యాధుల నియంత్రణలో భాగంగా గురువారం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నగరంలోని సీతారాంనగర్ కు చెందిన గొల్లగుట్టలోని ప్రభుత్వ గిరిజన బాలికల డిగ్రీ కళాశాల నందు సీజనల్ వ్యాధులపై ఆరోగ్య అవగాహన సదస్సును నిర్వహించడం జరిగినట్లు జిల్లా ఆరోగ్య విద్యా బోధకులు ఘనపూర్ వెంకటేశ్వర్లు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజారోగ్యంలో భాగంగా వ్యక్తిగత ఆరోగ్యం, కుటుంబ ఆరోగ్యం, సామాజిక ఆరోగ్యం, ఆధ్యాత్మిక ఆరోగ్యం ప్రధానమైనవని, అదేవిధంగా సీజనల్ వ్యాధుల్లో ప్రధానంగా వర్షాకాలంలో వ్యాపించే వ్యాధులపై దృష్టి సారించాలని, కీటక జనిత వ్యాధులను నియంత్రణలో మలేరియా ,డెంగ్యూ, చికెన్ గున్యా, మెదడువాపు, ఫైలేరియా ముఖ్యమైనవని, దోమల నియంత్రణకు ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలను తొలగించాలని ఆయన కోరారు. డ్రైనేజీల్లో పేరుకుపోయిన మురుగు, ప్లాస్టిక్, చెత్తాచెదారాన్ని తొలగించాలని, ఇంటి పరిసరాల్లో వాడి పారేసిన గ్లాసులు, కప్పులు, సీసాలు, బకెట్లు, పగిలిన కుండలు, పాత టైర్లు, మొదలగు వాటిలో నీరు నిల్వకుండా వాటిని తొలగించాలన్నారు. అదేవిధంగా ఇళ్లలో వాడేటువంటి కూలర్లు నీటి తొట్టిలు ,సంపులు, ప్రతి శుక్రవారం (ఫ్రైడే డ్రైడే ,)శుభ్రంగా కడిగి ఎండపెట్టి మరుసటి రోజు నీటిని పట్టుకోవాలని లేనిచో దోమలు, డెంగీ దోమలు అందులో పెరిగి ఇ ళ్లలో నివసించే వారికి కుట్టడంతో డెంగ్యూ వ్యాధి ప్రబలునని చెప్పారు. అదేవిధంగా మలేరియా, చికున్ గున్యా, మెదడువాపు, బోదకాలు వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్త పడాలన్నారు. డొమెస్టిక్, పెరి డొమెస్టిక్ నీటి నిల్వలను తొలగిస్తూ యాంటీ లార్వల్ స్ప్రే చేయాలని, దోమతెరలను వాడుతూ మెశ్న కిటికీలకు అమర్చుకోవాలన్నారు. దోమలు పుట్టకుండా దోమలు కుట్టకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. అదేవిధంగా ప్రతి ఆదివారం ఉదయం 10 గంటలకు పది నిమిషాలు ప్రతి ఇంటి వద్ద నీటి నిల్వలను తొలగిస్తూ పరిసరాల పరిశుభ్రత పాటించినప్పుడు దోమల నియంత్రణ జరుగుతుందని జిల్లా వ్యాప్తంగా జిల్లా ప్రజలందరూ వైద్య సిబ్బందికి, ఆశాలు, ఏఎన్ఎం లకు సహకరిస్తూ సీజన్లో దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు నియంత్రించాలని, అదేవిధంగా నీటి కాలుష్యం జరగకుండా ప్రతి రోజు క్లోరినేషన్ చేసిన నీటిని వాడాలని, మిషన్ భగీరథ నీటిని, ఉపయోగించాలని, ఐ ఎస్ ఐ మార్క్ కలిగిన వాటర్ ప్లాంట్ల నీటినే వాడి, డయేరియా, కలరా,అతి సారా, టైఫాయిడ్, ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అప్పుడే జిల్లాలో సీజనల్ వ్యాధులను అరికట్టిన వారం అవుతామని తెలియజేశారు. అదేవిధంగా సీజనల్ వ్యాధులు ముఖ్యంగా కలిసితమైన ఆహారం కలుషితమైన నీరు ఈగలు దోమల ద్వారా కలిసితమైన చేతి వేళ్ల ద్వారా వ్యాపిస్తాయన్నారు. ముఖ్యంగా డయేరియా అతీసారా, టైఫాయిడ్, నీళ్ల విరోచనాలు, ఇలాంటి వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా అంటు వ్యాధులు, జీవనశైలి వ్యాధులు, పోషకాహారము, రక్తహీనత, వ్యక్తిగత పరిశుభ్రత, చేతుల శుభ్రత,స్వచ్ఛమైన తాగునీరు, పరిసరాల పరిశుభ్రత, సానిటరీ నాప్కిన్స్, బాల్య వివాహాలు, తల్లిపాల ప్రాధాన్యత పై అవగాహన కలిగించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సైదా నజీబ్, అధ్యాపకులు భార్గవి, సుస్మిత, విజయలక్ష్మి స్టాఫ్ నర్స్ లు మిలిందా, మౌనిక తో పాటు సీతారాంనగర్ పట్టణ ఆరోగ్యకేంద్రంనుండి, మంగత ఆశా కార్యకర్త, పాల్గొన్నారు.

# ఏపీ మోడల్ స్కూల్ ఎస్.ఎం.సి కమిటీ చైర్మన్ గా అవసరం సురేష్ రెడ్డి

## -ఏపీ మోడల్ స్కూల్ అభివృద్ధికి కృషి చేస్తా వైస్ చైర్మన్ సంధ్య మునికృష్ణ



**అక్షర విజేత కెవిబిపురం :** తిరుపతి జిల్లా కెవిబిపురం మండల కేంద్ర ఏపీ మోడల్ స్కూల్ ( ఎస్ఎంసి) యాజమాన్య కమిటీ చైర్మన్ గా అవసరం సురేష్ రెడ్డి ఎన్నికయ్యారు. ఎస్ఎంసి నియామకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా విద్యాశాఖ ఆదేశాలతో గురువారం మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మోహన్ రెడ్డి ఎస్ఎంసి ఎన్నికలను విద్యార్థుల తల్లిదండ్రుల ఆధ్వర్యంలో జరిపించారు. ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు ప్రతి పాఠశాలలో ముగ్గురిని నియమించి తద్వారా మొత్తం 15 మంది చే యాజమాన్య కమిటీ ఎన్నిక ప్రారంభించిన నేపథ్యంలో చైర్మన్ గా అవసరం సురేష్ రెడ్డి నియమితులయ్యారు వైస్ చైర్మన్ గా వి సంధ్య కోఆప్షన్ మెంబర్గా పి హైమావతి నియమితులైనట్లు ప్రిన్సిపాల్ మోహన్ రెడ్డి తెలిపారు 12 మంది యాజమాన్య కమిటీ సభ్యులుగా కొనసాగుతారని తెలిపారు కె వి బి పురం మండలంలోని వగతూరు గ్రామానికి చెందిన కీర్తిశేషులు కే వి బి పురం మండలం టిడిపి మాజీ అధ్యక్షులు అవసరం బాలకృష్ణారెడ్డి తనయుడు అయిన సురేష్ రెడ్డి టిడిపి పార్టీలో మండల నేతలతో కలిసి పార్టీ విజయానికి ఎంతో కృషి చేశారు 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలబడ్డ సిట్టింగ్ ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం గెలుపుకు తీవ్రంగా కృషి చేశారు గతంలో ఏపీ మోడల్ స్కూల్ కు వైస్ చైర్మన్ గా సురేష్ రెడ్డి కొనసాగారు అప్పట్లో మోడల్ స్కూల్లో విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని అనేక సేవా కార్యక్రమాలు విద్యార్థులకు పరీక్ష సమయంలో విద్యా సామాగ్రి అందించుటలో తన వంతు కృషి చేశారు గురువారం జరిగిన ఎస్ఎంసి ఎన్నికల్లో అవసరం సురేష్ రెడ్డి ఏకగ్రీవంగా చైర్మన్ గా ఎన్నికయ్యారు దీంతో ప్రిన్సిపాల్ మోహన్ రెడ్డి ఎస్ఎంసి కమిటీ ఇచ్చే ప్రమాణ స్వీకారం చేయించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిమూలం చైర్మన్ సురేష్ రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు అదేవిధంగా పార్టీ నేతలు కార్యకర్తలు సురేష్ రెడ్డి అభిమానులు ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా ఎస్ఎంసి చైర్మన్ సురేష్ రెడ్డి మాట్లాడుతూ ఎంఎల్ఏ కోనేటి ఆదిమూలం సహకారంతో మండల నేతలు సహకారంతో చైర్మన్గా నియమితులయ్యానని పాఠశాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు విద్యార్థుల హాజరు విద్యార్థుల ఉత్తీర్ణతకు తన వంతు మోడల్ స్కూల్ యాజమాన్యంతో కలిసి కృషి చేస్తానని ఆయన తెలిపారు

# పిట్లం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మాజీ అధ్యక్షులు,సీనియర్ పాత్రికేయులు షేక్ మహబూబ్ జన్మదిన వేడుకలు



**అక్షర విజేత పిట్లం.** : పిట్లం మండల మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు,సీనియర్ పాత్రికేయులు(సాక్షి రిపోర్టర్)షేక్ మహబూబ్ జన్మదినం సందర్భంగా గురువారం పిట్లం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో శాలువా కప్పి,కేక్ కట్ చేసి జన్మ దిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లోక శ్రీనివాస్, ఉపాధ్యక్షులు లక్ష్మణ్,క్యాషియర్ హన్ను,సలహా దారులు వడ్ల రవి,భూమయ్య,గైని బాల్ రాజ్,సభ్యులు గ్యర అంజి,నవీన్,పండరి, సాయులు,మునిర్, సాయిబాబా, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# 3వ రోజుకు చేరిన గొల్ల కురుమల నిరాహార దీక్ష

**-వినాయక మండపాన్ని ఇక్కడే నిర్మించుకుంటాం**

**-డ్వాక్రా సంఘం భవన నిర్మాణానికి గ్రామంలో ప్రభుత్వ భూమి చాలా ఉంది**

**-డ్వాక్రా భవన నిర్మాణానికి వేరే స్థలాన్ని ఇవ్వడానికి మేము సిద్ధంగా ఉన్నాం**

**-స్థానిక ఎమ్మెల్యే కక్షపూరితంగా వ్యవహరించడం సరైనది కాదు**

**- గొల్ల కురుమలకు మద్దతు తెలిపిన మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి మాజీ ఎంపీటీసీ కొండారెడ్డి**



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వినాయక మండపాన్ని ఇదే స్థలంలో ఏర్పాటు చేసుకుంటామని గొల్ల కురుమ సంఘం నాయకులు అన్నారు. గురువారం వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండల పరిధిలోని చించల్పేట్ గ్రామంలో వినాయక మండపాన్ని స్థానిక ఎమ్మెల్యే వ్యతిరేకిచ్చినందుకు గాను గొల్ల కురుమ సంఘం నాయకుల నిరాహార దీక్ష 3వ రోజుకు చేరుకుంది. న్యాయబద్ధంగా గొల్ల కురుమ సంఘం నాయకులు చేస్తున్న నిరాహార దీక్షకు చించల్పేట్ మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి, మాజీ ఎంపీటీసీ కొండారెడ్డి మద్దతు పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాలా సంవత్సరాల నుండి ఈ స్థలంలో గొల్ల కురుమ సంఘం వారే వినాయకుని నిర్మించుకునే వారని అన్నారు. చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పెద్దమనసు చేసుకొని గొల్ల కురుమ సంఘం వారి దగ్గరికి రాకుండా ఉండాలని వారు అన్నారు. ఒకవేళ డ్వాక్రా భవన నిర్మాణానికి



స్థలం కావాలంటే నా సొంత స్థలాన్ని కేటాయిస్తానని మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి అన్నారు. ఎమ్మెల్యే కాలే యాదయ్య చించల్పేట్ గ్రామంలో ఉన్న ప్రజలందరి సమస్యలను తీర్చాలని, ఆయన ఒంటెద్దు పోకడలకు పోరాదని అన్నారు. ఈ కార్యక్రమంలో గొల్ల కురుమ సంఘానికి సంబంధించిన ప్రజలు పాల్గొన్నారు.

# పంద్రాగస్టు వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు

## -కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పండుగ వాతావరణంలో అట్టహాసంగా నిర్వహించేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో గురువారం అన్ని శాఖల అధికారులతో కలెక్టర్ సన్నాహక సమావేశం నిర్వహించారు. పంద్రాగస్టు సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి ఆయా శాఖల వారీగా అధికారులకు దిశానిర్దేశం చేశారు. పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో వేడుకలు నిర్వహించనున్నందున అందుకనుగుణంగా వేదిక, సీటింగ్ ఏర్పాట్లను పక్కాగా చేసుకోవాలని, వర్షాలు కురుస్తున్నందున వాటర్ ప్రూఫ్ టెంట్లు వేయించాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ చికిత్స అందించేలా వైద్య బృందాన్ని, 108 అంబులెన్స్ ను వేడుక స్థలి వద్ద అందుబాటులో ఉంచాలన్నారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా వేడుకలు సజావుగా జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వివిధ వర్గాల వారి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా జిల్లా ప్రగతి నివేదిక రూపొందించాలని ఆదేశించారు. వ్యవసాయ, ఉద్యానవన, జిల్లా గ్రామీణాభివృద్ధి, ఫారెస్ట్, పశు సంవర్ధక, విద్య, వైద్యం, స్త్రీ శిశు సంక్షేమం, పౌర సరఫరాల, పంచాయతీరాజ్ తదితర శాఖల పనితీరును చాటేలా శకటాల ప్రదర్శనతో పాటు స్టాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. గృహ జ్యోతి, మహాలక్ష్మి , రూ. 500 లకు గ్యాస్ కనెక్షన్, రైతు రుణ మాఫీ, రైతు భరోసా, వనమహోత్సవం తదితర పథకాలు, కార్యక్రమాలకు సంబంధించిన వివరాలతో ప్రగతిని ప్రతిబింబించేలా శకటాలు, స్టాల్స్ ఉండాలన్నారు. ప్రొటోకాల్ ను అనుసరిస్తూ అతిథులకు ఆహ్వానాలు పంపాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తూ, వేడుకలు విజయవంతం అయ్యేలా చూడాలన్నారు. జాతీయ భావన పెంపొందేలా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. స్థానిక సంస్థలకు పాలక వర్గాలు లేనందున ప్రత్యేక అధికారులు ఉదయం వేళలోనే తమతమ మండలాలు, గ్రామాలలో జెండావిష్కరణ జరిపి, జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించే వేడుకలకు సకాలంలో హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రత్యేక అధికారులు అందుబాటులో లేని పక్షంలో మండల కేంద్రాలలో ఎంపీడీఓలు, గ్రామ పంచాయతీలలో పంచాయతీ కార్యదర్శులు జెండావిష్కరణ చేయవచ్చని సూచించారు. ఎక్కడ కూడా జాతీయ పతాకం గౌరవానికి భంగం వాటిల్లకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఉత్తమ ఉద్యోగుల ఎంపిక కోసం శాఖల వారీగా నిర్ణీత గడువులోపు ప్రతిపాదనలు పంపించాలని ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని సమర్ధవంతంగా అమలు చేసిన గ్రామ పంచాయతీలు, మున్సిపల్ వార్డులను సైతం ఉత్తమ జీ.పీలు, వార్డులుగా ఎంపిక చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, నిజామాబాద్ నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.మకరంద్, ట్రైనీ కలెక్టర్ సంకేత్, అదనపు డీసీపీ కోటేశ్వరరావు, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, జెడ్పి సీఈఓ ఉష, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# కంగ్టి పిట్లం నైటాట్ బస్సులను కొనసాగించాలి

## సిపిఐ డివిజన్ కార్యదర్శి ఆనంద్

**అక్షరవిజేత,కంగ్టి :** నైట్ బస్సులను కొనసాగించాలి .సిపిఐ. డివిజన్ కార్యదర్శి ఆనంద్. మారుమూల ప్రాంతమైన కంగ్టి మండల కేంద్రానికి రాత్రి వేళలో కంగ్టి మండలానికి వెళ్లడానికి ప్రజలు నాన్న ఇబ్బంది పడుతుందన్నారు కంగ్టి మండలానికి రాత్రి 8 గంటల సమయంలో బస్సులు నడిపేవాలున్నారు అధికారులు వెంటనే మళ్లీ బస్సుని నడిపే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు కంగ్టి, చప్ట, ఉస్లంపాడు, వాసర్, తుర్కపల్లి, రాక్యల్, సిర్గాపూర్, కడప, పోచాపూర్ ఎక్స్ రోడ్, పిట్లం వరకు రాత్రి గ్రామాల ప్రజలకు ఇబ్బందికరంగా మారింది అన్నారు ఇకనైనా ప్రభుత్వ అధికారులు స్పందించి బస్సు నడిచే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు వరకు రాత్రి బస్సు నడిపేవారు అన్నారు వీటిని వెంటనే పునరుద్ధించాలన్నారు లేకుంటే ఆందోళన కూడా చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు చిరంజీవి, దత్తు రెడ్డి, అశోక్, ఇసాక్, తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోడౌన్ ను సందర్శించిన కలెక్టర్



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** జిల్లా కేంద్రంలోని వినాయకనగర్ లో గల ఈవీఎం గోడౌన్ ను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు గురువారం సందర్శించారు. సాధారణ ఎన్నికలు ముగిసి, నిర్ణీత గడువు పూర్తయిన నేపథ్యంలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈవీఎం గోడౌన్ ను పరిశీలించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, అసెంబ్లీ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారుల సమక్షంలో ఈవీఎం గోడౌన్ ను తెరిపించి, ఒక్కో సెగ్మెంట్ వారీగా బ్యాలెట్ యూనిట్ లు, ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన గదులను పరిశీలించారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల వివరాల గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈవీఎంలు, బ్యాలెట్ యంత్రాల విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ఈ.సీ ఆదేశాలకు అనుగుణంగా వ్యవహరించాలని సూచించారు. కలెక్టర్ వెంట ఆదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ మకరంద్, ఆర్డీఓలు రాజేంద్రకుమార్, అంబదాస్ రాజేశ్వర్, రాజాగౌడ్, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్, సాత్విక్, అగ్నిమాపక శాఖ అధికారి నర్సింగ్ రావు, సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.

# దత్తాత్రేయస్వామివారికి విశేషపూజలు



**అక్షరవిజేత,శ్రీశైలం :** శ్రీశైల ఆలయం లోక కళ్యాణం కోసం గురువారం ఉదయం ఆలయప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద నెలకొని ఉన్న శ్రీ దత్తాత్రేయస్వామివారికి విశేషపూజలను నిర్వహించింది. ఈ పూజాకార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతిపూజను జరిపించబడింది. తరువాత దత్తాత్రేయస్వామివారికి పంచామృతాభి షేకం. విశేషపూజలు నిర్వహించబడ్డాయి.

# గంజాయి అమ్ముతున్న వ్యక్తి అరెస్ట్

**– 500 గ్రాముల గంజాయి స్వాధీనం**
**– దాడులు చేసిన ఎక్సైజ్ ఎన్ఫోర్స్ మెంట్ అధికారులు**



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి ఆదేశాల మేరకు నవీపేట్ మండలంలో ఎక్సైజ్ ఎన్ఫోర్స్ మెంట్ అధికారులు గురువారం దాడులు చేసి మండల కేంద్రంలోని రైల్వే స్టేషన్ ప్రాంతంలో గంజాయి అమ్ముతున్న నవీపేట్ కు చెందిన సయ్యద్ రఫీక్ ను అరెస్ట్ చేసి 500 గ్రాముల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు గంజాయి, డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాలు కలిగివున్న, సేవించిన చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ దాడులలో ఎక్సైజ్ ఎన్ఫోర్స్ మెంట్ సి.ఐ. వెంకటేష్, ఎస్సై నరసింహ చారి, సిబ్బంది భూమన్న, భోజన్న, అవినాష్, ఉత్తమ్, విష్ణు, రాంబచ్చన్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఆఫీస్ ను ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే

## –నేనావత్ బాలు నాయక్



**అక్షరవిజేత, దేవరకొండ :** దేవరకొండ ఎమ్మెల్యేగా గెలుపొందిన తర్వాత నేడు తన అధికారిక క్యాంప్ కార్యాలయంలో వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య ప్రత్యేక హెూమం, ప్రత్యేక పూజలు నిర్వహించి, ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ దంపతులు అనంతరం ఎమ్మెల్యే దంపతులకు పార్టీ శ్రేణులు శాలువాతో సత్కరించారు. తదనంతరం క్రిస్టియన్ మత పెద్దలు మరియు ముస్లిం మత పెద్దలు ఎమ్మెల్యే ను కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేసి,ఎమ్మెల్యే గారికి త్వరలో మంత్రి పదవి రావాలని ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు .

# నా ఏలు పట్టుకోవే బంగారం.. యూట్యూబ్ పాటను రిలీజ్ చేసిన డైరెక్టర్ వి.ఎస్ వాసు

## –స్నాపర్ మ్యూజిక్ యూట్యూబ్ ఛానల్ ను ఆదరించండి డైరెక్టర్ ముసిని యశ్వంత్ నేత



**అక్షరవిజేత, దేవరకొండ టౌన్ :** దేవరకొండ పట్టణంలోని దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ భవనంలో గురువారం రోజు సాయంత్రం ఎనిమిది గంటలకు స్నాపర్ మ్యూజిక్ యూట్యూబ్ ఛానల్ వారి ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన నా ఏలు పట్టుకోవే బంగారం పాటను టోల్ ఫ్రీ నెంబర్ వన్ ఫోర్ త్రీ, కుటుంబ కథ చిత్రాలకు దర్శకత్వం వహించిన దేవరకొండ వాసి వి ఎస్ వాసు చేతుల మీదుగా పాట ప్రివ్యూ షో ను ఎల్ఈడి స్క్రీన్ పై విడుదల చేశారు.. అనంతరం సీనియర్ కళాకారుడు ప్రస్తుత ఉపాధ్యాయుడు నల్ల నరసింహ యూట్యూబ్ పాట యొక్క పోస్టర్ను విడుదల చేశాడు. ఈ సందర్భంగా వి ఎస్ వాసు, నల్ల నరసింహ లు మాట్లాడుతూ... స్నాపర్ మ్యూజిక్ యూట్యూబ్ ఛానల్ లో వచ్చిన లేటెస్ట్ లవ్ ఫెయిల్యూర్ సాంగ్ ను ముసిని అంజిబాబు కుమారుడు ముశిని యశ్వంత్ నేత దర్శకత్వం వహించి తీసిన పాట చాలా బాగుందని ఈ పాటను అందరూ ఆదరించి విజయంతం చేయాలని కోరారు.. అలాగే మన పరిసర ప్రాంతాలలో పల్లె వాతావరణంలో పల్లె సాహిత్యం గల పాత పాటలను తీసుకొని యూట్యూబ్ లో షూటింగ్ చేసుకొని విజయం సాధించవచ్చునని అన్నారు ఈ పాట కు దర్శకత్వం చేసిన యశ్వంత్ కు తన సహాయ సహకారాలు ఎప్పుడు అందిస్తానని అన్నారు. నల్ల నరసింహ మాట్లాడుతూ.. ఈ పాట యశ్వంత్ చాలా కష్టపడి తీశాడు పాట స్క్రీన్ ప్లే స్టోరీ లిరిక్స్ డైరెక్షన్ చాలా బాగున్నాయని అన్నారు. ఈ పాట ను విజయవంతం చేయాలని కోరుతూ యశ్వంత్ తన పుట్టినరోజు ను పురస్కరించుకొని ఈ పాట విడుదల చేయడం చాలా సంతోషంగా ఉందని యశ్వంత్ లక్ష్మణ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో కలకాలం సుఖసంతోషాలతో జీవించాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో స్నాపర్ మ్యూజిక్ యూట్యూబ్ ఛానల్ అధినేత ముసిని అంజిబాబు , మన రీల్స్, మన ట్యూన్స్ యూట్యూబ్ ఛానల్ అధినేత పాల్ రాజ్ , సింగర్ బాణావత్ అమర్, డాన్స్ మాస్టర్ జగన్ పులికంటి భాస్కర్ , కరాటే శీను, పులిపాటి ధనంజి, బుషరాజు రాములు, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ భూములు కాపాడండి

**–సీఎం సభకు ముస్తాబు చేయండి**
**–ఇందిరమ్మ ఇళ్లకు స్థలాలు చూడండి**



**అక్షర విజేత ఖమ్మం :-** ఖమ్మం నియోజకవర్గం లో ప్రభుత్వ స్థలాలు ఆక్రమణకు గురికాకుండా చర్యలు చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లాకు వచ్చిన హౌసింగ్ కమిషనర్, స్వచ్ఛధనం- పచ్చదనం కార్యక్రమం జిల్లా ప్రత్యేక అధికారి విపి గౌతమ్, జిల్లా కలెక్టర్ ముజుమిల్ ఖాన్, మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్యులు మర్యాపూర్వకంగా మంత్రి తుమ్మల నాగేశ్వరావు గారిని కలిశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ భూములను సంరక్షించడంతో పాటు ప్రభుత్వా ప్రజా అవసర కోసం వినియోగించాలని కోరినారు. ఈ క్రమంలో ఖమ్మం నగరంతో పాటు రఘునాధపాలెం మండలంలోని ప్రభుత్వ భూములను సైతం అన్యాక్రాంతం కాకుండా చూడాలన్నారు. వీటికి సంబంధించిన వాటికి ఫెన్సింగ్ వేసి బందోబస్తు చేయాలన్నారు. గోళ్లపాడు ఛానెల్ పెండింగ్ పనులు నాణ్యత ప్రకారం పూర్తి చేయాలన్నారు. వెలుగుమట్ల అర్బన్ పార్కును ఏకో టూరిజియం పార్కుగా చేయాలన్నారు. అదేవిధంగా పార్క్ వెళ్లే రహదారి డబల్ రోడ్డు గా పనులు చేపట్టాలన్నారు. జిల్లాలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన ఉన్న నేపథ్యంలో ఖమ్మం నగరాన్ని సైతం సుందరంగా తీర్చిదిద్దాలన్నారు నగరంలోని ప్రధాన ప్రాంతాలు డివైడర్ల లో మొక్కలు వేయడంతో పాటు అందంగా తీర్చిదిద్దాలన్నారు.
ఖమ్మంలో మరో ఇంటర్నేషనల్ స్కూల్ నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని సైతం చూడాలని ఆదేశించారు. స్వచ్ఛధనం- పచ్చదనం కార్యక్రమంలో జిల్లాను అగ్రస్థానంలో నిలిపేలా అధికార యంత్రాంగం కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఖమ్మం కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# దేవరపల్లి మండలంలో ప్రశాంతంగా స్కూల్ మేనేజ్మెంట్ ఎన్నికలు

**–ఎంఈఓ తిరుమల దాసు, కే ఆర్ ఎస్. ఎస్ వి అప్పారావు**



**అక్షర విజేత, గోపాలపురం :** దేవరపల్లి మండలంలోని 34 మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోనూ, 2 మండల పరిషత్ ప్రాథమి కోన్నత పాఠశాలలో ,9 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో. మొత్తం 45 పాఠశాలలోనూ పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు.. ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా జరిగాయని. దేవరపల్లి మండల. విద్యాశాఖ అధికారులు. ఎం తిరుమల దాసు, కే ఆర్ ఎస్ ఎస్ వి అప్పారావులు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీటిలో 8 ప్రాథమిక పాఠశాలలోను, మూడు ఉన్నత పాఠశాలలోను ఒక ప్రాథమికోన్నత పాఠశాలలో ఏకగ్రీవంగా ఎన్నికలు జరిగినవి. మిగిలిన పాఠశాలల్లో కొన్ని తరగతులలో ఏకగ్రీవంగాను ,పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ లు ఏకగ్రీవంగా జరిగినట్లు ...మండల విద్యాశాఖ అధికారులు ఎం. తిరుమల దాసు మరియు. కె ఆర్. ఎస్ వి వి అప్పారావు తెలియజేశారు.

# మానవాళి మనుగడకు పచ్చదనం ఎంతో అవసరం

## –నిర్మల హృదయ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిస్టర్ సరిత



**అక్షర విజేత, నిజామాబాద్ సిటి :** మానవాళి మనుగడకు పచ్చదనం ఎంతో అవసరమని,ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని నిర్మల హృదయ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిస్టర్ సరిత అన్నారు. గురువారం నిర్మల హృదయ పాఠశాల ఆవరణములో 1000 మందికి పైగా విద్యార్థిని విద్యార్థులతో రెండవ రోజు స్వచ్ఛధనం పచ్చదనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు స్వచ్ఛందంగా మొక్కలు తెచ్చి పాఠశాలలో పరిసర ప్రాంతమంతా మొత్తం వెయ్యికిపైనా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రెవ:సిస్టర్ సరిత, ప్రైమరి ఇంచార్జి సిస్టర్ సురేఖలు మాట్లాడుతూ పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు, చెట్లు వుంటే క్షేమం లేకుంటే క్షామం అనే నినాదంతో పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ముందుకు సాగాలని అన్నారు. జనభా పెరుపెదల, పట్టణీకరణ, వాహనాల వినియోగం, ఇంధనాల వాడకం అనే ప్రక్రియల వలన వాతావరణంలో మార్పులు, గ్లోబల్ వార్మింగ్ (భూతాపాలు) వంటి విధ్వంసిక ప్రతిహితి ప్రక్రియలు చోటు చేసుకొని, మానవాళి జీవన మనుగడకు అంతరాయాలు కల్గిస్తున్నాయి. ఇవే కాకుండా ప్రజల వింత జబ్బులతో భాదపడుతున్నారు. వీటి నుండి విముక్తికి ప్రజలందరూ చేయవలసిన పవిత్ర కార్యం, ఒకే ఒక్కటి అదే మొక్కలు నాటి కాలుష్యం నివారించడం. అందుకే మన రాష్ట్రప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు తమ పాఠశాల విద్యాని విద్యార్థినీలతో 1000 కిపైగా మొక్కలు నాటించి, పిల్లల్లో అవగాహన కల్గించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను విద్యార్థిని విద్యార్థులను ముఖ్యంగా పాఠశాల పి ఈ టి లను ఆమె అభినందించారు.

# ప్రపంచఆదివాసి(గిరిజన ) దినోత్సవాన్ని జయప్రదం చేయండి

**- వీరనారీమణుల ఆశయ సాధన సమితి - ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సంఘాల ఐక్యవేదిక, ఖమ్మం.**



**అక్షర విజేత ఖమ్మం టౌన్:-** జిల్లా కేంద్రమైన ఖమ్మం నగరం లో వీర నారి మణుల ఆశయ సాధన సమితి , ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో శుక్ర వారం నిర్వహించనున్న అంతర్జాతీయ గిరిజన దినోత్సవాన్ని , దినోత్సవాన్ని పురస్కరించుకుని తలపెట్టిన జెండా ఆవిష్కరణ , ప్రదర్శన , సదస్సు కార్యక్రమా లకు జయప్రదం చేయాల్సిందిగా గురువారం ఒక ప్రకటనలో సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర బాయి , జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడాల ఝాన్సీ , ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజాసంఘాల ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ షేక్. నజిమా, కో బి కన్వీనర్ బానోతు బద్రు నాయక్ పిలుపునిచ్చారు.

శుక్ర వారం ఉదయం 10 గంటలకు ఆర్ అండ్ బి గెస్ట్ సమీపంలో గల పూలే చౌక్ ప్రాంతంలో జెండా ఆవిష్కరణ , గిరిజన మహానుభావుల సంస్మరణ, నివాళి అనంతరం సదస్సు జరిగే హెూటల్ శ్రీధర్ కాన్ఫరెన్స్ హాలు వరకు ప్రదర్శన కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ప్రదర్శనలో గిరిజన లంబాడి సంప్రదాయ , సంస్కృతి ప్రతిబింబించే దుస్తుల అలంకరణతో , కోమలి బాయి నేతృత్వంలో ముఖ్య ప్రదర్శన కూడా ఉంటుందని ప్రకటించారు . కాగా శుక్ర వారం 9వ తేదీన ఉదయం 11 గంటలకు ప్రారంభమయ్యే సదస్సులో పలువురు వివిధ రంగాల కు చెందిన మేధావులు పాల్గొని ప్రసంగిస్తారని చెప్పారు. జెండా ఆవిష్కరణ , నివాళి , సదస్సు కార్యక్రమాలలో గిరిజనులు , గిరిజ నేతరులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# క్రీడల వల్ల విద్యార్థులు మానసికంగా ఉల్లసంగా ఉంటారు

**- అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్**



**అక్షర విజేత, నిజామాబాద్ సిటి :** క్రీడల వల్ల విద్యార్థులు మానసికంగా, శారిరకంగా ఉల్లసంగా ఉంటారని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. గురువారం ఇందూర్ ఫుట్ బాల్ అకాడమీ ఆధ్వర్యంలో నగరంలోని పాలిటెక్నిక్ గ్రౌండ్ లో నిర్వహించిన ఫుట్ బాల్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందూర్ (నిజామాబాదు) జిల్లా అంటేనే జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులకు పుట్టినిల్లని, జిల్లా కేంద్రంలో క్రీడాకారులకు సరైన సౌకర్యాలతో కూడిన మినీ స్టేడియం కావాలని ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి సిఫార్సు చేయడం జరిగిందన్నారు. క్రీడాలను ప్రోత్సాహించడం వల్ల విద్యార్థులు మానసికంగా, శారీరకంగా దృడంగా ఉంటారని అన్నారు. రాబోయే రోజుల్లో జాతీయ, అంతర్జాతీయ, ఓలంపిక్స్ స్థాయిలో రాణించి ఇందూర్ జిల్లాకు మరింత పేరు ప్రతిష్టలు తీసుకురావాలని, అందుకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో 35వ డివిజన్ కార్పొరేటర్ ఎర్రం సుదీర్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు, ఫుట్బాల్ అసోసియేషన్ సంజయ్, బీజేపీ నాయకులు ఆనంద్, పవన్ ముందడ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి కార్యవర్గ విస్తృత స్థాయి సమావేశం...



**అక్షర విజేత, శంకర్ పల్లి :** శంకరపల్లి మునిసిపల్ అధ్యక్షులు బీర్ల సురేష్ అధ్యక్షతన, శంకర్ పల్లి వేదికగా గురువారం రోజున శంకర్ పల్లి మునిసిపల్ బిజెపి కార్యవర్గ విస్తృత స్థాయి సమావేశం.. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ జాతీయ కౌన్సిలింగ్ సభ్యులు, రాష్ట్ర నాయకులు లచ్చగారి ప్రభాకర్ రెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో అనుసరించాల్సిన వ్యూహాల గురించి, పంద్రాగస్టు సందర్భంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమం అన్ని బూత్లలో నిర్వహించాలని మున్సిపల్ లో ఉన్న సమస్యల గురించి చర్చించి వాటి పరిష్కారానికి పోరాడాలని సమావేశంలో తీర్మానించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల అసెంబ్లీ కన్వీనర్ కొలన్ ప్రతాప్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి తొండ రవి, మునిసిపల్ ఇంచార్జ్ వాసుదేవ్ కన్న, జిల్లా కార్యవర్గ సభ్యులు జయరాం రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల రాజ్ కుమార్, కిసాన్ మోర్చా నాయకులు నర్సింహా రెడ్డి, వీరేందర్, సీనియర్ నాయకులు అనిశెట్టి సురేష్, కొత్తోళ్ల పాండు, గుంతల రాంరెడ్డి, దయాకర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా సోషల్ మీడియా కో-కన్వీనర్ మధుమోహన్ రెడ్డి, బీజేవైఎం నాయకులు లోకేష్, బిసొల్లా వెంకటేష్, దేవా ప్రవీణ్, సతీష్ రెడ్డి, అజయ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ ఆర్ కే ఆర్ ప్రొఫెసర్ రామాంజనేయ రాజుకు ఎన్ఐటి వరంగల్ పిహెచ్డి ప్రధానం



**అక్షరవిజేతభీమవరం :** సామర్థ్యం తక్కువ ఉన్న సాయిల్స్ ను కూడా ట్రీట్మెంట్ చేసి నిర్మాణ రంగంలో ఉపయో గించవచ్చునని చేసిన పరిశోధనకు గాను సివిల్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఏ రామాంజనేయ రాజుకు ఎన్ ఐ టి వరంగల్ పిహెచ్డి ప్రధానం చేసిందని ఎస్ ఆర్ కే ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి మురళీకృష్ణంరాజు చెప్పారు. ఈ సందర్భంగా కళాశాల మేనేజ్మెంట్ మీటింగ్ హాల్లో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ సాగి రామకృష్ణ నిషాంత్ వర్మ డాక్టర్ రామాంజనేయ రాజును ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ రామాంజనేయ రాజు మాట్లాడుతూ ఎక్స్పరిమెం టల్ ఇన్వెస్టిగేషన్ ఆన్ ది ఇంజనీరింగ్ బిహేవియర్ ఆఫ్ కెమికల్లీ స్టెబిలైజ్డ్ ఎక్స్పెన్సివ్ సాయిల్స్ అనే అంశంపై ఎన్ఐటి వరంగల్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం హిరాలాల్, ఎస్ ఆర్ కే ఆర్ ప్రొఫెసర్ డాక్టర్ బి.ఆర్ ఫణి కుమార్ ల పర్యవేక్షణలో తాను చేసిన పరిశోధనకు ఎన్ఐటి వరంగల్ పిహెచ్డి ప్రదానం చేసిందని చెప్పారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ , సివిల్ ఇంజనీరింగ్ నిపుణులు డాక్టర్ ఎం జగపతి రాజు మాట్లాడు తూ ఎంతో విలువైన బ్లాక్ కాటన్ సాయిల్స్ ను సమర్థవంతంగా ట్రీట్మెంట్ చేసి నిర్మాణ రంగంలో ఉపయోగ పడేలా పరిశోధనలు జరిపి సొసైటీకి ఒక నూతన అంశాన్ని వెలుగులోకి తీసుకొచ్చిన రామాంజనేయ రాజుకు అభినందనలు తెలిపారు. సహజ వనరులకు ప్రసిద్ధి చెందిన గోదావరి జిల్లా లో బ్లాక్ కాటన్ సాయిల్స్ ను వినియోగంలోకి తీసుకొస్తే మరిన్ని నిర్మాణాలు, అభివృద్ధి కార్యక్రమాలు జరపటానికి ఆస్కారం ఉంటుంది అన్నారు. సివిల్ ఇంజనీరింగ్ పరిశోధనలు దేశ ప్రగతికి ఎంతగానో తోడ్పడతా యన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సివిల్ ఇంజనీరింగ్ హెడ్ డాక్టర్ ఏ సి ఎస్ వి ప్రసాద్, సీనియర్ ప్రొఫెసర్ బిఆర్ ఫణి కుమార్ తదితరులు పాల్గొన్నారు. సివిల్ ఇంజనీరింగ్ అధ్యాపక బృందం డాక్టర్ రామాంజ నేయులును ప్రత్యేకంగా అభినందించారు.

# దొంగలు బాబోయ్ దొంగలు...

**- శంకర్ పల్లి లో హడలెత్తిస్తున్న వరుస దొంగతనాలు...**

**- మెయిన్ రోడ్డు పక్కనే ఉన్న దుకాణాలను దోచుకుంటున్న దొంగలు.**

**- ఇంత జరుగుతున్న పోలీసులు ఏం చేస్తున్నారు అని ప్రశ్నిస్తున్న స్థానికులు?**



**అక్షర విజేత, శంకర్ పల్లి :** శంకర్ పల్లి మున్సిపల్, మండల పరిధిలో వలస దొంగతనాలు ప్రజలను హడలెత్తిస్తున్నాయి. ముఖ్యంగా శంకర్ పల్లి కేంద్రంలోని హైదరాబాద్ రోడ్డులో గల బాలాజీ ఎలక్ట్రానిక్స్ దుకాణంలో రెండు నెలల కిందట దుకాణ షట్టర్ ను పైకి లేపి ప్రవేశించిన దొంగలు కౌంటర్లో ఉన్న డబ్బులు తీసుకెళ్లిన సంఘటన మరువక ముందే నిన్న అనగా గురువారం రోజున ఉదయం సుమారు నాలుగు గంటల సమయంలో బాలాజీ ఎలక్ట్రానిక్స్ పక్కనే గల శివం ప్లైవుడ్, హార్డ్వేర్ దుకాణంలో మరో మారు చోరీ జరగడం విడ్డూరం. రెండు నెలల వ్యవధిలో ఒకే మున్సిపాలిటీ పరిధిలో అది అదే హైదరాబాద్ రోడ్డులో పక్కపక్కనే ఉన్న దుకాణాలలో చోరీ జరగడంతో ఇటు మున్సిపల్ ప్రజలు, స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండల పరంగా చూసుకుంటే రెండు నెలల వ్యవధిలో ఈ రెండు దొంగతనాలు కాకుండా మండల పరిధిలోని మోకిలా గ్రామంలో గల మొబైల్ షాప్ లో గత 15 రోజుల కింద దొంగలు పడ్డారు. ఆ మొబైల్ షాప్ లో పడ్డ దొంగలను మోకిలా పోలీసులు గుర్తించి, వారిని పట్టుకుని రికవర్ చేయడం జరిగింది. కానీ శంకర్ పల్లి పోలీసులు ఇప్పటి వరకు రెండు నెలల కింద జరిగిన బాలాజీ ఎలక్ట్రానిక్స్ చోరీ కేసు నిందితులను పట్టుకోకపోవడంతో, మరో మారు పక్కనే ఉన్న శివం ప్లైవుడ్ దుకాణంలో చోరీ జరిగిందని స్థానికులు గుస గుసలాడుతున్నారు.

# నిజామాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్స్ అసోసియేషన్ (ప్రింట్ మీడియా) కార్యవర్గం ఎన్నిక



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్స్ అసోసియేషన్ (ప్రింట్ మీడియా) ఆవిర్భావం బుధవారము సాయంత్రం స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో వివిధ పత్రికల్లో స్టాఫ్ రిపోర్టర్స్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న పత్రిక ప్రతినిధులు సమావేశం నిర్వహించారు. అనంతరం ఏకగ్రీవంగా అందరి ఆమోదంతో నిజామాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్స్ అసోసియేషన్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా మల్లెపూల నరసయ్య, (ప్రతిపక్షం దినపత్రిక), అధ్యక్షుడిగా కర్క రమేష్,(ప్రజాపక్షం దినపత్రిక), ప్రధాన కార్యదర్శిగా తాళ్ళ శ్రీధర్ (నినాదం దినపత్రిక), కోశాధికారిగా కొక్కు రవి కుమార్(నిఘానేత్రం దినపత్రిక) ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదేవిధంగా ఉపాధ్యక్షులుగా ఎండబెట్ల సదానంద్(తెలంగాణ వాణి దినపత్రిక), బ్యాగల శ్రీనివాస్ (జనం సాక్షి దినపత్రిక), టి. హరికృష్ణ (ధ్వని దినపత్రిక), కొట్టురి ప్రమోద్ (క్యాపిటల్ ఇన్ఫర్మేషన్ ఆంగ్ల దినపత్రిక) ఏకగ్రీవ ఉపాధ్యక్షులుగా ఎన్నికయ్యారు. ఆర్గనైజింగ్ సెక్రటరీగా సి.ఎస్ జైపాల్ (టైమ్స్ ఆఫ్ వార్త దినపత్రిక), జాయింట్ సెక్రెటరీలుగా షేక్ హైమద్ (అక్షర విజేత దినపత్రిక) అదేవిధంగా సలహాదారులుగా కొట్టురి శ్రీనివాస్ (విజన్ ఆంధ్ర దినపత్రిక), మాడవేడి శ్యాం కుమార్ (విజయ క్రాంతి దినపత్రిక) సభ్యులుగా ప్రకాష్ (సాక్షర దినపత్రిక) శ్రీనివాస్ (ప్రజా జ్యోతి దినపత్రిక) లను ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలలో, ప్రింట్ మీడియా స్టాఫ్ రిపోర్టర్ల అసోసియేషన్ ఆవశ్యకత ఉందని సమిష్టిగా నిర్ణయించారు.

# స్థానిక ఎన్నికలను తలపించిన ఎస్.ఎం.సి ఎన్నికలు!

**అక్షర విజేత కేవీబీ పురం :** రాయలసీమ న్యూస్ కెవిబిపురం ఎస్ఎం సి పాఠశాల కమిటీ చైర్మన్ల ఎన్నికలు స్థానిక ఎన్నికలు లాగా జరగడం అంధరికి ఆచర్యానికి గురిచేసింది ఎన్నికలు లో ఛైర్మన్ కాబడ్డవారు పాఠశాలల అభివృద్ధికి కృషి చేయండి అని కె వి బి పురం మండలం వైసిపి కన్వీనర్ జి కృష్ణయ్య తెలిపారు కే వి బి పురం జడ్పీ హైస్కూల్ చైర్మన్ గా ఎం. చంద్రబాబు. ఓల్లూరు చైర్మన్ గా ఎన్ .లతా శ్రీ బంగారమ్మ కండ్రిగ శివ చైర్మన్గా నియమితులైన నేపథ్యంలో వారిని మండల కన్వీనర్ కృష్ణయ్య ఘనంగా సత్కరించారు అదేవిధంగా కన్వీనర్ కృష్ణయ్యను చైర్మన్గా ఎన్నిక కాబడ్డ వారు సత్కరించారు ఈ కార్యక్రమంలో వైసీపీ పార్టీ తిరుపతి జిల్లా కో ఆప్షన్ నెంబర్ పర్వతాల బాలసుబ్రమణ్యం, కేవీబీ పురం సర్పంచ్ గిరిబాబు ,మని ,అశోక్ ,కే వి బి పురం మండలం వైసిపి కోఆప్షన్ నెంబర్ జాకీర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు



# పృథ్వి టొయోట షోరూంను ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు

### భీమవరంలో ఐదో బ్రాంచ్....



**అక్షరవిజేతభీమవరం :** భీమవరం - ఉండి రోడ్డులో నూతన పృథ్వి టొయోట షోరూంను ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు(అంజిబాబు) ప్రారంభించారు.అనం తరం ఆయన మాట్లాడుతూ మార్కెట్లో కొత్త కొత్త కార్లు విడుదల చేయడం లోను వాహన దారులను మరింతగా ఆకట్టుకునే విధంగా అత్యాధునిక ఫీచర్స్ లో జోడించడంలో అగ్రగామి టొయోటానేనని భారతదేశంలో కార్ల వినియోగం రోజురోజుకూ పెరుగుతుందని, పెరిగిన డిమాండ్ కు అనుగుణంగా టొయోట ఎప్పటికప్పుడు సరికొత్త ఫీచర్స్ తో కార్లను రిలీజ్ చేస్తున్నారని అన్నారు. తాను కూడా 20 ఏళ్లుగా టొయోట ఇన్నోవా, ఫార్చునర్ నే వాడుతున్నానని, మంచి ఇంజన్ కండిషన్ ఉంటుందని అన్నారు. జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు కోటికలపూడి గోవిందరావు మాట్లాడుతూ టయోటా భారతీయ మార్కెట్లో అత్యంత ప్రజాదరణ పొందినదని అన్నారు. పృథ్వి టొయోట సిఈవో కిరణ్ మాట్లాడుతూ రాజమండ్రి, కాకినాడ, తణుకు, ఏలూరు తరువాత భీమవరంలో ఐదో బ్రాంచ్ గా ప్రారంభించామని, అన్ని రకాల టొయోట మోడల్స్ కార్లు భీమవరంలోని ఈ షోరూంలో అందుబాటులో లభిస్తాయని అన్నారు. కార్యక్రమంలో ఎండి పృథ్వి, జోన్ హెడ్ మహారాజ్, రీజనల్ హెడ్ నిఖిల్, శశికాంత్, మధు, ఎఎంసి మాజీ చైర్మన్ కోళ్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా సీజనల్ వ్యాధులపై అవగాహన



**అక్షర విజేత పిట్లం. :** సీజనల్ వ్యాధుల నియంత్రణలో భాగంగా కామారెడ్డి జిల్లా పిట్లం మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో గురువారం నాడు సీజనల్ వ్యాధులపై ఆరోగ్య సిబ్బంది అవగాహన కల్పించారు. అనంతరం గౌరారం గ్రామంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ లక్ష్మణ్ ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులపై గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజారోగ్యంలో భాగంగా వ్యక్తిగత ఆరోగ్యం, కుటుంబ ఆరోగ్యం, సామాజిక ఆరోగ్యం, ఆధ్యాత్మిక ఆరోగ్యం ప్రధానమైనవని, అదేవిధంగా సీజనల్ వ్యాధుల్లో ప్రధానంగా వర్షాకాలంలో వ్యాపించే వ్యాధులపై దృష్టి సారించాలని, కీటక జనిత వ్యాధులను నియంత్రణలో మలేరియా ,డెంగ్యూ, చికెన్ గున్యా, మెదడువాపు, ఫైలేరియా ముఖ్యమైనవని, దోమల నియంత్రణకు ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలను తొలగించాలని ఆయన కోరారు. డ్రైనేజీల్లో పేరుకుపోయిన మురుగు, ప్లాస్టిక్, చెత్తాచెదారాన్ని తొలగించాలని, ఇంటి పరిసరాల్లో వాడి పారేసిన గ్లాసులు, కప్పులు, సీసాలు, బకెట్లు, పగిలిన కుండలు, పాత టైర్లు, మొదలగు వాటిలో నీరు నిల్వకుండా వాటిని తొలగించాలన్నారు. అదేవిధంగా ఇళ్లలో వాడేటువంటి కూలర్లు నీటి తొట్టిలు ,సంపులు, ప్రతి శుక్రవారం (ఫ్రైడే డ్రైడే ,)శుభ్రంగా కడిగి ఎండపెట్టి మరుసటి రోజు నీటిని పట్టుకోవాలని లేనిచో దోమలు, డెంగి దోమలు అందులో పెరిగి ఇ ళ్లలో నివసించే వారికి కుట్టడంతో డెంగ్యూ వ్యాధి ప్రబలునని చెప్పారు. అదేవిధంగా మలేరియా, చికున్ గున్యా, మెదడువాపు, బోదకాలు వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్త పడాలన్నారు. డొమెస్టిక్, పెరి డొమెస్టిక్ నీటి నిల్వలను తొలగిస్తూ యాంటీ లార్వల్ స్ప్రే చేయాలని, దోమతెరలను వాడుతూ మెష్ను కిటికీలకు అమర్చుకో వాలన్నారు. దోమలు పుట్టకుండా దోమలు కుట్టకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. అదేవిధంగా ప్రతి ఆదివారం ఉదయం 10 గంటలకు పది నిమిషాలు ప్రతి ఇంటి వద్ద నీటి నిల్వలను తొలగిస్తూ పరిసరాల పరిశుభ్రత పాటించినప్పుడు దోమల నియంత్రణ జరుగుతుందని గ్రామ ప్రజలందరూ వైద్య సిబ్బందికి, ఆశాలు, ఏఎన్ఎం లకు సహకరిస్తూ సీజన్లో దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు నియంత్రించాలని, అదేవిధంగా నీటి కాలుష్యం జరగకుండా ప్రతి రోజు క్లోరినేషన్ చేసిన నీటిని వాడాలని, మిషన్ భగీరథ నీటిని, ఉపయోగించాలని, ఐ ఎస్ ఐ మార్క్ కలిగిన వాటర్ ప్లాంట్ల నీటినే వాడి, డయేరియా, కలరా,అతి సారా, టైఫాయిడ్, ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అప్పుడే గ్రామంలో సీజనల్ వ్యాధులను అరికట్టిన వారం అవుతామని తెలియజేశారు. అదేవిధంగా సీజనల్ వ్యాధులు ముఖ్యంగా కలిసితమైన ఆహారం కలుషితమైన నీరు ఈగలు దోమల ద్వారా కలిసితమైన చేతి వేళ్ల ద్వారా వ్యాపిస్తాయన్నారు. ముఖ్యంగా డయేరియా అతీసారా, టైఫాయిడ్, నీళ్ల విరోచనాలు, ఇలాంటి వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా అంటు వ్యాధులు, జీవనశైలి వ్యాధులు, పోషకాహారము, రక్తహీనత, వ్యక్తిగత పరిశుభ్రత, చేతుల శు భ్రత,స్వచ్ఛమైన తాగునీరు, పరిసరాల పరిశుభ్రత, సానిటరీ నాప్కిన్స్, బాల్య వివాహాలు, తల్లిపాల ప్రాధాన్యత పై అవగాహన కలిగించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ లక్ష్మణ్ అంగన్వాడి టీచర్ మంగమ్మ ఆశా కార్యకర్త, భూలక్ష్మి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులు? ఉపాధ్యాయుల ప్రోత్సాహంతోనే పిల్లల భవిష్యత్తు

### -సీనియర్ వైద్యనిపుణులు డాక్టర్ వోజ్జల సురేష్ కుమార్



**అక్షర విజే, నిజామాబాద్ ప్రతినిధి :** తమ పిల్లల భవిష్యత్తు ఆరోగ్యం వారు ఉన్నత శిఖరాలు అధిరోహించాలంటే తల్లిదండ్రులు?? ఉపాధ్యాయులు ప్రతి ఒక్కరి ప్రోత్సాహంతోనే సాధ్యమవుతుందని సీనియర్ వైద్యనిపుణులు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు డాక్టర్ వోజ్జల సురేష్ కుమార్ అన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని స్థానిక మారుతి నగర్ లో గల స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ స్వచ్ఛంద సంస్థ దివ్యాంగుల పాఠశాలలో స్నేహ సొసైటీ దివ్యాంగుల పాఠశాలలో మినిస్టర్ ఆఫ్ సోషల్ జస్టిస్ ఎంపవర్మెంట్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారి ప్రోద్బలంతో మానసిక దివ్యాంగ విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా సంక్షేమ అధికారిని రసూల్ బి ??సీనియర్ వైద్యనిపుణులు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు డాక్టర్ వోజ్జల సురేష్ కుమార్ హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ ముఖ్యంగా దివ్యాంగ పిల్లలు ఎదుగుదలకు వారిలో శరీర రుగ్మతలతో మానసిక స్థితి లేకపోవడానికి ముఖ్య కారణమన్నారు. మహిళ గర్భం దాల్చినప్పుడు మత్తు పదార్థాలు గానీ, చెడు వ్యసనాలు సరైన పోషకాహార విలువలు గల ఆహారం తీసుకోకపోవడం వల్ల వారిలో ఇలాంటి సమస్యలు తలెత్తుతాయని తెలిపారు. అందుకే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పిల్లల మానసిక శారీరక దృఢంగా ఎదగాలంటే సరైన పోషకాహారాలతో కూడిన ఆహారాన్ని అంగన్వాడి కేంద్రాల ద్వారా అలాగే ఆశా వర్కర్ల ద్వారా ఎన్నో రకాలుగా మంచి ఆహారం అందిస్తుందన్నారు. కొద్దిమంది చెడు వ్యసనాలు తీసుకోవడం వల్ల కొందరు మానసిక??శారీరక దృఢత్వం లేకపోవడం లాంటి రుగ్మతలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలా పుట్టినప్పుడు కూడా వెంటనే ఐదు సంవత్సరాల్లో నుండి ఆరు ఏడు సంవత్సరాల వరకు పిల్లల నడవడిక గమనించి సరైన వైద్యం, పోషకాహారం, ప్రోత్సహించినప్పుడు వారు మామూలు స్థాయికి వచ్చే ఆస్కారం ఎక్కువగా ఉంటుందని వారు చెప్పారు. ఎంతోమంది దివ్యాంగులు సైతం ఉన్నత స్థాయిలో రాణించారని తల్లిదండ్రులు ఎలాంటి ఆందోళన చెందవద్దని స్నేహ సొసైటీ లాంటి స్వచ్ఛంద సంస్థలు చేస్తున్న సేవల ద్వారా ఎంతోమంది దివ్యాంగులు ఉన్నత శిఖరాలకు చేరుకున్నారని వారు తెలిపారు. అనంతరం న్యూరో సూపర్ స్పెషాలిటీ వైద్య నిపుణులు డాక్టర్ విష్ణువర్ధన్ మాట్లాడుతూ ఏదైతే తల్లి గర్భం నుండి శిశువు జన్మించినప్పుడు నరాలకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే గుర్తించి వారికి సరైన వైద్యం అందించినట్లయితే వారు మామూలు స్థాయికి రావచ్చని చెప్పారు.. అయితే ఎక్కువగా పిల్లల్లో ఎక్కువగా చురుకుదనంగా ఉండడం లేకపోతే ఒంటరిగా ఉండడం అలాగే నరాల బలహీనతతో ఉండడం లాంటివి జరుగుతూ ఉంటాయని ఆయన తెలిపారు. అయితే ఇటువంటి పిల్లలకు ఇటీవల కాలంలో ఎక్కువగా వస్తున్న పక్షవాతం లాంటి వ్యాధుల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పక్షవాతం అనగానే భయపడాల్సిన అవసరం లేదని మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా అధునాతన వైద్యం అందుబాటులోకి వచ్చిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ ప్రిన్సిపాల్ జ్యోతి వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వరి, కార్యదర్శి ఎస్ సిద్దయ్య, కార్పొరేటర్ మీసాల సవిత శ్రీనివాస్, మ్యాజిక్ షో రంగనాథ్ విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.




# పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

### – మున్సిపల్ చైర్ పర్సన్ సాత విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్.



**అక్షర విజేత, శంకర్ పల్లి :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'స్వచ్ఛదనం - పచ్చదనం' కార్యక్రమంలో భాగంగా గురువారం రోజున శంకర్ పల్లి జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సాత విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశు భ్రత పాటించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకో వాలని, సీజనల్ వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ వెంకట్ రామ్ రెడ్డి, కమిషనర్ శ్రీనివాస్, డా. రేవతి, నాయకులు తౌఫిక్, సర్తాజ్, వార్డు ఆఫీసర్లు, ఆరోగ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సాయి ట్రేడర్స్ ను ప్రారంబిచిన అర్బన్ ఎమ్మెల్యే



**అక్షర విజేత, నిజామాబాద్ సిటి :** నగరంలోని ఆర్మూర్ రోడ్డు ప్రాంతంలో గురువారం శ్రీ సాయి ట్రేడర్స్ ను అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరం ఎంతో అభివృద్ధి చెందుతుందని, దాంతో వ్యాపారులు సైతం వ్యాపారాన్ని అబివృద్ది చేస్తున్నారని అన్నారు. ఈ ట్రేడర్స్ లో అన్ని రకాల కలర్స్ అందుబాటులో ఉంటాయని, ఈ దుకాణాన్ని ప్రజలు వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, సాయి ట్రేడర్స్ యజమాని కురుసాయి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# గొల్ల చెరువులో ప్రైవేట్ సర్వే నంబర్లుతో కబ్జాల రిజిస్ట్రేషన్లను

### -తాండూరు పట్టణ భాజపా పార్టీ నాయకులు

### -ప్రభుత్వ పలు కార్యాలయ అధికారులకు వినతి పత్రం అందజేత



**అక్షర విజేత,తాండూరు :** తాండూరు పట్టణంలోని బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో కార్యవర్గ మీటింగ్లో పట్టణ గొల్ల చెరువులో ప్రభుత్వ భూమి ప్రైవేట్ వ్యక్తులు భూకబ్జా సమస్యలు గురువారం బీజేపీ పట్టణ అధ్యక్షులు నాగారం మల్లేశం ఆధ్వర్యంలో ఆర్డీఓ, ఎమ్మార్వో, ఇరిగేషన్, మున్సిపల్, ఆర్ అండ్ బీ సబ్ రిజిస్ట్రేషన్ శాఖల అధికారులకు సమస్యలను అతి త్వరగా పరిష్కరించాలని వినతి పత్రాని అందజేశారు.

ఈ సందర్భంగా తాండూర్ పట్టణ బిజెపి అధ్యక్షులు నాగారం మల్లేశం మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు సకాలంలో స్పందించి గొల్ల చెరువులో ని ప్రభుత్వ భూమిని రిజిస్ట్రేషన్లు విరగకుండా ఆపాలని కోరారు. లేనియెడల భారతీయ జనతా పార్టీ శాఖ పెద్ద ఎత్తున తీరమైన నిరసనలు తెలియజేస్తామని విన్నవించడం జరిగింది

ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు అంతారం లలిత, జిల్లా కార్యదర్శి బంటారం భద్రేశ్వర్, పట్టణ ఉపాధ్యక్షులు దోమ కృష్ణ, ప్రధాన కార్యదర్శి అంతారం కిరణ్, కార్యదర్శులు బిచ్చప్ప, చందు, జిల్లా ఎస్సీ మోర్చ అధ్యక్షులు శ్రీకాంత్, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు తాండ్ర నరెష్, గీతా మోర్చ ప్రభాకర్ గౌడ్, వడ్డె సాయిలు, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నాగమ్మ జాతరకు ఏర్పాట్లు పూర్తి



అక్షర విజేత సిద్దిపేట : సిద్దిపేటలోనీ గాడిచర్లపల్లిలో కోటి పడగల సంతాన నాగదేవత కొలువై ఉంది. శుక్రవారం శ్రావణ మాసం నాగుల పంచమి పర్వదినం సందర్భంగా కోటి పడగల సంతాన నాగదేవత ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనం ఇవ్వనుంది. నాగుల పంచమి సందర్భంగా నాగమ్మ జాతర ను ఘనంగా నిర్వహించడం అనవాయితీగా వస్తుందని ఆలయ వ్యవస్థాపకులు కంకణాల దశరథం స్వామి తెలిపారు. నాగమ్మ జాతరకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయని తెలిపారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ



అక్షర విజేత కొండపాక : కొండపాక మండలం రవీంద్ర నగర్ గ్రామానికి చెందిన కొంచెం అఖిల్ రోడ్డు ప్రమాదానికి గురి కాగా చికిత్స పొందాడు. సీఎంఆర్ఎఫ్ దరఖాస్తు చేసుకోగా ఆయనకు నలభై తొమ్మిది వేల ఐదు వందల రూపాయలు చెక్కు మంజూరు అయింది. అఖిల్ తల్లి ఎల్లవ్వకు ఆ చెక్కును గురువారం కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ విభాగం అధ్యక్షుడు విజయ్ కుమార్ కోడెల మల్లేశం తో కలిసి అందజేశారు.

# లక్ష్యం మేరకు మొక్కలు నాటాలి

**-అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం.**

**-అదనపు కలెక్టర్ సంచిత గంగ్వార్.**



అక్షర విజేత వనపర్తి ప్రతినిధి. వనపర్తి జిల్లా స్వచ్ఛ దనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా లక్ష్యం మేరకు మొక్కలు నాటాలని అదనపు కలెక్టర్ సంచిత గంగ్వార్ ఆదేశించారు. గురువారం సాయంత్రం ఐ.డి. ఒ.సి. సమావేశ మందిరంలో మందిరంలో ఎంపీడీఓ లు, ఎంపీఒలతో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం పై సమీక్ష నిర్వహించారు. ఇప్పటి వరకు లక్ష్యం మేరకు మొక్కలు నాటలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామానికి వచ్చి పోయే రోడ్డు పొడవునా ఎత్తైన మొక్కలు నాటాలని, ఎవెన్యు ప్లాంటేషన్ ఉన్న ఖాళీ స్థలంలో సైతం మొక్కలు నాటేందుకు చాల అవకాశాలు ఉన్నాయి. కాబట్టి ప్రతి గ్రామ పంచాయతీ, మండలానికి ఇచ్చిన లక్ష్యం మేరకు మొక్కలు నాటే కార్యక్రమం ఉధృతం చేయాలని సూచించారు.రోడ్డు పక్కన, కమ్యూనిటీ స్థలంలో చెత్తను వేసే వారిని గుర్తించి జరిమాన విధించాలని సూచించారు.

రేపటి ఫ్రై డే, డ్రై డే కార్యక్రమం ప్రతి గ్రామ పంచాయతీలో ఒక ఉద్యమంగా జరిగే విధంగా కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు. ఉదయాన్నే గ్రామాలను సందర్శించి శ్రమదానం జరిపించాలని తెలియజేశారు.జడ్పి సి. ఈ. ఒ యాదయ్య, డి.ఆర్డీఓ పి.డి. ఉమాదేవి, డి.పి. ఒ రమణ మూర్తి, ఎంపీడీఓ లు, ఎంపీఒ లు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుపై నాట్లు వేసి నిరసన



అక్షర విజేత కొండపాక : కొండపాకలో రోడ్డు వెడల్పు కార్యక్రమంలో భాగంగా చేపట్టిన రోడ్డు పనులు నిలిచిపోయాయి. రోడ్ అంతా మురికి, బురద మయంగా తయారయింది .అధికారులకు నాయకులకు ఎన్నిసార్లు చెప్పినప్పటికీ పట్టించు కోవడం లేదని పలువురు గ్రామస్తులు నిరసనకు దిగారు. గురువారం నీటి గుంతల్లో వరి నాటు వేసి నిరసన తెలిపారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో రోడ్డు పనులు మధ్యలో నిలిచిపోయి. మూడు సంవత్సరాలు గడుస్తుందని గ్రామస్తులు పేర్కొన్నారు. గత ప్రభుత్వ మహాయాంలో కొండపాక అభివృద్ధికి నిధులు మంజూరయ్యాయి. అందులో భాగంగా రోడ్డు వెడల్పు చేయడం కోసం ఇరుపక్కల ఇండ్లను తొలగించారు. రోడ్డు పనులుమాత్రంమధ్యంతరంగా నిలిచిపోయాయి. చిరుజల్లుకె బురదమయంగా మారుతుంని అలాగే మురికి నీరు అంతా రోడ్డుపై నిలుస్తుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డుపై నడవలేని పరిస్థితి ఏర్పడిందని వెంటనే మరమ్మతు పనులుచేపట్టాలని కోరారు.లేనిచో పార్టీలకతీతంగా ఆందోళనకు దిగుతామని తెలిపారు. కార్యక్రమంలో అంబటి బాలచందర్ గౌడ్ , తుప్పుడు స్వామి , భైరోజు నర్సింహాచారి ,మంతెన నాగార్జున ,మంచాలయాదగిరి , చెన్న రమేష్ ,తిప్పారం హరీష్ గౌడ్ ,తుపాకులశేఖర్ ,మంచాల బాలకిషన్ ,మంచాలమల్లేశం తదితరులున్నారు.

# కొమురవెల్లిలో పాడి రైతుల పాల బకాయి బిల్లులు వెంటనే చెల్లించాలని బిజేపీ ధర్నా




అక్షర విజేత, కొమురవెల్లి: కొమురవెల్లి మండల కేంద్రంలో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో పాడి రైతుల బకాయి బిల్లులు వెంటనే చెల్లించి, వారి యొక్క సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని గురువారం రోజున ధర్నా చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు బూరుగోజు నాగరాజు మాట్లాడుతూ గత ప్రభుత్వం పాడి రైతుల బిల్లులు చెల్లించకుండా వారిని మోసం చేయడం జరిగింది. ఇపుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి దాదాపు 8 నెలలు కావస్తున్న ఇప్పటివరకు ఈ ప్రభుత్వం కూడా బిల్లులు చెల్లించకుండా పాడి రైతుల బిల్లులు వారి సొంత పథకాలకు వాడుకుంటూ రైతులను ఇబ్బందికి గురిచేస్తూ సోద్యం చూస్తుంది అని విమర్శించడం జరిగింది. అలాగే పాడి పశువుల దాన రైతులకు సబ్సిడీపై ప్రభుత్వమే అందించి రైతులను ఆదుకోవాలని కోరుతూ అలాగే పశువులకు ఇన్స్యూరెన్స్, మండలంలోని అన్ని గ్రామాలలో పశువుల డాక్టర్ ను ఏర్పాటు చెయ్యాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల పాడి రైతులు బిజెపి మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజం కొరకు నడుం బిగించిన హత్నూర పోలీసులు

**-మల్కాపూర్ లోని పేపర్ మిల్లులో పనిచేసే బీహార్ కార్మికుల కు అవగాహన**

అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి : సంగారెడ్డి రెడ్డి జిల్లా హత్నూర మండలం మల్కాపూర్ గ్రామ శివారులో ఉన్న సువర్ణ దుర్గ కంపెనీలో పనిచేస్తున్న కార్మికుల కు పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డ్రగ్ రహిత సమాజం నెలకొల్పేందుకు హత్నూర పోలీసులు నడుం బిగించారు. గురువారం నాడు సువర్ణ దుర్గ కంపెనీలో పనిచేస్తున్న





కార్మికులను సమావేశ పరిచిన పోలీస్ సిబ్బంది మల్లేశం, లక్ష్మణ్ లు కంపెని హెచ్ఆర్ శ్రీనివాస్ ల తొ కలిపి బీహార్ రాష్ట్రానికి చెందిన వర్కర్లకు గంజాయి పైన అవగాహన కల్పించారు. తెలంగాణ లొ గంజాయి వాడకం నిషేధం ఉన్నందున ఎవరు కూడా గంజాయి తీసుకోరాదని హెచ్చరించారు. ఎవరైనా గంజాయి వాడినట్లు తెలిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గంజాయి తీసుకోవడం అరోగ్యానికి హానికరమే కాకుండా కుటుంబం ఆర్థికంగా కుంటుపడుతుందని అన్నారు. తెలంగాణ లొ డ్రగ్ రహిత సమాజం నెలకొల్పడమే పోలీసు ల లక్ష్యం అని పునరుద్ఘటించారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన మాజీ ఎంపీపీ గోవింద్ గౌడ్



అక్షర విజేత/ పెంట్లవెల్లి : ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఎక్సైజ్, పర్యటశాఖ,మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన మాజీ ఎంపీపీ గోవింద్ గౌడ్,నాగిరెడ్డి కాంగ్రెస్ ముఖ్య నాయకులు కలిసి లబ్ధిదారులకు పంపిణీ చేశారు జటప్రోల్ గ్రామానికి చెందిన సులిగిరీ నరసింహ (వాటర్ షెడ్) 18000/-, యాతం భాగ్యమ్మ 35000/-, వడ్ల రాముడు 25000-/, ఎండి.మజహార్ ఆలీ 5000/-, కె . యుగేందర్ 33000/- సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను, తెలంగాణ రాష్ట్రం లోని నిరుపేద యువతుల వివాహాల కోసం 100116/- చెక్కులను వారి యొక్క తల్లిదండ్రులకు చిన్నమ్మ, పాలెంలక్ష్మి, మేకల ఈశ్వరమ్మ, కద్దాల అలివేల, కే లక్ష్మి పంపిణీ చేశారు,మాజీ ఎంపీపీ గోవింద్ గౌడ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షాన,ప్రజా పాలన చేస్తుందని అన్నారు.సంక్షేమపథకాలు సక్రమంగా అందేలా మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు ప్రత్యేక చొరవతో నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ నెంబర్లు ఎద్దుల బొజ్జన్న ,కృష్ణయ్య , జటప్రోలు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరేష్ యాదవ్, నరేందర్, ఆరిఫ్, తిరుపాలు,ఈదన్న,వంశీ,నాయకులు కార్యకర్తలు,గ్రామస్తులు,పాల్గొన్నారు

# నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలి పూజల హరికృష్ణ

అక్షర విజేత సిద్దిపేట : నాటిన ప్రతి మొక్కను సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కాంగ్రెస్ సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ అన్నారు. ప్రభుత్వం చేపట్టిన పచ్చదనం-పారిశుధ్యంలో భాగంగా 7వ వార్డులో కౌన్సిలర్ ముత్యాల శ్రీదేవి బుచ్చిరెడ్డి, పార్టీ నాయకులతో కలిసి మొక్కలు నాటారు. కాలనీలో తిరుగుతూ సీజనల్ వ్యాధులు రాకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని ప్రజలకు సూచించారు.



Printed, published and owened by B.ANILKUMAR,H.NO:2-6, tharigoppula,jangaon dist; pin : 506224, Telangana state.published at DAIWIK PUBLICATIONS Pvt.ltd. printed at SNEHITHA PRINTERS, H.NO: 2-6, tharigoppula,jangaon Dist.pin : 506224, Telangana state.Editor : B.ANILKUMAR,Title code : TELTEL 02009,Cell : 7702866885.vijethatelugudaily@gmail.com